పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

N 24 NEWS | AWJA NEWS | MEDIA TODAY

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 128 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) ఆదివారం 09-8-2026 పేజీలు 12 వేల 5/-

# ప్రశ్నించడమే కాదు.. పరిష్కారాలు వెతకండి

**సవాళ్ల నుంచి అవకాశాలను ఒడిసి పట్టండి**

**జెన్‌జీ తరం దేశంపట్ల బాధ్యతనూ నెరవేర్చాలి**

**నిత్యం నేర్చుకుంటేనే గెలుస్తారు**

**ఐఐటీ ఢిల్లీ స్నాతకోత్సవంలో మోదీ**



**న్యూఢిల్లీ, ఆగస్టు 8: మీడియా టుడే**
యువతరం ప్రతి సమస్య గురించి ప్రశ్నించటంతో ఆగకుండా.. ఆ సమస్యలకు పరిష్కారాలను కూడా వెదకాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. "ప్రతి తరానికీ దేశంపట్ల నిర్వహించాల్సిన బాధ్యతలుంటాయి. ప్రస్తుత యువత కూడా ఆ బాధ్యతలను నెరవేర్చాలి. దేశ సమగ్ర అభివృద్ధి సాధనను మీ లక్ష్యాల్లో భాగం చేసుకోండి. జెన్‌జీ తరం సామర్థ్యంపై నాకు పూర్తి నమ్మకం ఉంది. వికసిత భారత్ సాధనలో దేశానికి వారి అవసరం ఎంతో ఉంది" అన్నారు. ఐఐటీ ఢిల్లీ 57వ స్నాతకోత్సవంలో ప్రధాని శనివారం మాట్లాడారు. 'విద్యా సంస్థ నుంచి డిగ్రీ పట్టా తీసుకొని బయటి ప్రపంచంలోకి వెళ్తున్న యువత ఇక నేర్చుకోవటం అయిపోయిందని అనుకోవద్దు. మరో 20-30 ఏళ్ల తర్వాత ప్రపంచం ఎలా ఉంటుందో ఎవరికీ తెలియదు. అందువల్ల నిత్యం కొత్త విషయాలను నేర్చుకుంటూనే ఉండాలి. అప్పుడే విజేతలుగా నిలవగలరు' అని అన్నారు. కాక్రోచ్‌ల ఉద్యమం తర్వాత జెన్‌జీని ఉద్దేశించి బహిరంగ వేదిక నుంచి మోదీ మాట్లాడటం ఇదే తొలిసారి. విద్యార్థులనుద్దేశించి ప్రధాని సరదా వ్యాఖ్యలు చేశారు. "ఈ హాలులోని ప్రతి ఒక్కరిలో ఉత్సుకత కనిపిస్తోంది. కానీ, గ్రాడ్యుయేట్ల బుర్రల్లో వేరే ఏదో ఉంది. నేను బాబా భాగేశ్వర్‌ను కాను. కానీ, వారి బుర్రల్లో ఉన్నదాన్ని చెప్పగలను. తొలి జాబ్ ఆఫర్.. అందుకోబోయే వేతనానికి సంబంధించిన ప్రశ్నలు వారి మెదళ్లను తొలుస్తున్నాయి" అని వ్యాఖ్యానించారు. అనంతరం అవార్డులకు ఎంపికయినవారికి బహుమతులు ప్రదానం చేశారు. విజేతల్లో విద్యార్థిని ఒకరిద్దరే ఉండటాన్ని ఈ సందర్భంగా మోదీ ప్రస్తావించారు. స్టెమ్ కోర్సుల్లో అమ్మాయిల భాగస్వామ్యం పెరగాలన్నారు.

**జెన్‌జీకి చేరువయ్యేందుకు స్నాప్‌చాట్‌లోకి విదేశాంగ శాఖ**
జెన్‌జీకి మరింత చేరువయ్యేందుకు కేంద్ర విదేశాంగ శాఖ (ఎంఈఏ) మరో ముందడుగు వేసింది. యువత ఎక్కువగా వినియోగించే సోషల్ మీడియా యాప్ అయిన 'స్నాప్‌చాట్'లో తాజాగా తన అధికారిక చానెల్‌ను ప్రారంభించింది. సోషల్ మీడియా వేదికగా యువతతో మమేకమవ్వాలని ప్రధాని మోదీ ఇటీవల కేంద్ర మంత్రులకు సూచించిన నేపథ్యంలో విదేశాంగ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది.

# నిరుద్యోగులకు సర్కారు క్షమాపణ చెప్పాలి

**2 లక్షల ఉద్యోగాల హామీ బోగస్: హరీశ్**



**హైదరాబాద్, ఆగస్టు 8 మీడియా టుడే**
ఉద్యోగాల కోసం వచ్చిన విద్యార్థులు, నిరుద్యోగ యువతపై అనుచితంగా, అసభ్యకరంగా వ్యాఖ్యలు చేసిన అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు డిమాండ్‌చేశారు. వారి పట్ల అవమానకరంగామాట్లాడినందుకు ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని శనివారం ఓ టీవీ చానెల్‌తో మాట్లాడుతూ చెప్పారు. 'హైడ్రాలో కేవలం 150 డ్రైవర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేస్తే.. దరఖాస్తు చేసుకోవడానికి వేల మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవడానికి తరలి రావడం వారి తప్పా? లేక ఉద్యోగాల కల్పనలో విఫలమైన ప్రభుత్వం తప్పా? ఈ ప్రభుత్వం ఎవరి కోసం పని చేస్తున్నట్టు?' అని ఆయన ప్రశ్నించారు. విద్యార్థులు, నిరుద్యోగులంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకంత కక్ష అని నిలదీశారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే రెండులక్షల ఉద్యోగాలిస్తామని హామీ ఇచ్చిన సర్కారు 32నెలలు దాటినా అమలుకు నోచుకోలేదన్నారు. 'రెండు లక్షల ఉద్యోగాలు నిజంగా భర్తీ చేసి ఉంటే.. ఈరోజు 150 డ్రైవర్ పోస్టుల కోసం వేల మంది నిరుద్యోగులు క్యూలలో నిలబడాల్సిన పరిస్థితి వచ్చేదా? 2 లక్షల ఉద్యోగాల హామీ ఒక బోగస్'అని ఎద్దేవా చేశారు. పీజీలు చేసిన యువత కూడా చిన్న పోస్టుల కోసం పోటీ పడడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు.

# నిరుద్యోగ భృతి ఊసెత్తని ప్రభుత్వం

**యువతకిచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ విఫలం..**

**ఉద్యోగావకాశాల కోసం వచ్చినవారిపై లాఠీచార్జీయా?**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు**

**హైదరాబాద్, ఆగస్టు 8: మీడియా టుడే**
నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ విఫలమైందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు విమర్శించారు. 'జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, భారీ స్థాయిలో ఉద్యోగ నియామకాలు చేపడతామని, ప్రతి నెలా నిరుద్యోగ భృతితో పాటు యువతకు అన్ని విధాలా అండగా ఉంటామని గొప్పలు చెప్పింది. కానీ రెండేళ్లు గడిచినా నేటికీ తెలంగాణ యువత ఉద్యోగాల కోసం రోడ్లపైనే నిరీక్షించాల్సి రావడం శోచనీయ'మని ఆయన పేర్కొన్నారు. సరూర్ నగర్ స్టేడియంలో హైడ్రా ఉద్యోగాల కోసం తరలివచ్చిన నిరుద్యోగ యువతపై పోలీసులు లాఠీచార్జి చేయడాన్ని ఖండిస్తున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 'కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో యువత కోసం మొసలి కన్నీరు కారుస్తుంది.. తెలంగాణలో మాత్రం ఉపాధి కోసం వచ్చిన అమాయక నిరుద్యోగ యువతపైకి పోలీసులను ప్రయోగిస్తోంది. కాంగ్రెస్ చెప్పే 'మొహబ్బత్ కీ దుకాణ్' అంటే ఇదేనా?' అని ఆయన నిలదీశారు.

# 15 నుంచి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**సంగారెడ్డిలో ప్రారంభించనున్న సీఎం**

**హైద్రాబాద్, ఆగస్టు 8 :మీడియా టుడే**
రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 15 నుంచి 1.05 కోట్ల స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మధ్యాహ్నం 2 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఆ సమయంలోనే మిగిలిన 32 జిల్లా కేంద్రాల్లో కూడా పంపిణీ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇప్పటివరకు 16.32 లక్షల కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసినట్లు ప్రభుత్వం శనివారం ఓ ప్రకటనలో వివరించింది. దీంతో అదనంగా 61.09 లక్షల మంది ఆహార భద్రత పరిధిలోకి వచ్చారు. కొత్తవి మంజూరుతో రాష్ట్రంలో మొత్తం రేషన్ కార్డుల సంఖ్య 1.05 కోట్లకు చేరగా, 3.42 కోట్ల మంది ప్రజలకు ఆహార భద్రత లభించనుందని తెలిపింది. రాష్ట్రంలోని రేషన్ కార్డుదారులకు ప్రతి నెలా సుమారు 2.16 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకతను పెంచి, లబ్ధిదారులకు మెరుగైన సేవలు అందించేందుకు సురక్షితమైన, ట్యాంపర్ ప్రూఫ్ స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వం సిద్ధం చేసింది. జిల్లాల్లో వాటి పంపిణీకి ప్రణాళిక, సమన్వయం బాధ్యతను కలెక్టర్లకు అప్పగించింది. జిల్లాల వారీగా లబ్ధిదారుల జాబితాలను ఖరారు చేసి, పూర్తిస్థాయిలో పరిశీలించాలని ఆదేశించింది. కార్డుల పంపిణీ కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులందరినీ ఆహ్వానించాలని సూచించింది. కార్డుల కోసం వచ్చే వృద్ధులు, దివ్యాంగులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక క్యూలు ఏర్పాటు చేయాలని ఆదేశించింది. లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించేందుకు గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని సూచించింది. జిల్లాల్లో పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించేందుకు సీనియర్ అధికారులను నోడల్ అధికారులుగా నియమించారు. దీన్ని ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమంగా చేపట్టాలని అన్ని జిల్లాల కలెకర్లను సీఎస్ సంజయ్ జాజు ఆదేశించారు.

# గాడి తప్పితే ఉపేక్షించం!

**వైసీపీ దీక్షల్లో ఒక్కరైనా విద్యార్థి ఉన్నారా?**

**వారిపై మెగా డీఎస్సీ ఉపాధ్యాయులే తిరగబడుతున్నారు**

**మంచి చేస్తే జనం సహకరిస్తారనేందుకు భోగాపురం,**

**ప్రజలే కుట్రలను ఛేదిస్తారనేందుకు కర్నూలు నిరసనలే సాక్ష్యం**

**ఈ నెలలోనే వెలిగొండ, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రారంభం**

**టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో సీఎం చంద్రబాబు**



**అమరావతి, ఆగస్టు 8 మీడియా టుడే**
రాష్ట్రంలో గొడ్డలి పార్టీ గాడి తప్పుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. "చట్టానికి లోబడి ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు, ఆందోళనలు చేసుకునే హక్కు అందరికీ ఉంది. కానీ, చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తే మాత్రం ఉపేక్షించబోం. ప్రజల్ని ఇబ్బంది పెట్టేలా బస్టాండ్‌లు, రహదారుల వెంబడి నిరసనలు చేస్తామంటే చూస్తూ ఊరుకోం" అని హెచ్చరించారు. శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన చంద్రబాబు, మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. మెగా డీఎస్సీపై గొడ్డలి పార్టీ నిర్వహిస్తున్న నిరసనలు శ్రుతి తప్పుతున్నాయన్నారు. రౌడీలు, గంజాయి బ్యాచ్ తప్ప ఒక్కరైనా డీఎస్సీ అభ్యర్థి ఆ నిరసనల్లో పాల్గొంటున్నారా అని ప్రశ్నించారు. కర్నూలులో శనివారం నిర్వహించిన డీఎస్సీ సంఘీభావ ర్యాలీలో డీఎస్సీకి ఎంపికై ఉపాధ్యాయులుగా చేస్తున్నవారు, డీఎస్సీ రాసిన వారే పాల్గొన్నారని తెలిపారు. గొడ్డలి పార్టీ చేసే నిరసనలు, దీక్షల వల్ల తమకు నష్టం కలుగుతుందన్న ఆందోళనతో వారంతా ఐక్యంగా తమ ఆత్మగౌరవం చాటారన్నారు. రాష్ట్రంలో రెండు ప్రధాన ప్రాజెక్టులను ఈ నెలాఖరులోగా ప్రారంభిస్తున్నట్లు సీఎం వెల్లడించారు. వెలిగొండ, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి తొలిదశకు (అనకాపల్లి వరకు) ఈ నెలలోనే ప్రారంభించనున్నట్లు తెలిపారు. వాటితోపాటు అమరావతికి సంబంధించి రెండు కీలక ప్రారంభోత్సవాలు కూడా ఉన్నాయని తెలిపారు. సీడ్ యాక్సిస్ రహదారి ప్రారంభంతోపాటు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్స్ కూడా ఈ నెలలోనే అందుబాటులోకి వస్తాయన్నారు. వర్షాకాలంలోనూ అమరావతి నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయని చెప్పారు. ఎగువ ప్రాంతాల్లో వర్షాల వల్ల రెండు రోజుల్లో శ్రీశైలం నిండే అవకాశం ఉందని, ఆ తర్వాత నాగార్జునసాగర్‌కూ నీరు రావచ్చునని సీఎం తెలిపారు. "ఆర్థిక శాఖపై నేను విడుదల చేసిన శ్వేతపత్రం ప్రజల్లోకి బాగా వెళ్లింది. ఆర్థికశాఖకు సంబంధించిన అంశాలు చాలా క్లిష్టంగా ఉంటాయి. వాటిని ప్రజలకు అర్థమయ్యేలా చెప్పేందుకు నేను 10 గంటలకుపైగా అధ్యయనం చేశాను. ఇకపై ఏటా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేస్తాం. ఆర్థిక పరిస్థితిని ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. అప్పుడే ప్రజలకు వాస్తవాలు తెలుస్తాయి." అని చంద్రబాబు తెలిపారు.

# యూపీఐ సేవలు ఉచితమే

- వ్యక్తుల మధ్య లావాదేవీలకు ఎలాంటి చార్జీలూ ఉండవు
- ఎండీఆర్ చార్జీలు కొన్నివ్యాపార లావాదేవీలకే..
- కేంద్ర ప్రభుత్వం స్పష్టత




**న్యూఢిల్లీ, ఆగస్టు 8: మీడియా టుడే**
యూపీఐ లావాదేవీలు ఉచితంగానే చేసుకోవచ్చునని, వినియోగదారులు ఎలాంటి చార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదని కేంద్రప్రభుత్వం స్పష్టం చేసింది. 'చెల్లింపు, పరిష్కార వ్యవస్థల చట్టం 2007'కు సవరణలు చేస్తూ ప్రవేశపెట్టిన బిల్లును గురువారం లోక్‌సభ ఆమోదించింది. ఈ సవరణ బిల్లు వల్ల భవిష్యత్తులో యూపీఐ వాణిజ్య లావాదేవీలపై 'మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్)' చార్జీలను విధించేందుకు కేంద్రానికి అధికారం ఉంటుంది. దీంతో యూపీఐ లావాదేవీలపై ఇక నుంచి చార్జీలు వసూలు చేస్తారనే భయం ప్రజల్లో ఏర్పడింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వివరణ ఇచ్చింది. వినియోగదారులు చేసే యూపీఐ లావాదేవీలపై ఎలాంటి ట్రాన్సాక్షన్ చార్జీలు వసూలు చేయమని స్పష్టం చేసింది. ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగే యూపీఐ లావాదేవీలు ఎప్పట్లాగే ఉచితంగానే, ఎలాంటి రుసుములు లేకుండా కొనసాగుతాయని వివరించింది. ఇక, భవిష్యత్తులో ఎండీఆర్ చార్జీలు అమలులోకి వస్తే నిర్దేశిత పరిమితుల ప్రకారం ఎంపిక చేసిన వర్తకులు జరిపే లావాదేవీలపైనే చార్జీల వసూలు ఉంటుందని కేంద్రం తెలిపింది. ఆ చార్జీలు కూడా డెబిట్, క్రెడిట్ కార్డుల లావాదేవీలపై వసూలు చేస్తున్న నామమాత్రపు చార్జీల కంటే తక్కువగానే ఉంటాయని పేర్కొంది. అత్యధిక శాతం వ్యాపారులు, వర్తకులకు కూడా యూపీఐ సేవలు ఉచితంగానే లభిస్తాయని తెలిపింది. వ్యాపారులందరి నుంచి ఏకపక్షంగా ఎండీఆర్ వసూలు చేయడం ఉండదని స్పష్టం చేసింది. 'చెల్లింపు, పరిష్కార వ్యవస్థల చట్టం 2007'కు సవరణ బిల్లు పార్లమెంట్ ఆమోదం పొందిన తర్వాత ఎన్‌పీసీఐ నేతృత్వంలోని "యూపీఐ, సర్వీసెస్ స్టీరింగ్ కమిటీ" ఎండీఆర్‌పై నిర్ణయం తీసుకుంటుందని కేంద్రం వెల్లడించింది. యూపీఐ లావాదేవీలపై చార్జీల వసూలు అంశంపై ఫోన్‌పే సంస్థ కీలక ప్రకటన చేసింది. యూపీఐ సేవలు ఎప్పటికీ ఉచితమనేని ప్రకటించింది.

# నేడు నర్సంపేటకు కేసీఆర్

**దివంగత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

**కుటుంబాన్ని పరామర్శించనున్న మాజీ సీఎం**



**నర్సంపేట,ఆగస్టు 8: మీడియా టుడే**
మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదివారం వరంగల్ జిల్లా నర్సంపేట అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని నల్లబెల్లికి రానున్నారు. ఇటీవల మరణించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించనున్నారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి అనంతరం పార్టీ అండగా ఉంటుందని ఆయన కుటుంబ సభ్యులకు భరోసా ఇవ్వనున్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ అండగా నిలవనుంది. సుదర్శన్ రెడ్డి ఇద్దరు పిల్లలకు చెరో కోటి రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చేయాలని, తల్లి అమృతమ్మ వృద్ధాప్యంలో ఉన్నందున ఆమె బాగోగుల కోసం మరో రూ.25 లక్షలు అందించాలని కేసీఆర్ నిర్ణయించారు. అంతేగాకుండా పిల్లల భవిష్యత్తు, వారి చదువు, కుటుంబ సంక్షేమం కోసం పార్టీ అండగా నిలుస్తుందని కేసీఆర్ పేర్కొన్నారు.

**మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డిపై**

# నాన్ బెయిలబుల్ వారెంట్

**వికారాబాద్, ఆగస్టు 8: మీడియా టుడే**




బీఆర్ఎస్ నేత, తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డిపై నాన్ బెయిలబుల్ వారెంట్(ఎన్‌బీడబ్ల్యూ) జారీ అయింది. ఓ చెక్ బౌన్స్‌లో దోషిగా తేలిన ఆయన.. కోర్టు తీర్పు వెలువరించే సమయంలో గైర్హాజరయ్యారు. దీంతో హైదరాబాద్ మెట్రోపాలిటన్ కోర్టు ఎన్‌బీడబ్ల్యూ జారీ చేసింది. మెసర్స్ ఇంటెల్లిడెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థతో చేసుకున్న ఒప్పందం ప్రకారం రోహిత్‌రెడ్డి ఆ కంపెనీకి రూ.34.23 లక్షలు చెల్లించడానికి చెక్కు ఇచ్చారు. అయితే, సంబంధిత బ్యాంకు ఖాతాలో నిధులు లేకపోవడంతో ఆ చెక్కు మూడు సార్లు బౌన్స్ అయింది. దీంతో ఆ కంపెనీ బాధ్యులు రోహిత్‌రెడ్డికి లీగల్ నోటీసులు జారీ చేసినా ఆయన స్పందించలేదు. దీంతో తమకు న్యాయం చేయాలని కోరుతూ సదరు కంపెనీ బాధ్యులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అయితే, ఈ కేసులో తన వాదనను నిరూపించుకోవడంలో రోహిత్‌రెడ్డి విఫలమయ్యారని వ్యాఖ్యానించిన కోర్టు ఆయనను దోషిగా ప్రకటించింది. కానీ, తీర్పు వెలువరించే సమయంలో రోహిత్ రెడ్డి గైర్హాజరవ్వడాన్ని తప్పుబట్టిన న్యాయస్థానం ఎన్‌బీడబ్ల్యూ జారీ చేసింది. దీంతో పోలీసులు ఆయన్ను త్వరలోనే అరెస్టు చేసే అవకాశముంది. రోహిత్ రెడ్డి కోర్టులో హాజరైన తర్వాత చెక్ బౌన్స్ కేసులో న్యాయస్థానం శిక్ష ఖరారు చేయనుంది.

# 6 కోట్ల మంది బలూచ్ ప్రజలు తమను తాము ఒక స్వతంత్ర, సార్వభౌమ గణతంత్ర రాజ్యంగా ప్రకటించుకున్నారు

**బలూచిస్తాన్ గణతంత్ర రాజ్యం, జాతీయ ఐక్యతతో ఆగస్టు 11న 'బలూచిస్తాన్ స్వాతంత్ర్య దినోత్సవం'గా ప్రపంచవ్యాప్త వేడుకలను జరుపుకోనున్నట్లు ప్రకటించింది.**

**పాకిస్థాన్ వంటి విపత్తు నుండి ఈ ప్రాంతాన్ని విముక్తం చేయాలని అంతర్జాతీయ సమాజానికి బలూచిస్థాన్ గణతంత్ర రాజ్యం విజ్ఞప్తి చేస్తోంది**

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే (అంతర్జాతీయ వార్తలు), ఆగస్టు 08:**







బలూచిస్థాన్‌ను స్వతంత్ర దేశంగా గుర్తించాలని కోరుతూ బలూచ్ సంస్థలు, తిరుగుబాటుదారులు అంతర్జాతీయ స్థాయిలో ప్రచారాలు తీవ్రం చేశారు. బలూచ్ ప్రజలు తమ ఇళ్లు, నివాస ప్రాంతాలు, మార్కెట్లు, దుకాణాలు, విద్యాసంస్థలు మరియు ఇతర ప్రదేశాలలో స్వతంత్ర బలూచిస్తాన్ జాతీయ జెండాను ఆగస్టు 11 వ తేదీన ఎగురవేయాలని అని అన్నారు.అలాగే ఈ చారిత్రాత్మక దినం యొక్క ప్రాముఖ్యతను భావి తరాలకు తెలియజేస్తామని అన్నారు.ఉపఖండ విభజన ఈ ప్రాంతం మొత్తాన్ని నిరంతర సంఘర్షణలు, అశాంతి, ఉగ్రవాదం, ఆర్థిక అస్థిరత మరియు రాజకీయ సంక్షోభాలకు గ్గురి బలూచిస్తాన్ గణతంత్ర రాజ్యం యొక్క దృఢమైన వైఖరి. పాకిస్తాన్ వంటి కృత్రిమ మరియు ఉగ్రవాద దేశాన్ని ఈ ప్రాంతంపై రుద్దినప్పటి నుండి, ఇక్కడి వివిధ జాతులు శాంతి, శ్రేయస్సు, అభివృద్ధి మరియు స్థిరత్వానికి దూరమయ్యాయి అని అన్నారు .పాకిస్తాన్ యొక్క ఉగ్రవాద విధానాలు కేవలం ఈ ప్రాంతానికే పరిమితం కాలేదు, వాటి ప్రభావాలు ప్రపంచ స్థాయికి చేరాయి. పాకిస్తాన్ నుండి ఉద్భవించిన ఉగ్రవాద ముప్పు పాశ్చాత్య దేశాలను ప్రభావితం చేయగా, మధ్యప్రాచ్యం కూడా నిరంతర అస్థిరతతో బాధపడింది. పాకిస్తాన్ కృత్రిమ ఏర్పాటు జరిగిన వెంటనే కాశ్మీర్‌పై దాడితో ఇది మొదలైంది. ఆ తర్వాత 1948 మార్చి 27న బలూచిస్తాన్‌పై సైనిక దాడి జరిగింది. అప్పటి ఖాన్ ఆఫ్ కలాత్, మీర్ అహ్మద్ యార్ ఖాన్, బలవంతంగా విలీన ఒప్పందంపై సంతకం చేసేలా ఒత్తిడికి గురయ్యారు మరియు ఆ తర్వాత పద్నాలుగు సంవత్సరాల పాటు జైలు శిక్ష అనుభవించారు.అదే క్రమంలో, 1971లో తూర్పు పాకిస్తాన్‌లో లక్షలాది మంది బెంగాలీల ఊచకోత అనే విషాదం చోటుచేసుకుంది. ఆ తర్వాత, జోర్డాన్‌లో పాలస్తీనియన్లపై జరిగిన చర్యలలో, అప్పటి పాకిస్తాన్ సైనిక జనరల్ జియా-ఉల్-హక్ డబ్బు కోసం పాలస్తీనియన్లను చంపించారు. 1980లో ఆఫ్ఘనిస్తాన్‌లో సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా జరిగిన 'జిహాద్' సమయంలో, పాకిస్తాన్ తన అణు ఆయుధాల తయారీని పూర్తి చేయడానికి అమెరికాతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. అలాగే 1998లో, బలూచ్ ప్రజల అనుమతి లేకుండా బలూచిస్తాన్‌లోని చగై జిల్లాలో ఆరు అణు పరీక్షలు నిర్వహించింది; వీటి దుష్ప్రభావాల వల్ల ప్రజలు నేటికీ అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆ తర్వాత, 9/11 అనంతర కాలంలో, ఉగ్రవాద వ్యతిరేక పోరాటం పేరుతో పాకిస్తాన్ అమెరికా నుండి 40 బిలియన్ డాలర్ల సహాయం పొందింది. కానీ తెరవెనుక, అది అమెరికా మరియు నాటో (నీూూ)కు వ్యతిరేకంగా ఒక నకిలీ జిహాద్‌కు నిధులు సమకూర్చింది, దీనివల్ల ఈ ప్రాంతం మొత్తం నిరంతర యుద్ధం, అస్థిరత మరియు రక్తపాతం గుప్పిట్లో చిక్కుకుపోయింది. ఈ ప్రాంతంలో పాకిస్తాన్ తన ప్రస్తుత స్వరూపంలో కొనసాగుతున్నంత కాలం సుస్థిర శాంతి, అభివృద్ధి మరియు శ్రేయస్సులను సాధించడం సాధ్యం కాదని బలూచిస్థాన్ గణతంత్ర రాజ్యం భావిస్తోంది. అందువల్ల, బలూచిస్థాన్ స్వాతంత్ర్యాన్ని గుర్తించాలని మరియు పాకిస్తాన్ వంటి విపత్తు నుండి ఈ ప్రాంతాన్ని విముక్తం చేయాలని అంతర్జాతీయ సమాజానికి బలూచిస్థాన్ గణతంత్ర రాజ్యం విజ్ఞప్తి చేస్తోంది.బలూచిస్తాన్ గణతంత్ర రాజ్యం మరియు అక్కడి 6 కోట్ల మంది బలూచ్ ప్రజలు తమను తాము ఒక స్వతంత్ర, సార్వభౌమ దేశంగా భావిస్తారు. మా వాదన ప్రకారం, ఉపఖండం నుండి బ్రిటిష్ పాలన ఉపసంహరణ జరుగుతున్న సమయంలోనే, అంటే 1947 ఆగస్టు 11న బలూచిస్తాన్ స్వాతంత్ర్యం ప్రకటించబడింది. ఈ ప్రకటనకు సంబంధించిన వార్త అప్పట్లో 'న్యూయార్క్ టైమ్స్'తో సహా అంతర్జాతీయ మీడియాలో ప్రచురితమైంది మరియు 'ఆల్ ఇండియా రేడియో'లో కూడా ప్రసారమైంది. ఈ చారిత్రక ప్రాతిపదికన, బలూచ్ జాతి ప్రతి ఏటా ఆగస్టు 11న తమ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటూ మరియు భవిష్యత్తులోనూ అదే స్ఫూర్తితో దీనిని కొనసాగిస్తుంది.

# అమ్మాయిలూ.. రెంట్ బాయ్‌ఫ్రెండ్ ఆఫర్ల వల.. జాగ్రత్త!!

**వి.సి. సజ్జనార్ ఐపిఎస్ - డిజి హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్**

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 08:**
"ఒంటరితనంతో బాధపడుతున్నారా? మీతో కాఫీ తాగడానికి, సినిమాకెళ్లడానికి అందమైన అబ్బాయి కావాలా? అది కూడా 50 శాతం ఆఫర్‌తో!".. సోషల్ మీడియాలో రకరకాల ఆఫర్ల పేరుతో కలర్‌ఫుల్‌గా కనిపిస్తున్న ఈ పోస్టర్ల వెనుక పెద్ద సైబర్ మోసం దాగి ఉంది. ప్రత్యేకంగా అమ్మాయిలు, యువతులే లక్ష్యంగా సైబర్ కేటుగాళ్లు విసురుతున్న కొత్త డేటింగ్ ట్రాప్ ఇది. ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్, ఫేస్‌బుక్ వేదికలుగా ఆగస్టు 1వ తారీఖు 50శాతం స్పెషల్ డిస్కౌంట్ "15 ాబబ్రుబర్ ాజబావఝబళీ - 50% ాళీఖీ", "రెంట్ బాయ్‌ఫ్రెండ్ - యువర్ పర్సనల్ కంపానియన్" అంటూ రకరకాల డిస్కౌంట్ ప్యాకేజీలతో కూడిన పోస్టర్లను నెట్టింట ప్రచారం చేస్తున్నారు.ఆకర్షణీయమైన కుర్రాళ్ల ఫోటోలు ప్రదర్శిస్తూ.. ఒక గంట కాఫీ మీటింగ్‌కు రూపాయలు 499, సినిమా డేట్‌కు రూపాయలు 1,249, షాపింగ్‌కు తోడుగా రావడానికి రూపాయలు 1,499, ఈవెంట్లు లేదా పెళ్లిళ్లకు తోడుగా వచ్చేందుకు రూపాయలు 1,999, అలాగే 10 గంటల ఫుల్ డే ప్యాకేజీకి రూపాయలు 4,499 అంటూ కేటుగాళ్లు ఒక పెద్ద ధరల పట్టికనే మీ ముందుకు తెచ్చారు. ఎవరికీ తెలియకుండా గోప్యత, భద్రత పాటిస్తామని, ఎటువంటి అక్రమ వ్యాపారం కాదని నమ్మబలుకుతూ బుకింగ్స్ కోసం డైరెక్ట్ మెసేజ్ చేయాలని కోరుతున్నారు.ఏఐతో సృష్టించిన లేదా ఇంటర్నెట్ నుంచి సేకరించిన హ్యాండ్సమ్ కుర్రాళ్ల ఫోటోలను ప్రొఫైల్ పిక్చర్లుగా పెట్టి, మెసేజ్ చేసిన అమ్మాయిలతో తియ్యటి మాటలతో సంభాషణలు మొదలుపెడతారు. బుకింగ్ కన్ఫర్మేషన్, సెక్యూరిటీ డిపాజిట్, అడ్వాన్స్ అమౌంట్ పేరుతో డిజిటల్ వ్యాలెట్లు, క్యూఆర్ కోడ్ల ద్వారా వేలాది రూపాయలు వసూలు చేసి, ఆపై అకౌంట్లను బ్లాక్ చేస్తారు.ఆన్‌లైన్ సంభాషణలు నమ్మి అపరిచిత వ్యక్తులను నేరుగా కలవడానికి వెళ్తే వారు మిమ్మల్ని సులభంగా ట్రాప్ చేసే ప్రమాదం ఉంది. ప్రేమ పేరుతో అబద్ధాలు చెప్పి మోసం చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయి. చాటింగ్ క్రమంలో చాకచక్యంగా సేకరించిన ఫోన్ నంబర్లు, వ్యక్తిగత ఫోటోల ఆధారంగా ఆ తర్వాత తీవ్ర స్థాయిలో బెదిరింపులకు బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడే అవకాశం ఉంది.ఈ రకమైన మోసపూరిత ప్రకటనలపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ విభాగం దృష్టిసారించింది. వీటికి బాధ్యులైన వారిపై వేగవంతంగా దర్యాప్తు చేసి.. చట్టప్రకారం చర్యలు తీసుకుంటుంది.ఈ విషయంలో అమ్మాయిలతో పాటు వారి తల్లిదండ్రులు కూడా అత్యంత అప్రమత్తంగా ఉండాలి. తమ పిల్లలు సోషల్ మీడియాలో ఎలాంటి పోస్టులు చూస్తున్నారు? ఎవరితో మాట్లాడుతున్నారు? బయటకు వెళ్లినప్పుడు ఎవరిని







కలుస్తున్నారు? అనే అంశాలపై తల్లిదండ్రులు నిరంతరం గమనిస్తూ నిఘా పెట్టాలి. స్మార్ట్‌ఫోన్ల వినియోగంపై సరైన పర్యవేక్షణ లేకపోతే అమాయక పిల్లలు కేటుగాళ్ల వలలో పడే ప్రమాదం ఉంది.కేటుగాళ్లు ఇచ్చే ఆకర్షణీయమైన డిస్కౌంట్ ఆఫర్లను చూసి మోసపోకండి. అపరిచిత వ్యక్తులతో చాటింగ్ గానీ, కలవడం కానీ చేయవద్దు, ముందస్తుగా రూపాయి కూడా చెల్లించవద్దు. ఒకవేళ ఎవరైనా ఇలాంటి సైబర్ కేటుగాళ్ల బారిన పడినా, లేదా అనుమానాస్పద పోస్టులు కనిపిస్తే భయపడకుండా వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 కి కాల్ చేయండి లేదా "సైబర్ క్రైమ్ డాట్ జిఓవి డాట్ ఇన్" ఏఎవతీఏతీఅఎవ.స్త్రశీజ.ఱఅ పోర్టల్‌లో ఫిర్యాదు చేయండి.

# వ్యవసాయానికి 18 గంటలు నాణ్యమైన కరెంటు ఇవ్వాలని

## హాలియాలో బిఆర్ఎస్ పార్టీ అధ్వారంలో ధర్నా రాస్తారోక, పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**హాలియా టౌన్. నల్లగొండ జిల్లా, మీడియా టుడే రిపోర్టర్**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాకతోనే రాష్ట్రానికి అరిష్టం పట్టుకుంది అందుకే రాష్ట్రంలో అనావృష్టి పరిస్థితి నెలకొన్నాయని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అన్నారు.గత శాసనసభ పార్లమెంట్ ఎన్నికల సమయంలో ప్రజలకు అలువిగాని హామీలను ఇచ్చి దేవుళ్ళపై ఒట్టేసి ప్రజలను మోసగించడం జరిగిందని అందుకే రాష్ట్రంలో అనావృష్టి పరిస్థితులు నెలకొన్నాయని రేవంత్ రెడ్డి కాశీ వెళ్లి గంగా నదిలో పుణ్య స్నానం చేసి రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పిన తర్వాతే నాగార్జునసాగర్ నియోజకవర్గానికి వచ్చి వర్షం కోసం కాంగ్రెస్ పార్టీ నిర్వహించే వరుణ యాగంలో పాల్గొనాలివ్యవసాయానికి 18 గంటలు నాణ్యమైన కరెంటు ఇవ్వాలని హాలియాలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. కోదాడ జడ్చర్ల జాతీయ రహదారి ఎక్కడి వాహనాలు అక్కడ నిలిచిపోయాయి గంటకు పైగా వాహనాలు నిలిచిపోవడంతో అధికారులు దిగివచ్చి రైతులు కోరుకున్న విధంగా వ్యవసాయానికి 18గంటల పాటు నిర్విరామంగా కరెంటు సప్లై చేస్తామని హామీ ఇచ్చిన అనంతరం మాజీ ఎమ్మెల్యే రాస్తారోకో విరమించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి దేవులపై నమ్మకం ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ వర్షం కోసం చేస్తున్న యాగాన్ని బిఆర్ఎస్ పార్టీ స్వాగతిస్తున్నట్లు చెబుతూనే వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు సరఫరా చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు.గత బిఆర్ఎస్ వ్యవసాయానికి 24 గంటల కరెంటు అందిస్తే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 12 గంటలు కూడా సక్రమంగా రైతులకు కరెంటు సరఫరా చేయడం లేదని అన్నారు.ఇచ్చే కరెంటు కూడా 6 గంటలకు 6 గంటలకు మధ్య బ్రేక్ పెడుతున్నారని రైతులకు మడి కూడా తడవని పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో గోదావరి జలాలు పుష్కలంగా ఉన్నప్పటికీ కాళేశ్వరం పంపులను ఆన్ చేయకుండా రాజకీయ కక్ష సాధింపు పాల్పడుతూ రైతులను బలి చేస్తున్నారని అన్నారు.మిగులు జలాల పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గోదావరి జలాలను ఆంధ్రకు అప్పనంగా అందజేస్తున్నారని ఆరోపించారు. కాళేశ్వరం పంపులను ఆన్ చేసి గోదావరి జిల్లాలను ఎత్తిపోస్తే తెలంగాణలో సగభాగం సస్యశ్యామలవుతు ందన్నారు.గోదావరిలో నీళ్లు ఉన్న ముఖ్యమంత్రి కరెంట్ ఇవ్వకపోవడం వల్లనే రాష్ట్రంలో రైతులు దుర్భిక్ష పరిస్థితి ఎదుర్కొంటున్నారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ రాస్తారోకోకు దిగి వచ్చిన విద్యుత్ శాఖ జిల్లా అధికారి వ్యవసాయానికి నిరంతరాయ విద్యుత్ సరఫరా చేస్తామని హామీ ఇవ్వడంతో రాస్తారోకోను విరమించారు. ఈ కార్యక్రమంలో సుమారు 400 మంది రైతులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెట్ట పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి : ఏఇఓ రమేష్



**మీడియా టుడే వలిగొండ ఆగష్టు : 08**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గురునాథ్ పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో రైతులకు ఎల్ నినో వాతావరణ పరిస్థితులపై, ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా ఏఇఓ రమేష్ మాట్లాడుతూ రైతులు ఒక ఎకరా వరి పండించే నీటితో మూడు నాలుగు ఎకరాలు ఆరుతడి పంటలు పండించవచ్చునని తెలియజేశారు. వరి పంటకు బదులుగా ఆరుతడి పంటలైన కందులు, పెసరులు, మినుములు, జొన్నలు, ఆముదం పంటలతో పాటు కూరగాయల సాగు కూడా చేపట్టాలని తెలియజేశారు. అదేవిధంగా నీటి వనరులు అందుబాటులో ఉన్న దగ్గర వరికి బదులుగా ఆయిల్ ఫామ్ పంటను సాగు చేసుకోవచ్చని తెలిపారు. ఒక ఎకరా వరి పంటకు కావాల్సిన నీటితో రెండు ఎకరాల వరకు ఆయిల్ ఫామ్ పంట సాగు చేసుకోవచ్చని తెలియజేశారు. ఆయిల్ ఫామ్ పంటకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆవుల నర్సింహ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సారు మణికొండ జాగీర్ గ్రామంలోని ప్రభుత్వ భూములను పరిరక్షించండి

**సీతారాం ధూళిపాళ - వ్యవస్థాపక అధ్యక్షులు**

**సిటిజన్స్ కౌన్సిల్ (ఫర్ ఎ బెటర్ సొసైటీ)**






**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 08:**
మణికొండ జాగీర్ సర్వే నెం.42లోని ప్రభుత్వ భూమి (సుమారు 1,450 చ.గ.) పరిరక్షణ, అక్రమ ఆక్రమణలు మరియు అనధికార నిర్మాణాల నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలని సీతారాం ధూళిపాళ వ్యవస్థాపక అధ్యక్షులుది సిటిజన్స్ కౌన్సిల్ (ఫర్ ఎ బెటర్ సొసైటీ)రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ మణికొండ జాగీర్ గ్రామంలోని సర్వే నెం.42లో సుమారు 1,450 చదరపు గజాల ప్రభుత్వ భూమి పరిరక్షణకు మీ అత్యవసర జోక్యాన్ని కోరుతూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించాను అని తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు, పై సర్వే నంబరులో ఒక ప్రైవేట్ బిల్డర్ భవన నిర్మాణ అనుమతి పొందేందుకు ప్రయత్నిస్తున్నట్లు లేదా ఇటీవలే అనుమతి పొందినట్లు తెలిసింది. ఈ విషయం స్థానిక ప్రజల్లో తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.సదరు 1,450 చదరపు గజాల భూమి రెవెన్యూ రికార్డులలో ప్రభుత్వ భూమిగా నమోదై ఉండటమే కాకుండా, జిల్లా కలెక్టర్, రంగారెడ్డి గారు ప్రకటించిన నిషేధిత ఆస్తుల (ప్రోహిబిటెడ్ ప్రాపర్టీ) జాబితాలో కూడా ఉంది. అందువల్ల ఈ భూమిపై ఎటువంటి హక్కులు, లావాదేవీలు లేదా అభివృద్ధి కార్యకలాపాలు చట్టబద్ధతను పూర్తిగా పరిశీలించకుండా అనుమతించరాదు.అంతేకాకుండా, ఈ భూమి మిథిలా హోమ్స్ (పంచవటి కాలనీ) ఆమోదిత లేఅవుట్‌లో భాగం కాదని తెలిసింది. మరొక లేఅవుట్ డెవలపర్ ద్వారా ఈ భూమిని నమోదు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ అంశంపై రెవెన్యూ శాఖ సమగ్ర విచారణ జరపడం అత్యంత అవసరం.ఇంకా, ప్రభుత్వ భూమి గుర్తింపు బోర్డును ఆక్రమణదారులు తొలగించినట్లు సమాచారం ఉన్నప్పటికీ, ఇప్పటివరకు గండిపేట తహసీల్దార్ (ఎంఆర్వో) తిరిగి ఏర్పాటు చేయకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. దీనివల్ల ప్రభుత్వ భూమి గుర్తింపు బలహీనపడటమే కాకుండా మరిన్ని ఆక్రమణలకు అవకాశం ఏర్పడే ప్రమాదం ఉంది.అందువల్ల రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గారు దయచేసి క్రింది చర్యలు తీసుకోవాలని ప్రార్థిస్తున్నాను:రాజేంద్రనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్డిఓ (=ఱూ) మరియు లిగండిపేట తహసీల్దార్ (వీ=ూ)లిల ద్వారా సర్వే నెం.42పై సంయుక్త తనిఖీ నిర్వహించి, భూమి యాజమాన్యం, వర్గీకరణ, విస్తీర్ణం మరియు ప్రస్తుత స్థితిపై సమగ్ర నివేదిక సమర్పించేలా ఆదేశించాలి అని విజ్ఞప్తి చేశారు.విచారణ పూర్తయ్యే వరకు ప్రభుత్వ భూమిని ఆక్రమణలు, అనధికార నిర్మాణాలు మరియు అక్రమ బదలాయింపుల నుంచి రక్షించే చర్యలు చేపట్టాలి అని అన్నారు.గండిపేట తహసీల్దార్‌ను ప్రభుత్వ భూమి గుర్తింపు బోర్డును వెంటనే పునఃస్థాపించి, ప్రభుత్వ భూమి రక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించాలి అని అన్నారు.ప్రభుత్వ భూమి పరిరక్షణకు రెవెన్యూ చట్టాల ప్రకారం అవసరమైన తదుపరి చర్యలు చేపట్టాలి.ప్రభుత్వ భూములు ప్రజల ఆస్తి. వాటి పరిరక్షణ ప్రభుత్వ యంత్రాంగం యొక్క చట్టబద్ధమైన మరియు రాజ్యాంగబద్ధమైన బాధ్యత. సకాలంలో చర్యలు తీసుకోకపోతే విలువైన ప్రభుత్వ భూమి శాశ్వతంగా కోల్పోయే ప్రమాదం ఉంది.అందువల్ల ఈ విషయాన్ని అత్యవసరంగా పరిగణించి తగిన చర్యలు తీసవలసిందిగా కలెక్టర్ గారికి వినమ్రంగా ప్రార్థిస్తున్నాను అని అన్నారు.అలాగే ఈ క్రింద ప్రభుత్వ శాఖల అధికారులు కు కూడా ఈ ప్రభుత్వ భూములను పరిరక్షించే బాధ్యత ఉంది అని అన్నారు.(1): రెవెన్యూ డివిజనల్ అధికారి (=ఱూ), రాజేంద్రనగర్ -- అవసరమైన చర్యల కోసం.(2): తహసీల్దార్ (వీ=ూ), గండిపేట -- ప్రభుత్వ భూమి రక్షణ, ప్రభుత్వ గుర్తింపు బోర్డు పునఃస్థాపన మరియు రెవెన్యూ చట్టాల ప్రకారం చర్యల కోసం.కమిషనర్, న్ఱ=ూూూ -- తమ పరిధిలోని చట్టాల ప్రకారం అవసరమైన చర్యల కోసం.(3): కమిషనర్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ -- సర్వే నెం.42కు సంబంధించిన ఏదైనా భవన నిర్మాణ అనుమతి విషయంలో చట్టబద్ధమైన భూ స్థితిని నిర్ధారించుకుని తమ అధికార పరిధిలో తగిన చర్యలు తీసుకోవడం కోసం.

# రోజువారి పారిశుద్ధ్య మరియు మొక్కల సంరక్షణ పర్యవేక్షణ కార్యక్రమాలలో భాగంగా, హాలియా మున్సిపాలిటీ చైర్మన్



**హాలియా టౌన్, నల్గొండ జిల్లా, మీడియా టుడే రిపోర్టర్**
మీడియన్ ప్లాంటేషన్ మెయిన్ రోడ్డులో ఉన్నటువంటి హరితహారం మొక్కలకు చుట్టూ పాదులను,మరియు కలుపు మొక్కలను తీయించడం అనంతరం మొక్కలకు నీరును పట్టించవలసిందిగా సిబ్బందిని ఆదేశించారు.మెయిన్ రోడ్డు వెంట ఉన్న మట్టి కుప్పలను ,రాళ్లను,చెత్తాచెదారంను శానిటేషన్ సిబ్బందితో పరిసరాలను పరిశుభ్రం చేపించడం జరిగింది.అదేవిధంగా హాలియా మున్సిపాలిటీలోని వ్యాపారస్తులు రోడ్డుపై చెత్త వేయరాదు ప్రతిరోజు సాయంత్రం మున్సిపల్ ట్రాక్టర్ వస్తుంది అందులో వేయండి. రోడ్డుపై చెత్త వేసిన వారికి జరిమానా విధించబడును అని తెలియజేశారు.కాబట్టి మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం మన ఆరోగ్యాన్ని కాపాడుకుందాం అని తెలియజేశారు.

# అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి 108 సిబ్బంది అత్యవసర చికిత్స

**సిబ్బంది ఈ ఎం టి రవి, పైలట్ రాజు చొరవతో**

**ప్రాణాపాయం నుంచి బయటపడిన కుమారస్వామి**



**నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగష్టు 8(మీడియా టుడే న్యూస్ )**
గురిజాల గ్రామానికి చెందిన కుమారస్వామి అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో కుటుంబ సభ్యులు 108కు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన 108 సిబ్బంది ఈఎంటీ పాలడుగుల రవి, పైలట్ చల్ల రాజు సంఘటనా స్థలానికి చేరుకున్నారు.అపస్మారక స్థితిలో ఉన్న కుమారస్వామిని పరీక్షించిన ఈఎంటీ రవి, రక్తంలో గ్లూకోజ్ స్థాయి తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. దీంతో వెంటనే ఞ25 డెక్స్ట్రోజ్‌ను ×ఎ ద్వారా అందించారు. చికిత్స అనంతరం కుమారస్వామి అపస్మారక స్థితి నుంచి స్పృహలోకి వచ్చారు.అనంతరం 108 అంబులెన్స్ సిబ్బంది కుమారస్వామిని సమీపంలోని ఆసుపత్రికి తరలించి వైద్యుల పర్యవేక్షణలో చేర్పించారు. అత్యవసర సమయంలో వెంటనే స్పందించి ప్రాణాపాయ పరిస్థితి నుంచి బయటపడేందుకు సహాయపడిన 108 సిబ్బంది ఈఎంటీ పాలడుగుల రవి, పైలట్ చల్ల రాజును కుటుంబ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది అభినందించారు.

## ఆలేరు ఎస్హెచ్ఓగా బాధ్యతలు చేపట్టిన ఉదయ్ కిరణ్ ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన పట్టణ కాంగ్రెసు పార్టీ నాయకులు




**మీడియా టుడే, ఆగస్టు08/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పోలీస్ స్టేషన్ నూతన ఎస్హెచ్ఓగా బాధ్యతలు చేపట్టిన ఉదయ్ కిరణ్ ని ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు ముదిగొండ శ్రీకాంత్ ఆధ్వర్యంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓబీసీ పట్టణ అధ్యక్షులు పోరళ్ల సతీష్,ఐఎన్టీయుసీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఆలేటి అనిల్, దూడల రాజశేఖర్, మైలా వెంకటేష్, తాళ్లపల్లి మహేష్, ఎగ్గిడి యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

## కొల్లూరు గ్రామ అభివృద్ధి కోసం గ్రామసభ నిర్వహించిన సర్పంచ్ నల్లు సుధారాణి శ్రీపాల్ రెడ్డి

**మీడియా టుడే, ఆగస్టు08/ఆలేరు ఆర్సీ:**




యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ నల్లు సుధారాణి శ్రీపాల్ రెడ్డి అధ్యక్షతన గ్రామ సభ జరిగింది. ఈ గ్రామ సభలో గ్రామ అభివృద్ధి గురించి, పారిశుధ్యం,అండర్ డ్రైనేజ్ నిర్మాణము గురించి తీర్మానాలు చెయ్యడం జరిగింది. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ గాజుల దశరథ,వార్డు సభ్యులు పర్వీన్,పద్మ, మస్తాన్,అరుణ,సురేష్, పంచాయతీ సెక్రటరీ సాయిలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బీర్ల ఫౌండేషన్ చైర్పర్సన్ బీర్ల అనితకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

**మీడియా టుడే, ఆగస్టు 08/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం శనివారం రోజు బీర్ల ఫౌండేషన్ చైర్మన్ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనితకి పుట్టినరోజు సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియచేసిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి.వీరితోపాటు జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు కొప్పుల వెంకట్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోత్నక్ ప్రమోద్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కల్లూరి రామచంద్రరెడ్డి రెడ్డి జన్మదిన వేడుకలు

**మీడియా టుడే, ఆగస్టు08/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం )మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మన మండలానికి గతంలో చేసిన సేవలను గుర్తుకు చేసుకుంటే నాయకులు అందరూ కలిసి కేక్ కట్టింగ్ చేసి ఆనందం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం)పట్టణ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రరెడ్డి, జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి,కాంభోజు భానుప్రకాష్, కోరే బిక్షపతి, బిఆర్ఎస్వీ జిల్లా కోర్డినేటర్ దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కాలే మల్లేష్ మాజీ సర్పంచ్ కొల సత్తయ్య, పెండెం పురుషోత్తం,పట్టణ వార్డు సభ్యులు గడ్డం సతీష్, లోడి శ్రీనివాస్, గట్టు విశాల్, నాయకులు నాతి స్వామి, గట్టు శంకర్, బొక్క వెంకట్ రెడ్డి, రంగ సత్యనారాయణ, గుండెగాని సత్తయ్య,పంజాల శ్రీనివాస్, ఎండీ అజ్జిముద్దీన్, లోడి శంకర్, సైదులు, సుధగాని లింగయ్య యువజన నాయకులు నాతి మల్లికార్జున్, యాస మహేందర్ రెడ్డి, దుంప పరుశురాములు, మజ్జిక రాంబాబు, మల్ల క్రాంతి, పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా బీర్ల అనిత పుట్టినరోజు వేడుకలు



**మీడియా టుడే, ఆగస్టు08/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శనివారం రోజు బీర్ల ఫౌండేషన్ మండల ఇంచార్జి బత్తిని ఉప్పలయ్య గౌడ్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ కార్యాలయం వద్ద బీర్ల ఫౌండేషన్ చైర్మన్ ఆలేరు ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ ప్రజాసేవలో అనునిత్యం కష్టపడుతున్న పేదల పెన్నిధి బీర్ల అనిత పుట్టినరోజు వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి,వివిధ గ్రామాల సర్పంచ్లు,ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పిఎసిఎస్ డైరెక్టర్లు,మండల కాంగ్రెస్ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు,యూత్ కాంగ్రెస్,ఎన్ఎస్యూఐ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# అమీన్‌పూర్ గళం.. మంత్రి శ్రీధర్‌బాబు స్పందన!

### ప్రజల ఐక్యతకు ఫలితం.. నిలిచిపోయిన రోడ్డు పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు



**అమీన్‌పూర్, ఆగస్టు 8 (మీడియా టుడే):**
అమీన్‌పూర్ రోడ్ల సమస్యపై స్థానికుల ఐక్య పోరాటానికి ఫలితం లభించింది. చాలాకాలంగా అధ్వానంగా మారిన రహదారులతో ఇబ్బందులు పడుతున్న అమీన్‌పూర్ ప్రజల సమస్యపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తక్షణమే స్పందించారు. పెద్ద సంఖ్యలో స్థానికులు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో, నిలిచిపోయిన రోడ్డు పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు అమీన్‌పూర్ పీపుల్స్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. గతంలో జాతీయ రహదారి-65 నుంచి అమీన్‌పూర్ వరకు రోడ్డు నిర్మాణానికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు శంకుస్థాపన చేశారు. అయితే పనులు నిలిచిపోవడంతో రహదారులు అధ్వానంగా మారి ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని స్థానికులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సమస్య తీవ్రతను తెలుసుకున్న మంత్రి అక్కడి నుంచే సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడి, నిలిచిపోయిన అమీన్‌పూర్ రోడ్డు పనులను అత్యంత వేగంగా పూర్తి చేయాలని ఆదేశించినట్లు అసోసియేషన్ ప్రతినిధులు వెల్లడించారు.

**ఐటీ ఉద్యోగుల సమస్యలపై ప్రత్యేక దృష్టి**
అమీన్‌పూర్‌లో పెద్ద సంఖ్యలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, ఐటీ రంగానికి చెందిన ఉద్యోగులు నివసిస్తున్నారని, అయితే సరైన రహదారులు, మౌలిక వసతులు లేకపోవడంతో వారు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి ప్రత్యేకంగా స్పందించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ పీపుల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుల తిరుమల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, సంపత్, కార్యదర్శి విష్ణు, పృథ్వి, రామచంద్ర, తిరుమల్, ప్రశాంత్, సంతోష్‌రెడ్డి, రాము తదితరులతో పాటు వివిధ కాలనీల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

**ఐక్యతే విజయానికి కారణం**
రోడ్ల సమస్య పరిష్కారం కోసం తమ వ్యక్తిగత పనులను పక్కనపెట్టి ఉదయాన్నే అమీన్‌పూర్ చెరువు వద్దకు చేరుకుని కార్యక్రమానికి మద్దతు తెలిపిన ప్రతి ఒక్క నివాసికి అమీన్‌పూర్ పీపుల్స్ అసోసియేషన్, సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రజలంతా ఐక్యంగా నిలవడం వల్లే అమీన్‌పూర్ రోడ్ల సమస్య మంత్రి దృష్టికి వెళ్లి, తక్షణ స్పందన లభించిందని అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. అమీన్‌పూర్ సమగ్ర అభివృద్ధి కోసం భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో ఐక్యంగా ముందుకు సాగుతామని వారు తెలిపారు.

# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డా.ర్యాకల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు - పలుచోట్ల అన్నదానాలు, ప్రత్యేక పూజలు

**మీడియా టుడే,ఆగస్టు 08/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి.;ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల్లో జిల్లా ప్రముఖ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు హాజరై శాలువా కప్పి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని పలువురు ఆశీర్వదించారు. అతి చిన్న వయసులోనే జిల్లాలో మంచి పేరు సంపాదించుకొని సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తూ ఏ ఆపద వచ్చినా వారికి సహాయం చేస్తూ అండగా నిలబడుతున్నారని పలువురు అన్నారు. పలుచోట్ల అన్నదానాలు ప్రత్యేక పూజలు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డా.ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ నా జన్మదినం సందర్భంగా నాకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్క పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జనగాం పాండు,ప్రధాన కార్యదర్శి నీలం ఓం ప్రకాష్ గౌడ, భువనగిరి మండల్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు జక్కా రాఘవేందర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి సుబ్బారు బీరు మల్లయ్య, మాజీ ఎంపీపీ కేశవ పట్నం రమేష్,మాజీ సింగల్ విండో చైర్మన్ బల్గూరి మధుసూదన్ రెడ్డి, మాజీ జెడ్పిటీసి సందేలా సుధాకర్, మదర్ డైరీ డైరెక్టర్ కస్తూరి



పండు, టౌన్ పార్టీ అధ్యక్షులు ఏవి కిరణ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఏ ఆంజనేయులు,సర్పంచులు ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు, ఆర్ఎస్కే టీమ్ మెంబర్లు, కార్యకర్తలు,నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మేఘన హాస్పిటల్ ఆధ్వర్యంలో హన్మాపురంలో ఉచిత వైద్య శిబిరం

### ముఖ్యఅతిథిగా నాగపురి సువర్ణ కృష్ణ




**మీడియా టుడే,ఆగస్టు 08/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని హన్మపురం గ్రామ పరిధిలో సర్పంచ్ నాగపురి సువర్ణ కృష్ణ సహకారంతో మేఘన హాస్పిటల్ భువనగిరి వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ సి శ్రావ్య భావన ఎంబిబిఎస్ ఎమ్మెస్ ఓ బిజీ (గాంధీ), మరియు డాక్టర్ కే సుప్రజా బాయ్ జనరల్ వైద్య నిపుణులు ఈ శిబిరంలో గ్రామ ప్రజలు పాల్గొనగా వారిని అవసరమైన వారికి పలు టెస్టులు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగపురి సువర్ణ కృష్ణ మాట్లాడుతూ గ్రామంలో మేఘన హాస్పిటల్ భువనగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేసినందుకు గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఇలాంటి వైద్య శిబిరాలను ప్రజలు ఉపయోగించుకోవాలని భవిష్యత్తులో మరెన్నో సేవా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారని తెలిపారు. అనంతరం మేఘనా హాస్పిటల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేఘన హాస్పిటల్ ఎండి రామిరెడ్డి, గ్రామ వార్డు సభ్యులు సురేష్ రజిత సంజీవ బండి మంజుల శ్రీను , రాపాక కృష్ణ,బండారి ప్రభాకర్ ,కొండల్, సత్తయ్య, వెంకటేష్ ,గణేష్,వైద్య బృందం, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ ఆధ్వర్యంలో మండల సమావేశం

**మీడియా టుడే, ఆగస్టు08/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మండల బాధ్యతలు నియామకం , మండల మోర్చాలని నియామకం గురించి చర్చ, తీరంగ యాత్ర గురించి సీనియర్ నాయకులు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ మండల సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శులుగా గోరుపెల్లి మల్లారెడ్డి , కోరే లక్ష్మణ్ , మండల ఉపాధ్యక్షులుగా పరకాల రాంబాబు,లోడ్ బద్రిలను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బయ్య ,జిల్లా కార్యవర్గ సభ్యులు బొబ్బల ఇంద్రారెడ్డి, భూత్ అధ్యక్షులు లోడి వెంకటయ్య,పొడుగు వెంకటేశం,లోడి మణికాంత్, కప్పల బాలరాజు,బోయిన మచ్చగిరి,మెట్టు కృష్ణారెడ్డి, అంబోజు కృష్ణ,బిజెపి నాయకులు సూదగాని శ్రీహరి, బూడిది నరసింహ, బండి ఉప్పలయ్య,యాస శ్రీనివాసరెడ్డి, మేడి సాగర్ , గజ్జెలి మధు, బబ్బూరి శివలింగం,హరిబాబు,బీజేవైఎం నాయకులు పైల ప్రశాంత్, భాషబోయిన లింగయ్య,బుజ్జ పవన్,ఆకుల రవీందర్, బండారు సాయి,పొన్నగని సూర్య ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు నూతన ఎస్ హెచ్ ఓ ఉదయ్ కిరణ్ కి అఖిలపక్ష కమిటీ సన్మానం

**మీడియా టుడే, ఆగస్టు08/ఆలేరు ఆర్సీ:**




యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శనివారం రోజు ఆలేరు పట్టణానికి నూతనంగా వచ్చిన ఎస్ హెచ్ ఓ ఉదయ్ కిరణ్ ని ఆలేరు అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో కలిసి స్వాగతం పలికి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కన్వీనర్ పసుపునుర్ వీరేశం, కో కన్వీనర్ చెక్క వెంకటేష్, మొరిగాడి చంద్రశేఖర్, పుట్ట మల్లేష్,వడ్డేమాన్ నరేందర్, కంతుల శంకర్, సముద్రాల సత్యం,తదితరులు పాల్గొన్నారు.

## పేరు గొప్ప ఊరు దిబ్బ - కోట మైసమ్మ గుడి ముందు గుంతల మయం

**ఆదర్శ నియోజకవర్గం గజ్వేల్‌లో రోడ్ల దుస్థితి - టీజెఎస్ ఆగ్రహం**

**గుంతల్లోనే గజ్వేల్ అభివృద్ధి -పట్టించుకోని అధికారులు**

**జిల్లా అధ్యక్షులు నీరుడి స్వామి**



**గజ్వేల్ ఆగష్టు 08మీడియా టూ డే**
దేశంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గం" అని చెప్పుకునే గజ్వేల్ మున్సిపాలిటీలో రోడ్లు అధ్వానంగా మారాయని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు నీరుడి స్వామి విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్‌లో ఎక్కడ చూసినా రోడ్లు గుంతలతో నిండిపోయాయని అన్నారు. ముఖ్యంగా నిత్యం భక్తులు ప్రజలు రద్దీగా రాకపోకలు సాగించే కోట మైసమ్మ ఆలయం ముందు రోడ్డు పూర్తిగా ధ్వంసమైందని తెలిపారు. ఈ మార్గం గుండా పాండవుల చెరువుకు చుట్టుపక్కల గ్రామాలకు వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అధికారులకు, మున్సిపల్ పాలకవర్గానికి పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 10 ఏళ్లు ముఖ్యమంత్రిగా గత 2 ఏళ్లు ఎమ్మెల్యేగా ఉన్నా గజ్వేల్‌ను అభివృద్ధి చేయలేకపోయారు. ఇప్పుడు గజ్వేల్ ప్రజలను పట్టించుకునే నాథుడే లేడు. మున్సిపల్ కమిషనర్ కూడా స్పందించడం లేదు అని ఆరోపించారు. గజ్వేల్‌లోని 20 వార్డుల సమస్యలను వెంటనే పరిష్కరించి రోడ్లను బాగు చేయాలని మున్సిపల్ అధికారులను పాలకవర్గాన్ని డిమాండ్ చేశారు.

## డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపిన డాక్టర్స్ కాలనీ డివిజన్ నాయకులు

**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగష్టు 08 న్యూస్**



డాక్టర్స్ కాలనీ డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్, ఇందిరా హిల్స్ ప్రాంతాల ప్రజలు డ్రైనేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న డాక్టర్స్ కాలనీ డివిజన్ అధ్యక్షులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ గారు, ఇమ్రాన్ అలీ గారు, కొయ్యడ జనార్ధన్ గౌడ్ గారు వెంటనే స్పందించారు. ప్రజల సమస్యను పరిష్కరించేందుకు మున్సిపల్ సిబ్బందిని అక్కడికి పిలిపించి, డ్రైనేజీ సమస్యను పరిశీలింపజేసి తగిన చర్యలు చేపట్టారు. దీంతో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం లభించడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారుప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైనా వెంటనే స్పందించి పరిష్కరించేందుకు కృషి చేస్తామని నాయకులు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ముందుండి పనిచేసిన నాయకులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# నిరంజన్ రెడ్డిని విమర్శించే నైతికత మేఘారెడ్డికి ఎక్కడిది బిఆర్ఎస్ పార్టీ



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 9**

కె.ఎల్.ఐ పంపుల ప్రారంభం ముమ్మాటికి బి. ఆర్.ఎస్ విజయం.ఆంధ్రా ప్రయోజనాలు కాపాడడం కోసం రేవంత్ ఆరాటం. కల్వకుర్తి ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగమైన ఎల్లూరు,జొన్నల భోగడ,గుడిపల్లి రిజర్వాయర్ల నుండి సాగు జలాలు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ డిమాండ్ చేశారు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్వగృహంలో వారు విలేకరులతో మాట్లాడుతూ... ఎమ్మెల్యే మేఘారెడ్డి అవగాహన రాహిత్యంతో ప్రకటనలు విడుదల చేస్తూ ప్రజలలో చులకన అవుతున్నారని ఆరోపించారు నిరంజన్ రెడ్డి కి ప్రాజెక్టుల మీద ,సాగు జలాల మీద అవగాహన లేదని ఎమ్మెల్యే మాట్లాడడం హాస్యాస్పదం అని అన్నారు. కె.సి.ఆర్ నిరంతరం రైతుల సంక్షేమం కోసం జూరాల ప్రాజెక్టులో నీటి లభ్యతను ముందే పసిగట్టి రియర్వాయర్లు నింపి పంటలు పండించి సస్యశామలం చేశారని కానీ నేటి ప్రభుత్వం ఆంధ్రా రాష్ట్ర ప్రయోజనాలు కాపాడడం కోసం ఉన్న సాగు జలాలు వినియోగించుకోవడంలో దారుణంగా విఫలమైందని విమర్శించారు. మహారాష్ట్ర,కర్ణాటక నుండి జూరాల ప్రాజెక్టుకు 2లక్షల 30వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుందని వరద నీటిని సద్వినియోగం చేసుకొని రిజర్వాయర్స్ నింపి వర్షాకాలం,యాసంగి పంటలకు సాగు నీళ్లు ఇవ్వాలని గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్,నందిమల్ల.అ శోక్ డిమాండ్ చేశారు.ప్రభుత్వానివి తప్పుడు అవగాహన లేని ప్రకటనలు. మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి నార్లపూర్ రిజర్వాయర్ ముట్టడి చేస్తామని హెచ్చరించిన తర్వాత ఎల్లూరు, జొన్నల భోగడ గుడిపల్లి రిజర్వాయర్ లలో మూడు పంపులు ప్రారంభించామని ప్రకటించడం సిగ్గుచేటని అన్నారు. ఎల్.సీ.ఓ పేరిట కె.ఎల్.ఏ నుండి ఒక పంపు మాత్రమే ప్రారంభించి పంపులు ఆన్ చేశామనడం ప్రభుత్వ అవివేకం అని అన్నారు.నీళ్ల మీద, రైతుల మీద, వ్యవసాయం మీద బాధ్యత, మమకారం, సోయి లేని సన్నాసులకు సమాచారం కోసంనిన్న బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ భవన్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఈ నెల 11న నార్లాపూర్ ముట్టడిస్తామని హెచ్చరికలు చేసిన తరువాతే కాలువలకు నీళ్లు వదిలారు.ఇప్పటికీ కూడా గుడిపల్లి రిజర్వాయర్ లో నీళ్లు ఎత్తిపోస్తున్నారు. కానీ కాలువలకు ఈ క్షణం వరకు వదల్లేదుబీఆర్ఎస్ హెచ్చరికల తరువాతనే ఎల్లూరు, జొన్నలబొగుడ, గుడిపల్లిలలో మోటార్లు ఆన్ చేశారుతాగునీటి కోసమే ఎల్లూరు, గుడిపల్లి, జొన్నలబొగుడ రిజర్వాయర్లు నింపేందుకు ప్రయత్నించారు. కానీ రైతులకు సాగునీరు ఇవ్వడానికి కాదు. ఇప్పటికి కూడా ఎక్కడా రైతులకు సాగునీరు విడుదల చేయడం లేదు.ప్రభుత్వానికి చిత్తశుద్ధి కేఎల్ఐ పరిధిలోని 500 చెరువులు, కుంటలు వెంటనే నింపాలి. రైతులకు సాగునీరు అందించాలిబీఆర్ఎస్ హెచ్చరికల నేపథ్యంలోనే ప్రభుత్వం పూర్తి స్థాయిలో మోటార్లు ఆన్ చేసింది. నిన్న సాయంత్రం వరకు ఎల్లూరు జొన్నలబొగుడలలో నడిచింది ఒక్కటే మోటరు. ప్రస్తుతం కూడా జొన్నల బొగుడలో ఒక్కటే మోటారు నడుస్తుందుడిపల్లిలో ఈ క్షణం వరకు నీళ్లు విడుదల చేయలేదు. బీఆర్ఎస్ హెచ్చరికలతో కాంగ్రెస్ నేతలు అబద్దాలు ప్రచారం చేస్తున్నారు 2వందల రోజుల పాటు పంపులు నడిచే అవకాశం ఉన్నందున ఇప్పటికైనా వానకాలం యాసంగి పంటలకు సాగు నీళ్లు అందించాలని గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ నందిమల్ల.అశోక్ డిమాండ్ చేశారు. ఈ సమావేశములో కె.మాణిక్యం, గంధం. పరంజ్యోతి, ఉంగ్లం.తిరుమల్,ధర్మశాస్త్ర,మహేశ్వర్ రెడ్డి, జోహెబ్ హుస్సేన్,సయ్యద్.జమీల్, పాండు తదితరులు ఉన్నారు. నందిమల్ల.అశోక్జిల్లా మీడియా కన్వీనర్

# కేకే కమిటీ కాలయాపన కోసమేనా?

**ఉద్యమకారుల ఆశలు అడియాసలేనా -ఇంకెంతకాలం ఎదురుచూపులు**

**నిజమైన ఉద్యమకారులను గుర్తించడంలో ఆలస్యం ఎందుకు మలిదశ ఉద్యమకారుడు : సంగిశెట్టి క్రిస్టోఫర్**



**మీడియా టుడే వలిగొండ ఆగష్టు : 08**

తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడానికి వేసిన కేకే కమిటీ కాలయాపన కోసమేనా అనే అనుమానం కలుగుతుందని మలిదశ ఉద్యమకారుడు సంగిశెట్టి క్రిస్టోఫర్ అన్నారు.ఉద్యమకారులు తమ జీవితాలను పణంగా పెట్టి పోరాడారు అని అలాంటి ఉద్యమకారుల త్యాగాలను గుర్తించి కాలయాపన చేయకుండా ఉద్యమకారుల ఆశలు అడియాసలు కాకుండా ప్రభుత్వం దగ్గర స్పష్టమైన సమాచారం ఉన్నందున వెంటనే ఉద్యమకారులకు సముచితమైన గౌరవం దక్కాలని ప్రభుత్వం వెంటనే అన్ని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.కేకే కమిటీ ఉద్యమకారులకు అందని ద్రాక్ష లాగా మారిందని ఉద్యమకారులు లేకుండా ప్రభుత్వం ఎక్కడిదని మీకు భోగభాగ్యాలు ఎక్కడివని ఆయన ప్రశ్నించారు ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం ఎందుకు నాన్చుతుందో అర్థం కావడం లేదన్నారు. త్యాగాల పునాదుల మీద ఏర్పడ్డ తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్యమకారుల ఆశలను చిగురించ పజేశాయని కానీ నాన్చుడు ధోరణి మంచిది కాదని ఇప్పటికి అనేక మంది ఉద్యమ కారులు చనిపోయారని ఎప్పుడు ఉంటారో ఎప్పుడు పోతారో అర్థం కాని పరిస్థితి ఏర్పడిందని ప్రభుత్వం వెంటనే ప్రత్యేక వెబ్సైట్ ఓపెన్ చేయాలని లేదా అన్ని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఆసుపత్రికి వెళ్లాడు.. విగతజీవిగా తిరిగొచ్చాడు

**నిండు ప్రాణానికి ఖరీదు ఎంత? కానిస్టేబుల్ మృతిపై అనుమానాలు**






**వికారాబాద్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 8**

వికారాబాద్ జిల్లాలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఛాతిలో నొప్పి, గ్యాస్ సమస్యతో చికిత్స కోసం ఓ ప్రైవేట్ ఆసుపత్రిని ఆశ్రయించిన ఏఆర్ కానిస్టేబుల్ మృతి చెందడం తీవ్ర కలకలం రేపింది. చికిత్స అనంతరం ఇంటికి వెళ్లిన కొద్దిసేపటికే ఆరోగ్య పరిస్థితి విషమించి మృతి చెందాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే తమ కుటుంబ సభ్యుడి ప్రాణం పోయిందని ఆరోపిస్తూ బంధువులు ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు.వికారాబాద్ టౌన్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి ఛాతిలో నొప్పి, గ్యాస్ సమస్యతో ఏఆర్ కానిస్టేబుల్ నరేష్ (32) వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆసుపత్రిలో వైద్యులు పరీక్షలు నిర్వహించి చికిత్స అందించిన అనంతరం డిశ్చార్జ్ చేశారని చెప్పారు. అయితే నరేష్ ఆరోగ్య పరిస్థితిపై సరైన అంచనా వేయకుండా చికిత్స చేశారని, అవసరం లేని వైద్య ప్రక్రియలు నిర్వహించి బిల్లులు వసూలు చేసిన అనంతరం ఇంటికి పంపించారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఆసుపత్రి నుంచి ఇంటికి వెళ్లిన తర్వాత నరేష్ ఆరోగ్య పరిస్థితి ఒక్కసారిగా విషమించినట్లు బంధువులు చెబుతున్నారు. పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో మళ్లీ వైద్య చికిత్స కోసం ప్రయత్నించినప్పటికీ నరేష్ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన బంధువులు, కుటుంబ సభ్యులు ఆసుపత్రి వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టారు.తమ కుటుంబానికి అండగా ఉన్న వ్యక్తిని కోల్పోయామని, చిన్న వయసులోనే నరేష్ మృతి చెందడంతో భార్య, రెండేళ్ల కుమార్తె నిశిక దిక్కుతోచని స్థితిలో ఉన్నారని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. నరేష్‌కు సరైన సమయంలో సరైన వైద్యం అందించి ఉంటే పరిస్థితి ఇంతవరకు వచ్చేది కాదని వారు ఆరోపించారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. కుటుంబ సభ్యులు, బంధువులతో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలను సేకరించారు. నరేష్ మృతికి అసలు కారణం ఏమిటన్న అంశంపై దర్యాప్తు కొనసాగుతోంది.మృతుడు నరేష్ సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏఆర్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఏసీపీ డ్రైవర్‌గా కూడా విధులు నిర్వర్తిస్తున్నట్లు తెలిసింది. ఆయన స్వస్థలం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గంలోని ఆలూరు గ్రామంగా కుటుంబ సభ్యులు తెలిపారు.ఒకవైపు కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న వ్యక్తి మృతి చెందడం, మరోవైపు చిన్నారిని వదిలి వెళ్లడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.అయితే నరేష్ మృతికి నిజంగా వైద్యుల నిర్లక్ష్యమే కారణమా? లేక ఆయనకు ఉన్న ఆరోగ్య సమస్య తీవ్రత కారణంగా మృతి సంభవించిందా? అన్నది ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది. వైద్యుల నిర్లక్ష్యంపై కుటుంబ సభ్యులు చేసిన ఆరోపణలపై అధికారుల విచారణ, వైద్యపరమైన నివేదికలు, పోస్టుమార్టం తదితర అంశాల ఆధారంగా వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.నరేష్ మృతిపై సమగ్ర విచారణ జరిపి నిజానిజాలను వెలుగులోకి తీసుకురావాలని కుటుంబ సభ్యులు, బంధువులు కోరుతున్నారు.

# ఓలంపియా స్కూల్‌లో CBSE ఖో-ఖో ఛాంపియన్‌షిప్--2026 ప్రారంభం

**క్రీడలతోనే క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాల పెంపు**

**విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి మల్టీ జోన్--X ఐజీ చంద్రశేఖర్ రెడ్డి**



**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్ట్ 8**

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని మల్టీ జోన్--X ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, ఖ్రూూ సూచించారు. తూప్రాన్ పట్టణంలోని ఓలంపియా స్కూల్‌లో నిర్వహిస్తున్న జదీూజు ఖో-ఖో ఛాంపియన్‌షిప్--2026 పోటీలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఐజీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, తాను పాఠశాల స్థాయిలో ఖో-ఖో, కబడ్డీ ఆడేవాడినని, ప్రస్తుతం టెన్నిస్ ఆడుతున్నానని తెలిపారు. విద్యార్థి దశ నుంచే క్రీడలపై ఆసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు.క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, నాయకత్వ లక్షణాలు, టీమ్ స్పిరిట్ పెంపొందుతాయని అన్నారు. విద్యార్థులు తమకు ఇష్టమైన క్రీడలో నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.వివిధ ప్రాంతాల నుంచి ఈ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటున్న క్రీడాకారులకు ఐజీ శుభాకాంక్షలు తెలిపారు. పోటీల్లో ప్రతి ఒక్కరూ క్రీడాస్ఫూర్తితో, స్నేహపూర్వక వాతావరణంలో పాల్గొనాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఖ్రూూ, అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఖ్రూూ, తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, సీఐలు వెంకట రాజా గౌడ్, సందీప్ రెడ్డి, తూప్రాన్ ఎస్ఐ గంగా రాజు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యూత్ కాంగ్రెస్ నాయకుడు సురేష్ పటేల్ జన్మదిన వేడుకలు



**నారాయణఖేడ్:** మున్సిపల్ పట్టణ పరిధిలోని నాగపూర్ గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు సురేష్ పటేల్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు ఆయనకు శాలువా కప్పి సన్మానించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ గంగస్వామి మాట్లాడుతూ.. సురేష్ పటేల్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించి, ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు.కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు సాయి, సంగమేశ్వర్, సాయిలు, కృష్ణ, పత్రికా విలేఖరి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# సరూర్‌నగర్ ఎస్ఐ మారయ్య గౌడ్‌కు ఆత్మీయ సత్కారం

**సేవలను కొనియాడిన డాక్టర్స్ కాలనీ**

**డివిజన్ అధ్యక్షులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్**



**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగష్టు 8 న్యూస్ :**

సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ, ఇటీవల బదిలీపై వెళు_న్న మారయ్య గౌడ్ను డాక్టర్స్ కాలనీ డివిజన్ అధ్యక్షులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ ఆత్మీయంగా కలిసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ మాట్లాడుతూ.. సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా మారయ్య గౌడ్ అందించిన సేవలను కొనియాడారు. ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేశారని ప్రశంసించారు. ఆయన భవిష్యత్ సేవలు విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు జంగారెడ్డి, జనార్దన్ గౌడ్, సురేష్ గౌడ్, భార్గవ్ గౌడ్, సన్నీ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# తినడానికి నిత్యవసర సరుకులు కావాలంటే వాగు దాటాల్సిందే

**బ్రిడ్జ్ మంజూరైన ప్రారంభంకాని పనులు**



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మీడియా టుడే ఆగస్టు 08**

నిర్మల్ జిల్లా పెంబి మండలంలోని పలు ఆదివాసీ గ్రామాల ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. మండలంలోని వస్పల్లి, దొందారి, యాపల గూడ, రాంనగర్ గ్రామాల ప్రజలు ప్రాణాలను సైతం లెక్క చేయకుండా రేషన్ బియ్యం, బస్తాలను (తెప్ప) పడవలపై సరుకుల వేసుకొని అలాగే ఆరోగ్యం బాగా లేకున్నా వైద్యం కోసం కూడా ప్రాణాలు అరచేతుల పెట్టుకొని వాగు ఒడ్డు దాటుతున్నారు. ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు తమ ఓట్ల కోసం మాకు ఇది చేస్తా ఇది చేస్తామని హామీలు ఇచ్చారు కానీ ఓట్లు అయ్యాయా అయిపోయాక మమ్మల్ని పట్టించుకునే నాథుడే కరువయ్యాడు అని గ్రామస్థులు చెబుతున్నారు. వర్షాకాలం వస్తే మాకు తిప్పలు తప్పడం లేదని మీడియాతో వాపోయారు. గత బిఆర్ఎస్ హయంలో బ్రిడ్జ్ మంజూరైనప్పటికీ ఇప్పటివరకు పనులు చేపట్టకపోవడంతో గ్రామస్తులకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రభుత్వం వెంటనే స్పందించి రాకపోకలకు బ్రిడ్జి నిర్మించాలని గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు.

# ప్రశాంతి హిల్స్ డివిజన్‌లో SIR ఓట్ల సవరణ కార్యక్రమం

**BLO, BLAలను వివరాలు అడిగి తెలుసుకున్న**

**KLR, దేపా భాస్కర్ రెడ్డి, సామిడి గోపాల్ రెడ్డి**



**Balapur(మీడియాటుడే రిపోర్టర్ ) ఆగష్టు 08 న్యూస్ :**

ప్రశాంతి హిల్స్ డివిజన్--58లో SIR (Special Intensive Revision) ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ౹్రూజజ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (ఖూ=), ౹్రూజజ సభ్యులు దేపా భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డివిజన్--58లో ూ×= ప్రక్రియ ఏ విధంగా కొనసాగుతోంది, ఓటర్ల నమోదు, వివరాల సవరణ కార్యక్రమం ఎలా జరుగుతుందనే విషయాలను దీూాలు, దీూాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఖూ= మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఎన్యూమరేషన్ ఫారం పూర్తి చేసి, ప్రస్తుతం నగరంలో నివసిస్తున్న వారు తమ ఓటు హక్కును ఇక్కడే వినియోగించుకునేలా ఓటర్ల జాబితాలో తమ పేర్లను సరిగా నమోదు చేసుకోవాలని కోరారు. స్థానికంగా తమకు నచ్చిన నాయకుడిని ఎన్నుకునే హక్కు ప్రతి ఒక్కరికీ ఉండాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎలిమినేటి అమరేందర్ రెడ్డి, 58వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, దీూాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌ఎంటీ నగర్, నాచారం అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే సమీక్ష

**రూ.5.05 కోట్లతో డ్రైనేజీ, పార్కులు, స్మశానవాటిక అభివృద్ధి పనులు**

**టెండర్ ప్రక్రియ త్వరగా పూర్తి చేసి పనులు ప్రారంభించాలని అధికారులకు ఆదేశం**



**ఉప్పల్, ఆగస్టు 8 (మీడియా టుడే ప్రతినిధి)**

హెచ్‌ఎంటీ నగర్, నాచారం డివిజన్లలో చేపట్టనున్న అభివృద్ధి పనులపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఉప్పల్ జోన్ ఎస్ఈ రమేష్ బాబుతో సమీక్ష నిర్వహించారు.ఇప్పటికే మంజూరైన పనులకు వెంటనే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. పనుల నాణ్యతలో రాజీ లేకుండా నిర్ణీత సమయంలో పూర్తి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని సూచించారు.రూ.3.70 కోట్లతో బాక్స్ డ్రైన్, రూ.65 లక్షలతో భవాని నగర్‌లో డ్రైనేజీ పైప్‌లైన్, రూ.40 లక్షలతో ఎరుకల బస్తీలో డ్రైనేజీ పైప్‌లైన్, రూ.15 లక్షలతో రెండు ఓపెన్ జిమ్‌లు, మరో రూ.15 లక్షలతో బుడగ జంగాల స్మశానవాటికలో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, మేడల మల్లికార్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి గిరిజనుల ఆరోగ్యానికి భూక్య జంపన్న భరోసా

## లక్ష్మీపురంలో ఉచిత వైద్య శిబిరం.. వందలాది మందికి పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ



**ములుగు జిల్లా గోవిందరావుపేట, ఆగస్టు08(మీడియా టుడే)**

గిరిజన ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న చేపడుతున్న సేవా కార్యక్రమాలకు మరోసారి విశేష స్పందన లభించింది. గోవిందరావుపేట మండలం లక్ష్మీపురం గ్రామంలో శనివారం ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. లక్ష్మీపురంతో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. శిబిరంలో డాక్టర్ బోట్ల ప్రవీణ్ గారి నేతృత్వంలో డాక్టర్ కావ్య, ఎండి సలీం, వైద్యులు రక్తపోటు, మధుమేహం తదితర పరీక్షలు నిర్వహించి రోగులకు అవసరమైన వైద్య సూచనలు అందించారు. అనంతరం ఉచితంగా మందులను పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతాల్లో వర్షాకాలంలో గిరిజనులు ఎక్కువగా వ్యాధుల బారిన పడుతున్న నేపథ్యంలో వారి ఆరోగ్య రక్షణ కోసం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. "ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి అందేలా కృషి చేయడం నా బాధ్యత. ప్రతి గ్రామపంచాయతీలో ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహించి గ్రామీణ, గిరిజన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తాను" అని స్పష్టం చేశారు. శిబిరానికి హాజరైన గ్రామస్తులు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిరంతరం సేవా కార్యక్రమాలు చేపడుతున్న భూక్య జంపన్నను అభినందించారు. ఉచిత వైద్య పరీక్షలు, మందుల పంపిణీ ద్వారా ఎంతో ప్రయోజనం కలిగిందని, ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని గ్రామాల్లో నిర్వహించాలని కోరారు. గిరిజన ప్రాంత ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా భూక్య జంపన్న చేపడుతున్న సేవా కార్యక్రమాలు స్థానిక ప్రజల్లో మంచి ఆదరణ పొందుతున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద బోధం ముత్తయ్య , గ్రామ పెద్ద గాంధర్ల బాబు , సర్పంచ్ లకావత్ జుమ్మిలాల్ , గ్రామ పార్టీ అధ్యక్షులు జల్లెల కొమరయ్య , ఎండి అబ్దుల్ అజీజ్,గాంధర్ల మోహన్ , ఈక రామారావు , సల్లూరి రామకృష్ణ , గాంధర్ల వెంకటేష్ , గజ్జి కొమురయ్య , మాజీ మండల పార్టీ అధ్యక్షుడు లకావత్ నరసింహ , గజ్జి ఎలేందర్ , వార్డు మెంబర్ బక్క సరిత , భూక్య దేశోజి , పెట్టి రాజు, బాదావత్ రాజ్ కుమార్ , అజ్మీర బిక్కు నాయక్ , లకావత్ ప్రతాప్ , శంకర్ , వీరమల్లు హాస్పిటల్ పిఆర్ఓ సలీం , గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగిస్తూ నాణ్యమైన పోలీసింగ్ అందించాలి

## మనోహరాబాద్ పోలీస్ స్టేషన్‌లో మల్టీ జోన్--X ఐజీ చంద్రశేఖర్ రెడ్డి సమగ్ర తనిఖీ

### హోంగార్డు తజ్జుద్దీన్ ఇద్దరు కుమార్తెలను ఎంబీబీఎస్ చదివించడం అభినందనీయం

**మెదక్, ఆగస్టు 8**: ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగిస్తూ ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, నాణ్యమైన పోలీసు సేవలు అందించాలని మల్టీ జోన్--× ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, ఐపీఎస్ పోలీసు సిబ్బందికి సూచించారు. శనివారం మనోహరాబాద్ పోలీస్ స్టేషన్‌ను ఐజీ చంద్రశేఖర్ రెడ్డి సమగ్రంగా తనిఖీ చేశారు. స్టేషన్‌కు చేరుకున్న ఆయనకు పోలీసు సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన ఐజీ.. స్టేషన్ రికార్డులు, కేసుల దర్యాప్తు, పెండింగ్ కేసులు, కేసుల పురోగతి, సిబ్బంది పనితీరు, సాంకేతిక వనరుల వినియోగంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ సీసీటీఎన్ఎస్--2.0, ఈ--సాక్ష్య, టీఎస్--కాప్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్ పోర్టల్, సీడీఆర్, బాడీ వోర్న్ కెమెరాలు, డ్రోన్ టెక్నాలజీ వంటి ఆధునిక వ్యవస్థలను సమర్థంగా వినియోగించడంపై సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. ప్రతి ఫిర్యాదును వెంటనే నమోదు చేసి, ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని తెలిపారు. డయల్--112 కాల్స్‌కు తక్షణ స్పందన, విజిబుల్ పోలీసింగ్, బీట్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు.

**హోంగార్డు తజ్జుద్దీన్‌కు ఐజీ అభినందనలు**

అనంతరం పోలీసు సిబ్బందితో ఐజీ సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హోంగార్డు తజ్జుద్దీన్ తన ఇద్దరు కుమార్తెలను ఎంబీబీఎస్ చదివిస్తున్న విషయాన్ని తెలుసుకున్న ఐజీ చంద్రశేఖర్ రెడ్డి ఆయనను అభినందించారు. విధులు నిర్వహిస్తూనే పిల్లలకు ఉన్నత విద్య అందించేందుకు కష్టపడటం అభినందనీయమని, పిల్లల ఉన్నత విద్యకు ప్రోత్సాహం అందించడం ఇతరులకు స్ఫూర్తిదాయకమని ఐజీ పేర్కొన్నారు. పోలీసు సిబ్బంది ఐకమత్యంతో పనిచేస్తూ



ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకాన్ని మరింత పెంచేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, సీఐలు వెంకట రాజా గౌడ్, సుభాష్ గౌడ్ తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జైల్ భరో జయప్రదం చేయండి

## -వ్యవసాయ కార్మిక సంఘం వైరా మండల అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు పిలుపు.



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

క్విట్ ఇండియా స్ఫూర్తితో ఈ నెల 10వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వైరా రూరల్ అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు, సిఐటియు వైరా మండల నాయకులు తోట నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆగస్టు 10న వైరాలో జరిగే జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ శనివారం వైరా రూరల్ మండలంలో గల గ్రామాలను సందర్శించి ప్రజలను కలిసి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా విప్పలమడక గ్రామంలో జరిగిన ప్రచార కార్యక్రమంలో బాణాల శ్రీనివాసరావు, తోట నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రైతు, వ్యవసాయ కార్మికుల, సంఘటిత, అసంఘటిత కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్పొరేటు సంస్థలకు లాభాలు చేకూర్చే విధానాలను అవలంబిస్తూ, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిందని అదేవిధంగా కార్మికుల వ్యవసాయ కార్మికులు సాధించుకున్న హక్కులు చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్ లు తీసుకొచ్చిందని వారు విమర్శించారు. ఎన్నో పోరాటాల ద్వారా కార్మికులు సాధించుకున్న ఎన్నో రకాల హక్కులను, చట్టాలను హరించే నాలుగు లేబర్ కోడ్ లును రద్దు చేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా వ్యవసాయ కార్మికులకు నష్టపరిచే విబిజీ రాంజీ పథకాన్ని రద్దు చేయాలని మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామీణ పేదల జీవనోపాధిని దెబ్బతీసే కేంద్ర ప్రభుత్వ చర్యలను ప్రజలు వ్యవసాయ కార్మికులు అడ్డుకోవాలని వారు పిలుపునిచ్చారు. వ్యవసాయ రంగాన్ని నష్టపరిచే విధంగా కార్పొరేట్ సంస్థలకు, విదేశీ గుత్త పెట్టుబడిదారులకు అనుకూలంగా లాభాలు చేకూర్చే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో వాణిజ్య ఒప్పందాలు చేసుకుందని వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 10వ తేదీన వైరా మండల కేంద్రంలో జరిగే జైల్ బరో కార్యక్రమాల్లో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గరిడేపల్లి సుబ్బారావు, వెదుళ్ళ కృష్ణకుమారి, గరిడేపల్లి కస్తూరి, అక్కిశెట్టి రాములమ్మ, అక్కిశెట్టి రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్--44పై నిఘా మరింత పటిష్టం

## అతివేగం, ప్రమాదాలు, ట్రాఫిక్ ఉల్లంఘనలపై నిరంతరం నిఘా

### తూప్రాన్ టోల్‌గేట్ కమాండ్ కంట్రోల్ రూమ్‌ను తనిఖీ చేసిన ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి

**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 8:** జాతీయ రహదారి--44పై నిఘాను మరింత పటిష్టం చేసి, రోడ్డు ప్రమాదాల నివారణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని మల్టీ జోన్--× ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి, ఌూ అధికారులను ఆదేశించారు. శనివారం తూప్రాన్ టోల్‌గేట్ వద్ద ఉన్న కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఐజీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాల నిఘా, అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ూఎమీూ) పనితీరును పరిశీలించారు. ఎన్‌హెచ్--44పై వాహనాల రాకపోకలను 24 గంటలూ నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అతివేగం, రాంగ్ లేన్‌లో ప్రయాణించడం, వ్యతిరేక దిశలో వాహనాల రాకపోకలు, హెల్మెట్, సీట్‌బెల్ట్ ఉల్లంఘనలు, ట్రిపుల్ రైడింగ్ తదితర ట్రాఫిక్ ఉల్లంఘన లను సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి, సంబంధిత పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుంటూ తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ూఎమీలోని ట్రాఫిక్ మానిటరింగ్ కెమెరాలు, వాహన వేగాన్ని గుర్తించే ఎూాణ, రాడార్ ఆధారిత హెచ్చరిక వ్యవస్థలు, వేరియబుల్ మెసేజింగ్ సైన్ బోర్డులు తదితర సాంకేతిక వ్యవస్థలను ఐజీ పరిశీలించారు. రోడ్డుపై ప్రమాదాలు, నిలిచిపోయిన వాహనాలు, అడ్డంకులు, పాదచారుల రాకపోకలు వంటి ఘటనలను ఎప్పటికప్పుడు గుర్తించి తక్షణ చర్యలు చేపట్టేలా వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. అతివేగంగా ప్రయాణించే వాహనాలను గుర్తించి ఈ--చలాన్ ద్వారా చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు లేదా అత్యవసర పరిస్థితులు గుర్తించిన వెంటనే పోలీస్, అంబులెన్స్, సంబంధిత సిబ్బందికి సమాచారం చేరేలా సమన్వయం చేసుకోవాలని తెలిపారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా 24 గంటలూ నిఘా కొనసాగించాలని, సీసీ కెమెరాలు, కమ్యూనికేషన్ నెట్‌వర్క్, సాంకేతిక పరికరాలు నిరంతరం పనిచేసేలా చూడాలని ఐజీ ఆదేశించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించడం ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియంత్రణ, నేరాల నియంత్రణ, అత్యవసర సేవలకు వేగవంతమైన స్పందన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ తనిఖీలో మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఌూ, అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఌూ, తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, ఎస్ఐ గంగా రాజు, టోల్‌గేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# సెలవు రోజుల్లో ప్రైవేట్ పాఠశాలలు నిర్వహించడంపై చర్యలు తీసుకోవాలి

**నారాయణఖేడ్ ఎంఈఓ నిర్లక్ష్యాన్ని విడనాడాలి**

**- లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన**

**కెవిపియస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు**



**నారాయణఖేడ్:** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ సెలవు రోజుల్లో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు నిర్వహిస్తున్నప్పటికీ, నారాయణఖేడ్ మండల విద్యాశాఖ అధికారి (వీజూూ) పట్టించుకోవడం లేదని ఖవూూ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు ఆరోపించారుప్రభుత్వం ప్రకటించిన సెలవు రోజుల్లో పాఠశాలలు నిర్వహిస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై అధికారులు వెంటనే తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న పాఠశాలలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా, విద్యా హక్కు చట్టం (ూజు) ప్రకారం అర్హులైన పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లను ఉచిత విద్య కోసం కేటాయించే నిబంధనను కచ్చితంగా అమలు చేయాలని కోరారు. ముఖ్యంగా పేద, సామాజికంగా మరియు ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన అర్హులైన విద్యార్థులకు ఈ విద్యా హక్కు అందేలా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో సెలవు రోజుల్లో తరగతులు నిర్వహించడం, ూజు నిబంధనలను అమలు చేయకపోవడం వంటి అంశాలపై విద్యాశాఖ అధికారులు వెంటనే ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కులను కాపాడుతూ సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోకపోతే, తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు ప్రజలను కలుపుకుని పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపియస్ విజయ్ కుమార్, సంతోష్,సాయి తదితరులు పాల్గొన్నారు

# మానసిక ప్రశాంతతకు EVOLVE UPGRADE సదస్సులు దోహదం

**కాన్హా శాంతివనంలో డాక్టర్ శ్రీనిధి వెల్దండ ఆధ్వర్యంలో**

»The Awakeniఅస్త్ర' కార్యక్రమం





**బాలాపూర్ (మీడియాటుడే న్యూస్ ) ఆగస్టు 08** శంషాబాద్ సమీపంలోని కాన్హా శాంతివనంలో డాక్టర్ శ్రీనిధి వెల్దండ ఆధ్వర్యంలో నిర్వహించిన "EVOLVE & UPGRADE -- The Awakeningµµ (Heal to Rise) లైవ్ ట్రాన్స్‌ఫార్మేషన్‌కార్యక్రమం విజయవంతంగారిగింది .అల్మాస్‌గూడకు చెందిన డాక్టర్ శ్రీనిధి వెల్దండ లండన్‌లో (ఖఖ) సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తూనే ఇంటర్‌జెనరేషనల్ హీలింగ్ ఎక్స్‌పర్ట్, చీూా ప్రాక్టీషనర్, రచయిత్రిగా సేవలందిస్తున్నారు. వ్యక్తిగత వికాసం, భావోద్వేగ సమతుల్యత, మానసిక ప్రశాంతత వంటి అంశాలపై అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మేయర్, ూజజ ప్రధాన కార్యదర్శి శ్రీమతి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నేటి వేగవంతమైన జీవనశైలిలో మానసిక ప్రశాంతత, ఎమోషనల్ బాలెన్స్ సాధించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. సమాజంలో రచయితలను, సృజనాత్మక రంగానికి చెందిన వారిని ప్రోత్సహించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, మానసిక వికాస నిపుణులు, పాఠకులు, వివిధ రంగాలకు చెందిన ఆసక్తిగల వ్యక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు వ్యక్తిగత వికాసం, భావోద్వేగ సమతుల్యత, జీవితంలో సానుకూల మార్పులకు సంబంధించిన అంశాలపై అవగాహన పొందారు.

# శ్రీ చక్రేశ్వర శివాలయంలో శ్రావణ మాస ప్రత్యేక పూజల కరపత్రం ఆవిష్కరణ



**మీడియా టుడే: బోధన్, ఆగస్టు 8, నిజామాబాద్ జిల్లా:**

బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివ మందిరంలో ఆగస్టు 13 నుంచి సెప్టెంబర్ 12 వరకు నెల రోజుల పాటు శ్రావణ మాస ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం ఆలయ ప్రాంగణంలో శ్రావణ మాస ప్రత్యేక పూజలకు సంబంధించిన కరపత్రాన్ని ఆలయ కార్యనిర్వహణ అధికారి రాములు, అర్చకులు గణేష్ శర్మ, బిందు శివకుమార్‌తో కలిసి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. శ్రావణ మాసాన్ని పురస్కరించు కుని ఆలయంలో ప్రతిరోజూ ప్రత్యేక అభిషేకాలు, రుద్ర పూజలు, భజనలు తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. శ్రావణ మాసంలో శివారాధనకు విశిష్ట ప్రాధాన్యత ఉందని, ఈ సందర్భంగా భక్తులకు ప్రత్యేక పూజల్లో పాల్గొనే అవకాశం కల్పిస్తున్నట్లు ఆలయ కమిటీ పేర్కొంది. భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని శ్రీ చక్రేశ్వర స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలోఈఓ రాములు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు అంగటి లక్ష్మణరావు పటేల్, ఆర్గొండ శంకర్, జక్కం వీరప్ప, ఈరపురం మౌనిక పోశెట్టి, సిబ్బంది సుధాకర్. పలువురు భక్తులు పాల్గొన్నారు

# ప్రజాపాలనలో పారదర్శకతకే పెద్దపీట

**KLR MLC ఎన్నికల్లో యువతదే కీలక పాత్ర**

**కొత్తగా 'చేయూత' పింఛన్లకు దరఖాస్తుల స్వీకరణ**



Balapur(మీడియాటుడే న్యూస్ ) ఆగష్టు 08 తెలంగాణ రాష్ట్రంలో బోనాల సందడి కొనసాగుతున్న వేళ 'చేయూత' పింఛన్ల పండుగ కూడా ప్రారంభమైందని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి, మాజీ లెక్చరర్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (KLR) అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

**కొత్తగా పింఛన్లకు దరఖాస్తులు**

ఒంటరి మహిళలు, వితంతువులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులు, దివ్యాంగులు, డయాలసిస్ బాధితులు కొత్తగా 'చేయూత' పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఖూ= సూచించారు. ఈ నెల 15వ తేదీ నుంచి కొత్త పింఛన్లు అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు.పింఛన్ల మంజూరు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, అర్హులైన లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. 'చేయూత' వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాలను డౌన్‌లోడ్ చేసుకుని పూర్తి చేసి పంచాయతీ కార్యదర్శి, వీుణూ లేదా మున్సిపల్ కమిషనర్లకు సమర్పించాలని సూచించారు.

**MLC ఎన్నికల్లో యువతే కీలకం**

వచ్చే గ్రాడ్యుయేట్ మీుజ ఎన్నికల్లో నిఖార్సైన, నిజాయితీపరుడైన, విద్యావంతుడైన వ్యక్తిని ఎన్నుకోవాలని యువతకు ఖూ= పిలుపునిచ్చారు. వివిధ హోదాల్లో, పలు సంస్థలు, కంపెనీల్లో పనిచేస్తున్న పట్టభద్రులు మీుజ ఎన్నికల కోసం తమ ఓటును నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని కోరారు.భావి భారతాన్ని తీర్చిదిద్దడంలో జెన్ జీ యువత ముందుండాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రజాపాలన పారదర్శకంగా కొనసాగుతున్నట్లే కేంద్రంలోనూ జవాబుదారీతనం, పారదర్శకత మరింత పెరగాలని ఆకాంక్షించారు.

**"సేవకుడే నాయకుడు"**

మంచి నాయకుడిని ఎన్నుకున్నప్పుడే కుటుంబం, సమాజం, రాష్ట్రం, దేశం సమగ్రంగా అభివృద్ధి చెందుతాయని లీడ్ ఇండియా అధినేత ఖూ= అన్నారు. ఉద్యోగాలకే పరిమితం కాకుండా నేటి యువత రాజకీయాల్లోకి వచ్చి ప్రజాసేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఇదిలా ఉండగా, రేపటి బోనాల పండుగకు పలువురిని ఆహ్వానించినట్లు సమాచారం.

# ఏబూసి సాయిలు మృతి ఆర్థిక సాయం

**అందజేసిన సర్పంచ్ -కందిమల్ల గోపాల్ రెడ్డి సర్పంచ్ నిర్నంల**



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,ఆగస్టు 09: రామన్నపేట,ప్రతినిధి**
రామన్నపేట మండలం నీర్నంల గ్రామానికి చెందినఏ బూసి సాయిలు మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి సాయిలు పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ పెరుమాండ్ల నవీన్,మాజీ వార్డ్ మెంబర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు నోముల ప్రవీణ్,నోముల కృష్ణ, ముత్యాల శివకుమార్,దాసరి నరసింహ,నోముల ముఖేష్,చిప్పలపల్లి ముత్తయ్య,చిప్పలపల్లి సురేష్,ఏబూసి చంటి తదితరులు పాల్గొన్నారు.

# పండగ సాయన్న జయంతి ఉత్సవాలు

**కోస్గి మీడియా టుడే ఆగస్టు 08:**



అణగారిన వర్గాల ఆకలి తీర్చిన వీరుడు పండగ సాయన్న అని కోస్గి బిఆర్ఎస్ ముదిరాజ్ నేత శ్రీశైలం అన్నారు. శనివారం పండుగ సాయన్న జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిజాంల నిరంకుశత్వం పై బడుగు బలహీన వర్గాల తరపున ముందుండి పోరాడిన మహా వీరుడు పండుగ సాయన్న అని ఆయన సేవలను కొనియాడారు. ఇలాంటి వీరుడి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కోస్గి ఇంచార్జ్ వెంకట్ నర్సిములు, కోనేరు సాయప్ప,వెంకటేష్, బాలరాజు, నారాయణ ,క్రిష్ణ,పోషప్ప ,చెన్నయ్య వెంకటేష్,ఆనంద్, అంజి, జనార్దన్, శ్రీనివాస్ (సంపల్లి), అమ్మనోళ్ళ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సీపీఆర్ ప్రాణాలకు సంజీవని!

**అత్యవసర వేళల్లో తొలి నిమిషాలే కీలకం**

**కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయంలో ఉద్యోగులకు సీపీఆర్‌పై అవగాహన**

**కొత్తగూడెం, ఆగస్టు 8:**
**వినోద్ మీడియా టుడే**



కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సిహెచ్ వెంకటరమణ ఆధ్వర్యంలో కార్డియాక్ అరెస్ట్‌కు గురైన వ్యక్తి ప్రాణాలను సీపీఆర్ కీలక పాత్ర పోషిస్తుందని సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సీహెచ్. వెంకటరమణ అన్నారు.కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయంలో శనివారం ఉద్యోగులకు సీపీఆర్ (కార్డిపుల్మనరీ రెసుసైటేషన్)పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు అత్యవసర సమయాల్లో బాధితులకు తక్షణ ప్రాథమిక సహాయం అందించే విధానాలను ఉద్యోగులకు వివరించారు.ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ.గుండెపోటు లేదా కార్డియాక్ అరెస్ట్‌కు గురైన వ్యక్తికి సకాలంలో సీపీఆర్ అందించడం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో వైద్య సిబ్బంది వచ్చే వరకు ఆలస్యం చేయకుండా స్పందించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రతి ఉద్యోగి సీపీఆర్‌పై కనీస అవగాహన, శిక్షణ కలిగి ఉండాలని సూచించారు. ఉద్యోగుల ఆరోగ్యం, భద్రతకు సింగరేణి సంస్థ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా పని ప్రదేశాల్లో ప్రమాదాలు లేదా ఇతర అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు తక్షణమే స్పందించే సామర్థ్యం ఉద్యోగుల్లో ఉండాలని అన్నారు.కార్యక్రమంలో భాగంగా కార్డియాక్ అరెస్ట్‌కు గురైన వ్యక్తిని గుర్తించడం, స్పందన మరియు శ్వాసను పరిశీలించడం, అత్యవసర వైద్య సహాయం కోసం సమాచారం అందించడం, ఛాతీపై కంప్రెషన్స్ చేయడం, అవసరమైన సందర్భాల్లో ఏ ఈ డి పరికరాన్ని వినియోగించడం వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. అనంతరం ఉద్యోగులతో ప్రాక్టికల్‌గా సీపీఆర్ చేయించి, సరైన విధానాన్ని ఎంఆర్ఎస్ సిబ్బంది వివరించారు.

# ఘనంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు



**జనగామ జిల్లా కొడకండ్ల మీడియాటుడే ఆగస్టు 8:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలు, అమెరికాలో ప్రఖ్యాత గుండె వైద్య నిపుణురాలు డాక్టర్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలను శనివారం రోజు కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కొడకండ్ల మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి, అనంతరం నిరుపేదలకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ.. నిరుపేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా డాక్టర్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతులు నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. సొంత నిధులతో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు అండగా నిలుస్తున్న సేవాతత్పరులుగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతులు ఈ నియోజకవర్గానికి చెందిన వారు కావడం ప్రజల అదృష్టమని సురేష్ నాయక్ అన్నారు. వారి ఆధ్వర్యంలో సేవా, సామాజిక కార్యక్రమాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం, నిరుపేద విద్యార్థుల విద్యాభ్యున్నతికి చేయూత అందించడం అభినందనీయమని తెలిపారు. పేదల పక్షపాతిగా నిలుస్తున్న ఆదర్శ దంపతులు మరెన్నో వివాహ వార్షికోత్సవాలను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ఆవరణలో ఉద్వాసన కార్యక్రమం



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర సర్కిల్ ఆగస్టు 08**
కీసర సర్కిల్ పరిధిలోని చీర్యాల లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణంలో శనివారం ఉద్వాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ రామలింగం మాట్లాడుతూ ఇంట్లో పూజించే దేవుడు పటాలు రోడ్లమీద, చెట్ల ప్రక్కన, చెరువులలో, దేవాలయంలో వేయకుండా చీర్యాల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ వద్ద ఏర్పాటుచేసిన కేంద్రం వద్దకి తీసుకురావాలని సూచించారు. దేవుడు ఫోటోలకు పంతులు పూజ చేసిన అనంతరం సర్కిల్ శానిటేషన్ సిబ్బంది ఫ్రేమ్, పేపర్, గ్లాస్ విడివిడిగా విభజించి తీసివేయడం జరుగుతుందని తెలిపారు. కీసర సర్కిల్ పరిధిలోని ప్రజలందరూ ఇటి కార్యక్రమంలో పాల్గొని దేవుడు ఫొటోస్ ను ఎక్కడపడితే అక్కడ వదిలి వేయకుండా చీర్యాల ఆలయం దగ్గరికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ డి ఈ సంతోష్ కుమార్, శానిటేషన్ సూపర్వైజర్ నాను నాయక్, ఎన్ ఎ సి ఇంజనీరింగ్ అశ్విని, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ వారికి బోనమెత్తిన క్షత్రియ విద్యార్థులు



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 8 :**
క్షత్రియ స్కూల్ చేపూర్ నందు ఆషాడ మాసపు బోనాలు ఉత్సవ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా అల్జాపూర్ అర్చన, శ్రీనివాస్, జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించినారు. క్షత్రియ విద్య సంస్థల కోశాధికారి అల్జాపూర్ గంగాధర్, సెక్రటరి అల్జాపూర్ దేవేందర్, డైరక్టర్ అల్జాపూర్ వీరేంద్ర, యశస్విని, అల్జాపూర్ జయంత్, ఐశ్వర్య కుమారి అల్జాపూర్ శ్రీదేవి, ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ డా. విజయలక్ష్మి మాట్లాడుతూ ఆషాడమాసంలో నిర్వహించుకొనే బోనాలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయలకు, ప్రతీక అని అన్నారు. ఆదిశక్తి, పరాశక్తి అయిన మహంకాళి అమ్మవారి అశీస్సులు మనందరిపై ఉండాలని ఆకాక్షించినారు. విద్యార్థుల ప్రత్యేక సంప్రదాయ దుస్తులతో బోన మెత్తిన దృశ్యం మరియు పోతురాజుల విన్యాసాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం కోశాధికారి అల్జాపూర్ గంగాధర్ మాట్లాడుతూ, బోనం అంటే భోజనమని, అమ్మవారికి సమర్పించే నైవేద్యమే బోనమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అమ్మవారిని స్థుతిస్తూ విద్యార్థులు గావించిన నృత్యములు, విశేష ఆకర్షణగా నిలిచినాయి. పోతురాజుల విన్యాసాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర్య వచ్చి 78 సంవత్సరాలు గడిచిన అభివృద్ధికి ఆమడ దూరంలో దళిత వాడలు

**-తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం**



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి ఆగస్టు 8**
:స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు గడిచిన అభివృద్ధికి ఆమడ దూరంలో దళితులు,దళిత వాడలు ఉన్నాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జల్లెల పెంటయ్య, కొండమడుగు నర్సింహ్మాలు ఆవేదన వ్యక్తపరిచారు. శనివారం చౌటుప్పల మండల పరిధిలోని మసీదుగూడెం గ్రామంలో దళిత వాడలను తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సర్వే చేయడం జరిగింది.ఈ సందర్భంగా పెంటయ్య, నర్సింహలు మాట్లాడుతూ గ్రామంలో దళిత కుటుంబాలు 25 ఉంటే కేవలం ఐదుగురికి మాత్రమే స్లాబ్ ఇండ్లు ఉన్నాయని మిగతా వారికి పెంకలు, రేకుల ఇండ్లు ఉండి ఇబ్బందులు పడుతున్నారని వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇంకా ఐదు కుటుంబాలకు సెంటు భూమిలేదని మిగతాకుటుంబాలకు కూడా ఎకరంలోపు భూములు ఉన్నాయని వారందరికీ ప్రభుత్వం ఒక్కొక్కరికి 3 ఎకరాల భూమిని ఇవ్వాలని అన్నారు. దళితవాడలలో మురికి కాలువలు లేక ఇబ్బందులు పడుతున్నారని, ఉన్న మురికి కాలువలు కూడా అస్తవ్యస్తంగా ఉండి దోమల బెడదతో, వాసనతో ఆయా ఇండ్లలోఉ ండలేకపోతున్నారని వివిధ జబ్బులకు గురవుతున్నారని అన్నారు.ఇప్పటికైనా మురికి కాలువల నిర్మాణం చేపట్టాలని సూచించారు.నేటికీ విద్య,వైద్యం,ఉపాధి అందని ద్రాక్ష లాగే మిగిలిందని ప్రభుత్వం దళితులకు, నిరుపేదలకు ఉచిత విద్య,వైద్యం అందించాలని కోరారు.దళితులకు సంబంధించిన సబ్ ప్లాన్ నిధులను, ప్రత్యేక నిధులను కేటాయించి జిల్లా వ్యాప్తంగా అన్ని దళితవాడలను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు,మండల అధ్యక్ష, కార్యదర్శులు యాట బాలరాజు,చింతల సుదర్శన్,జిల్లా కమిటీ సభ్యులు మానే సాలయ్య, మండల కమిటీ సభ్యులు సంజీవ రమేష్ గ్రామ ప్రజలు చెక్క లింగస్వామి, రేణుక,శంకర్, నాగమ్మ,సురేష్, నాగలక్ష్మి,బక్క సురేష్,బాబు, సుజాత,రోనయ్య, యాదమ్మ, మల్లయ్య,అండాలు, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఈ రోజు జరగబోయే గీతన్నల చైతన్య బస్సు యాత్రను జయప్రదం చేయండి

**యాదాద్రి భువనగిరి జిల్లా**
**మీడియా టుడే,ఆగస్టు 09:**



రామన్నపేట,ప్రతినిధిఆగస్టు 09 న రామన్నపేట మండల కేంద్రానికి వస్తున్న గీతన్నల బస్సు యాత్ర సందర్భంగా బోగారం గ్రామ కల్లు గీత కార్మికులతో గీతన్నల చైతన్య బస్సు యాత్ర పోస్టర్ అవిష్కరించి, బస్సు యాత్రను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ బస్సు యాత్రలో రాష్ట్ర నాయకత్వం,జిల్లా నాయకత్వం,అంతే కాకుండా వివిధ మండలాల నాయకులు పాల్గొంటున్నారు.కావున మన మండలం నుండి మండల నాయకులు, సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు మరియు గీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమములో జిల్లా సహాయ కార్యదర్శి బావండ్లపల్లి బాలరాజు, మండల అధ్యక్షులు కూనూరు మల్లేశం,జిల్లా కమిటీ సభ్యులు మునికుంట్ల లెనిన్,అంతటి దశరథ,చెరుకు సత్తయ్య, జయమ్మ,చెరుకు నర్సింహా, కూనూరు శంకరయ్య, కూనూరు బక్కులు, కూనూరు రాములు తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగిలో 2 కిలోల ఎండు గంజాయి, 150 గంజాయి చాక్లెట్లు స్వాధీనం

**మెదక్ జిల్లా మీడియా టుడే**
**ఆగస్టు 8**




మెదక్ జిల్లా నార్సింగి మండలం లో గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై మెదక్ జిల్లా ఎక్సైజ్ అధికారులు చేపట్టిన తనిఖీల్లో భారీగా గంజాయి పట్టుబడింది.ప్యూటీ కమిషనర్ చంద్రయ్య ఆదేశాల మేరకు, మెదక్ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఎల్. నరసింహారెడ్డి పర్యవేక్షణలో డీటీఎఫ్ మెదక్ బృందం శుక్రవారం నర్సింగి మండల కేంద్రంలో తనిఖీలు నిర్వహించింది. ఈ సందర్భంగా బీహార్‌కు చెందిన శివకుమార్ సాద అనే వ్యక్తి వద్ద సుమారు రూ.1 లక్ష విలువైన 2 కిలోల ఎండు గంజాయి, 150 గంజాయి చాక్లెట్లు స్వాధీనం చేసుకున్నారు.నిందితుడిపై ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టారు.ఈ దాడుల్లో డీటీఎఫ్ ఇన్‌స్పెక్టర్ జె. గోపాల్, ఎస్ఐ బాలయ్య, కానిస్టేబుళ్లు వహీద్, జీవన్, పుండరీకం, స్రవంతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఐ గోపాల్ మాట్లాడుతూ.. గంజాయి విక్రయించినా, రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై నిరంతరం నిఘా కొనసాగిస్తామని తెలిపారు.

మీడియా టుడే
ఆదివారం, ఆగస్టు 9, 2026

# చిన్నంబావి మండలంలోని మత్తు పదార్థాలపై పోలీసుల నిఘా



చిన్నంబావి మీడియా టుడే న్యూస్ ఆగస్టు 8

చిన్నంబావిమండలంలో గంజాయి, డ్రగ్స్ కో కైన్ వంటి మత్తు పదార్థాల అక్రమరవాణా ,విక్రయాలనుఅరికట్టేందుకు పోలీసులు శనివారం విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఎస్ఐ రామన్‌గౌడ్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా డాగ్ స్క్వాడ్ సిబ్బంది నార్కోటిక్ డాగ్‌తో కలిసి మండలంలోని రహదారి వెంట ఉన్న హోటళ్లు, కిరాణా, మెడికల్ షాపులు, ఆర్ఎంపీ క్లినిక్‌లు, ఫర్టిలైజర్ దుకాణాలు, బేకరీలు ఆసుపత్రులు తదితర ప్రాంతాల్లో సోదాలునిర్వహించారు. అనుమానాస్పద ప్రాంతాలు, దుకాణాలను డాగ్ స్క్వాడ్‌తో తనిఖీ చేసి గంజాయి, డ్రగ్స్, కొకైన్ తదితర మత్తు పదార్థాల రవాణా, నిల్వ, విక్రయాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా నార్కోటిక్ స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ గోపాల్ మాట్లాడుతూ.. మత్తు పదార్థాలకు యువత,విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్ విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చిన్నంబావి మండలంలో అనుమానాస్పద వ్యక్తులు సంచరించినా, మత్తు పదార్థాల విక్రయాలు జరుగుతున్నట్లు తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్లు గోపాల్, ప్రవీణ్, చిన్నంబావి హెడ్ కానిస్టేబుల్ మహేశ్వర్, అశోక్, వాజిద్‌తో పాటు డాగ్ స్క్వాడ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# దేగాంలో దద్దరిల్లిన పండగ సాయన్న జయంతి వేడుకలు

**- ఘనంగా జెండా ఆవిష్కరణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన సర్పంచ్ సీరం సుష్మా రెడ్డి.**

**- పండగ సాయన్న పోరాట స్ఫూర్తిని కొనియాడిన ముదిరాజ్ సంఘం సభ్యులు. గ్రామ ప్రజలు.**



భైంసా ఆగస్టు 08 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:

భైంసా మండలం దేగాం గ్రామంలో పండగ సాయన్న జయంతి వేడుకలు ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జయంతి సందర్భంగా గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి పండగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ సీరం సుష్మా పండగ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పండగ సాయన్నను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ సీరం సుష్మా మాట్లాడుతూ.. పండగ సాయన్న ప్రజల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఆయన ధైర్యం, సాహసం, ప్రజల పట్ల ఉన్న అంకితభావం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పండగ సాయన్న ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని, సమాజ అభివృద్ధికి ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముదిరాజ్ సంఘం సభ్యులు మాట్లాడుతూ.. పండగ సాయన్న చేసిన పోరాటాలను, ఆయన సేవలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని అన్నారు. ఆయన జయంతిని ఘనంగా నిర్వహించడం ద్వారా ఆయన ఆశయాలను భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. యువత పండగ సాయన్న జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. జయంతి వేడుకల్లో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో దేగాం గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన రక్ష స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యులు




మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 8 :

ఆర్మూర్ పట్టణంలో రక్షా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యములో పట్టణంలోని జిరాయత్ నగర్ కాలనీలో రోడ్డు కు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. నర్సరీ నుంచి దాదాపు 150 మొక్కలు తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాస్ ఖాందేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, భావితరాలకు స్వచ్ఛమైన ఆక్సిజన్ అందించేలా కృషి చేయాలనీ, చెట్లు వుంటే వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని అన్నారు. ప్రతీ ఒక్కరు కనీసం రెండు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, ఇది సామాజిక భాద్యతగా స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంధ సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి విద్యా ప్రవీణ్ పవార్, ఉపాధ్యక్షులు జిందం నరహరి, ఎస్ జి. శ్రీకాంత్, కోశాధికారి గొనె శ్రీధర్, కార్యనిర్వహణ కార్యదర్శి డా. బెతు గంగాధర్, ఖాందేష్ సత్యం, తులసి పట్వారి, మీరా శ్రావణ్, గోక శరత్, మక్కలసాయినాథ్, బండారి నరేష్ సంస్థ సభ్యులు దీపక్, ఖోడే శ్రీనివాస్, సాయి, విష్ణు, సురేష్, సంజీవ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కుబీర్‌లో హనుమాన్ మందిర నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్!

**- టెండర్ అప్రూవల్ కాపీని గ్రామ సర్పంచ్, గ్రామస్తులకు అందజేసిన మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి**



కుబీర్ 08 మీడియా టుడే జిల్లా ప్రతినిధి

మండలం కేంద్రంలోని శ్రీ హనుమాన్ మందిరం నిర్మాణానికి సంబంధించిన టెండర్ అప్రూవల్ కాపీని ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి గ్రామ సర్పంచ్, గ్రామస్తులకు అందజేశారు. మందిర నిర్మాణానికి టెండర్ అప్రూవల్ మంజూరు చేయడంలో సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావులకు విఠల్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మందిర నిర్మాణంతో కుబీర్ ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరనుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# క్విట్ ఇండియా స్ఫూర్తితో ఆగస్టు 10న జైల్ భరోను జయప్రదం చేయాలి

**సీఐటీయూ జిల్లా కోశాధికారి కె. నర్సమ్మ**

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె. మల్లేశంలి**



మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 8

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆగస్టు 10న నిర్వహించనున్న జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి కె. నర్సమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె. మల్లేశం పిలుపునిచ్చారు. ఆగస్టు 10న జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శనివారం ఆటో ప్రచార జాత నిర్వహించారు. మెదక్ పట్టణంలోని పోస్టాఫీస్ చౌరస్తా వద్ద లేబర్ అడ్డా నుంచి సీఐటీయూ జిల్లా కోశాధికారి కె. నర్సమ్మ జెండా ఊపి ప్రచార జాతను ప్రారంభించారు. ఈ సందర్భంగా కె. నర్సమ్మ, కె. మల్లేశం మాట్లాడుతూ.. గతంలో ఉన్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడం ద్వారా కార్మికుల హక్కులను, శ్రమను కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా మార్చే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే చర్యలను కేంద్ర ప్రభుత్వం చేపడుతోందని విమర్శించారు విద్యుత్ బిల్లు సవరణను రద్దు చేయాలని, విత్తన చట్ట సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని, ఆహార భద్రత చట్ట సవరణ బిల్లును విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం పోరాటమే మార్గమని పేర్కొన్నారు. ఆగస్టు 10న నిర్వహించనున్న జైల్ భరో కార్యక్రమంలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ నాయకులు జె. సంతోష్, ఎన్‌పీఆర్‌డీ నాయకులు టి. యాదగిరి, వై. దుర్గ, సాయిలు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రాజీనామా బాటలో మున్సిపల్ కౌన్సిలర్లు

**అధికారుల తీరుపై కౌన్సిలర్ల అసంతృప్తి - వార్డుల్లో అభివృద్ధి పనులు నిలిచిపోయాయంటూ ఆవేదన**

**శానిటేషన్, చెత్త సేకరణపై తీవ్ర అసహనం - కౌన్సిలర్లుగా మమ్మల్ని అధికారులు లెక్క చేయడం లేదు**




జగిత్యాల మీడియా టుడే -ఆగస్టు 8

జగిత్యాల పట్టణ బల్దియాకు ఎన్నికలు జరిగి కొత్త పాలకవర్గం కొలువుదీరి ఆరు నెలలు కూడా పూర్తికాకముందే మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్ల మధ్య విభేదాలు తలెత్తినట్లు తెలుస్తోంది. తమ వార్డుల్లో అభివృద్ధి పనులు జరగడం లేదని, అధికారులు తమ మాటలను పట్టించుకోవడం లేదని పలువురు కౌన్సిలర్లు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం .ముఖ్యంగా శానిటేషన్ సిబ్బంది సక్రమంగా వార్డులకు రావడం లేదని, చెత్త సేకరణ వాహనాలు ప్రతిరోజూ రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. వార్డుల ప్రజలకు అవసరమైన పలు మున్సిపల్ సేవలు, ముఖ్యంగా మోటేషన్ పనులు, పేరు లో సవరణలు, టాక్స్ రివిజన్, లకు అధికారుల సహకారం లేకపోవడంతో చేయలేకపోతున్నామని వారు వాపోతున్నట్లు సమాచారం. ఇటీవల కురిసిన వర్షాలతో పలు వార్డుల్లో నీరు నిలిచి, మురుగు కాలువలు చెత్తతో నిండిపోయినప్పటికీ వాటిని శుభ్రం చేసేందుకు సిబ్బందిని పంపాలని పలుమార్లు కోరినా స్పందన అంతంతమాత్రంగానే ఉందని కౌన్సిలర్లు లోలోపల మదనప దుతున్నట్లు తెలుస్తోంది. గతంలోనూ ఇదే అంశంపై కౌన్సిలర్లు తమ అసంతృప్తిని వ్యక్తం చేయగా, మున్సిపల్ చైర్‌పర్సన్ వారితో మాట్లాడి అధికారులు పనులు సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని, తొందరపడి ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని సూచించినట్లు సమాచారం. అయితే పరిస్థితిలో పెద్దగా మార్పు కనిపించడం లేదని కొందరు కౌన్సిలర్లు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

**వివక్షకు గురవుతున్న మైనార్టీ వార్డు కౌన్సిలర్...!**

జగిత్యాల పట్టణంలో కౌన్సిలర్లకు ప్రాధాన్యత లభించడం లేదనేది ఒకవైపు అయితే మరోవైపు మైనార్టీ వార్డులలో కౌన్సిలర్లుగా గెలిచినవారు తీవ్ర వివక్షకు గురవుతున్నామని బాధపడుతున్నారు..ఎన్నికల్లో మాపై పోటీ చేసి ఓడిపోయిన వారికి వార్డుపనులలో అధికారులు ప్రాధాన్యత ఇస్తున్నారని ఓడిన అభ్యర్థులు మాకు అగ్రశ్రేణి నాయకుల అండ ఉందని వార్డులో మామటే చెల్లుబాటు అవుతుందని అంటున్నట్లు తెలుస్తోంది.. ఉదాహరణకు వార్డులలో ఇచ్చిన ఎలక్ట్రిక్ వాహనాల విషయంలో ఓ కౌన్సిలర్ ప్రతిపాదించిన వారికి కాకుండా అతని చేతిలో పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థి ప్రతిపాదించిన వారికి మంజూరైనట్లు విశ్వాసనీయ సమాచారం..

**రాజీనామా చేస్తేనే సమస్యకు పరిష్కారమా?**

"వార్డుల్లో ప్రజలకు మేమేం సమాధానం చెప్పాలి? అధికారులు సహకరించకపోతే కౌన్సిలర్‌గా ఉండి ప్రయోజనం ఏమిటి?" అంటూ కొందరు కౌన్సిలర్లు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లుగా పరిస్థితి ఇలాగే కొనసాగితే కౌన్సిలర్ పదవులకు రాజీనామా చేయడమే మేలనే ఆలోచనలో కొందరు ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే ఈ రాజీనామా అంశం ఎంతవరకు కార్యరూపం దాల్చుతుందో వేచి చూడాల్సి ఉంది. అధికారులు--కౌన్సిలర్ల మధ్య నెలకొన్న ఈ అంతర్గత ఆధిపత్య పోరు చివరకు ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందో జగిత్యాల లో ఆసక్తికరంగా మారింది.

# లూజ్ స్వీట్లపై 'బెస్ట్ బిఫోర్' తేదీ తప్పనిసరిగా అమలు చేయాలి

**ఫస్సై ఆదేశాలను దేశవ్యాప్తంగా కఠినంగా అమలు చేయాలి - సామాజిక కార్యకర్త బాస ప్రకాష్**



జగిత్యాల మీడియా టుడే - ఆగస్ట్ 8

ప్యాకింగ్ చేయని (లూజ్) స్వీట్లపై 'బెస్ట్ బిఫోర్ ' తేదీని తప్పనిసరిగా ప్రదర్శించేలా ఫస్సై ఆదేశాలను దేశవ్యాప్తంగా కఠినంగా అమలు చేయాలని సామాజిక కార్యకర్త బాస ప్రకాష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం జగిత్యాల ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2020 సెప్టెంబర్ 25న ఫస్సై జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, 2020 అక్టోబర్ 1 నుంచి ప్యాకింగ్ చేయని స్వీట్లను విక్రయించే ప్రతి ట్రే లేదా పాత్రపై 'బెస్ట్ బిఫోర్ ' తేదీని స్పష్టంగా ప్రదర్శించడం తప్పనిసరి అని తెలిపారు. అయితే ఆదేశాలు అమల్లోకి వచ్చి సంవత్సరాలు గడిచినా దేశంలోని అనేక ప్రాంతాల్లో స్వీట్ షాపులు ఈ నిబంధనను పాటించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో వినియోగదారులు తాము కొనుగోలు చేస్తున్న స్వీట్లు ఎంతకాలం వరకు వినియోగానికి అనుకూలంగా ఉంటాయో తెలుసుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. ఇది ప్రజారోగ్యానికి, వినియోగదారుల హక్కులకు సంబంధించిన ముఖ్యమైన అంశమని పేర్కొన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఫుడ్ సేఫ్టీ కమిషనర్లకు తాజా సర్క్యులర్ జారీ చేసి, 2020 సెప్టెంబర్ 25న ఫస్సై ఇచ్చిన ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని ఆయన కోరారు. అలాగే లూజ్ స్వీట్లు విక్రయించే దుకాణాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, ప్రతి ట్రే లేదా పాత్రపై 'బెస్ట్ బిఫోర్ ' తేదీ స్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిబంధనలు ఉల్లంఘించే ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లపై ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్ , 2006 ప్రకారం తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలకు 'బెస్ట్ బిఫోర్ ' తేదీ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు దేశవ్యాప్తంగా వినియోగ దారుల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఈ నిబంధన అమలుపై రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి కాలానుగుణంగా నివేదికలు తీసుకునేలా ఫస్సై చర్యలు చేపట్టాలని బాస ప్రకాష్ విజ్ఞప్తి చేశారు.

# నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యం

**రాజన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం**



మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 8

వెల్దుర్తి, మెదక్ జిల్లా: నిరుపేదలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో రాజన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 500 మంది నిరుపేదలకు కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి పరీక్షల అనంతరం దృష్టి లోపాలు ఉన్న వారికి అవసరమైన వైద్య సేవలు అందించడంతో పాటు ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. కంటి ఆపరేషన్ అవసరమున్న పలువురు రోగులను గుర్తించి, వారికి ఉచిత కంటి శస్త్రచికిత్స చేయించేందుకు ఇప్పటికే ఆసుపత్రికి తరలించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. కంటి సమస్యలతో బాధపడుతున్న నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఆపరేషన్ అవసరమున్న రోగులకు కూడా త్వరలో ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. నిరుపేదలకు వైద్య సేవలు అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపడమే రాజన్న ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఉచితంగా కంటి అద్దాలు అందుకున్న లబ్ధిదారులు రాజన్న ఫౌండేషన్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల అధ్యక్షుడు, మెదక్ జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి మహేష్ రెడ్డి, మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడు హనుమన్నగారి నరేందర్ రెడ్డి, రాష్ట్ర ఫిషర్‌మాన్ కార్యదర్శి తలారి మల్లేష్, తాజా మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, మాజీ నరసింహారెడ్డి, సొసైటీ డైరెక్టర్ కృష్ణ గౌడ్, సర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియెట్ విద్యార్థులకు గీతం అవగాహన

## అధ్యాపకుల పర్యవేక్షణలో గణిత, విజ్ఞాన శాస్త్రాల బోధన



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 8 :**
హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత, గణాంక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శనివారం ముత్తంగిలోని ఎంజేపీటీబీసీరాజేసీ , సంగారెడ్డి , అండ్ ఎస్ఓఈ గర్ల్స్ కళాశాలలోని ఇంటర్మీడియెట్ విద్యార్థుల కోసం గణిత, విజ్ఞాన శాస్త్ర అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. జేఈఈ మెయిన్, జేఈఈ అడ్వాన్స్డ్, ఈఏపీసెట్ పరీక్షలకు సమర్థవంతమైన సన్నద్ధత వ్యూహాలను విద్యార్థులకు అందించడంతో పాటు, ఇంజనీరింగ్, గణితం, విజ్ఞాన శాస్త్రంలో ఉన్నత విద్యను అభ్యసించేలా వారిని ప్రోత్సహించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. అధ్యాపక బృందం, విద్యార్థి వాలంటీర్లు కలిసి పరీక్షా సంబంధిత భావనలు, సమయాన్ని ఆదా చేసే గణితంలో సులువైన మార్గాలు (షార్ట్ కట్లు), శాస్త్రీయ సమస్య పరిష్కార పద్ధతులు, వృత్తి మార్గదర్శనంపై ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. నేర్చుకున్న భావనలను మరింత పటిష్టం చేయడానికి ఒక ఆసక్తికరమైన క్విజ్ పోటీని నిర్వహించారు. ఇందులో విజేతలకు గీతం లోగోతో కూడిన వాటర్ బాటిళ్లు, పెన్నులను బహుమతిగా అందజేశారు. పోటీ పరీక్షల కోసం తమ ఆత్మవిశ్వాసాన్ని, సమస్య పరిష్కార సామర్థ్యాలను పెంచిన ఆచరణాత్మక చిట్కాలను, సులువైన పద్ధతులను విద్యార్థులు ఎంతగానో ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. అధ్యాపక సమన్వయకర్తలు డాక్టర్ పి.నరసింహస్వామి, డాక్టర్ శివారెడ్డి శేరి, డాక్టర్ పి.జితేంద్ర సేనాపతి, డాక్టర్ ఎస్.చక్రవర్తిల పర్యవేక్షణలో, విద్యార్థులు త్రిషల్ సాయి వల్లేపల్లి, చింతలకుంట నితిన్ కుమార్, సుభాంగి పాండా, అనుష్క ప్రజాపతి, పిర్లమర్ల లక్ష్మీ వజ్ర, తలమంచి మనోజ్ కుమార్ ఈ ఔట్ రీచ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఫేక్ ఫైర్ ఎన్ఓసీలు సమర్పించిన ఇంటర్ కాలేజీల అనుమతులు రద్దు చేయాలి

**విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న**

**కాలేజీ యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు పెట్టాలి**

**బీఆర్ఎస్ మల్లంపల్లి మండల యూత్ అధ్యక్షుడు**

**మొర్రి రాజు యాదవ్ డిమాండ్**

**మల్లంపల్లి, ఆగస్టు 08 (మీడియా టుడే):**
రాష్ట్ర విద్యాశాఖలో ఫేక్ ఫైర్ ఎన్ఓసీల వ్యవహారం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని, నకిలీ ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్లతో ఇంటర్మీడియట్ కాలేజీల రెన్యువల్ అనుమతులు పొందేందుకు ప్రయత్నించిన కాలేజీలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ మల్లంపల్లి మండల యూత్ అధ్యక్షుడు మొర్రి రాజు యాదవ్ డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి స్వయంగా పర్యవేక్షిస్తున్న విద్యాశాఖలోనే ఇలాంటి నకిలీ ఎన్ఓసీల వ్యవహారం వెలుగులోకి రావడం దురదృష్టకరమన్నారు. హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథన్ సంతకాలను ఫోర్జరీ చేసి ఫేక్ ఫైర్ ఎన్ఓసీలు తయారు చేసి ఇంటర్ బోర్డుకు సమర్పించడం అత్యంత తీవ్రమైన నేరమని పేర్కొన్నారు. కేవలం ఒక అధికారి సంతకమే కాకుండా మరికొందరు ఉన్నతాధికారుల సంతకాలను సైతం ఫోర్జరీ చేసినట్లు ఆరోపణలు రావడం ప్రభుత్వ యంత్రాంగం పనితీరుపై అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు.ఇంటర్మీడియట్ ప్రైవేట్ జూనియర్ కాలేజీల రెన్యువల్ అనుమతుల కోసం లితెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ (ు+దీ×జు)లికు సమర్పించిన ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్లను పరిశీలించిన సందర్భంగా 40 నుంచి 50 వరకు నకిలీ ఎన్ఓసీ పత్రాలు గుర్తించినట్లు హైడ్రా వెల్లడించిన నేపథ్యంలో ప్రభుత్వం దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని రాజు యాదవ్ కోరారు.భద్రతా ప్రమాణాలు పాటించని భవనాల్లో విద్యార్థులను చదివిస్తూ వారి ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టడం ఎంతమాత్రం సమర్థనీయం కాదన్నారు. విద్యార్థుల భద్రత విషయంలో ప్రభుత్వం ఏమాత్రం రాజీ పడకూడదని, ఫేక్ ఎన్ఓసీలు సమర్పించినట్లు తేలిన ప్రతి కాలేజీ అనుమతులను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

**అధికారుల పాత్రపైనా సమగ్ర విచారణ జరపాలి**

నకిలీ ధ్రువపత్రాల వ్యవహారంలో కాలేజీ యాజమాన్యాలతో పాటు వారికి సహకరించిన అధికారులు ఎవరైనా ఉంటే వారిపై కూడా సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించేలా నకిలీ పత్రాలు సమర్పించి కాలేజీల నిర్వహణకు ప్రయత్నించిన యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, బాధ్యులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి పర్యవేక్షణలో ఉన్న శాఖలోనే ఇలాంటి వ్యవహారాలు చోటుచేసుకుంటే, ఇతర శాఖల్లో పరిస్థితి ఎలా ఉందో ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యాశాఖపై పూర్తి స్థాయిలో నియంత్రణ, పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఇలాంటి ఫేక్ ఎన్ఓసీ బాగోతాలకు అవకాశం ఏర్పడుతోందని విమర్శించారు.విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని నకిలీ ఎన్ఓసీలు సమర్పించిన కాలేజీల అనుమతులను రద్దు చేసి, యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని మొర్రి రాజు యాదవ్ స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే బీఆర్ఎస్ పార్టీ, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేయాలనే చిత్తశుద్ధి ముఖ్యమంత్రి గారికి ఉంటే, ప్రభుత్వాన్ని మోసం చేసి అక్రమ మార్గాల్లో కాలేజీలను నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్న యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



## తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుల వేదిక ఆధ్వర్యంలో

# తెలంగాణ బ్రాహ్మణ ఐక్యవేదిక ఆవిర్భావం




**వీడియో టుడే యాదాద్రి భువనగిరి ఆగస్టు 8**
:తెలంగాణ బ్రాహ్మణ అస్తిత్వ భూమికగా ఏర్పడిన తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుల వేదిక తమ పోరాటాన్ని కొనసాగిస్తూనే తెలంగాణ సమాజానికి విస్తృత సేవలు అందించాలి అనే ఆకాంక్షతో భారతదేశ చరిత్రలోనే ప్రప్రదమంగా ఒకరకంగా చెప్పాలంటే ప్రపంచ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా 1000 మంది సేవకులతో ఒక మెగా జంబో కమిటీని ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. తెలంగాణ బ్రాహ్మణ ఐక్యవేదిక 8 విభాగాలతో ప్రతి విభాగానికి 125 మంది నాయకులతో చాలా పటిష్టంగా ఏర్పడబోతుంది అని.తెలంగాణ బ్రాహ్మణ ఆధ్యాత్మిక వేదిక, తెలంగాణ బ్రాహ్మణ మేధో మండలి,తెలంగాణ బ్రాహ్మణ మహిళా సాధికారిక వేదిక, తెలంగాణ బ్రాహ్మణ యువ చైతన్య వేదిక,తెలంగాణ బ్రాహ్మణ రాజకీయ వేదిక,తెలంగాణ బ్రాహ్మణ ఎన్నారై సెల్, తెలంగాణ బ్రాహ్మణ సోషల్ మీడియా వారియర్స్ అని వీటన్నిటిని సమన్వయం చేసే వేదికగా తెలంగాణ బ్రాహ్మణఉద్యమకారుల వేదిక ఉంటుంది అని ఎనిమిది విభాగాలు తెలంగాణ బ్రాహ్మణ ఐక్యవేదికకి పునాదులుగా ఉంటాయి అని తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుల వేదిక నాయకులు ప్రకటించారు.తెలంగాణ బ్రాహ్మణ ఐక్యవేదిక ఒకరి క్రింద ఒకరు పని చేసే వ్యవస్థగా కాకుండా తెలంగాణ బ్రాహ్మణులు సబండ వర్గాలతో సమైక్యమై పనిచేసే వ్యవస్థగా ఉంటుందని అందుకని తెలంగాణ బ్రాహ్మణ ఐక్యవేదికకి బి ఫ్రెండ్స్ అని క్యాప్షన్ పెట్టుకున్నాము అని. దాని అబ్రివేషన్ గా ఉంటుంది అని తెలియజేశారు.తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుల వేదిక మరియు తెలంగాణ బ్రాహ్మణ ఐక్యవేదిక నాయకులందరూ తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ వ్యవహారం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్కి చైర్మన్గా ఉండే వ్యక్తి న్యూట్రల్ గా ఉండాల్సింది పోయి బోస్ అనే ఒక ప్రైవేట్ ఆర్గనైజేషన్ కి చీఫ్ కోఆర్డినేటర్ గా ఉంటూ సంక్షేమ పరిషత్ ఆఫీసులో ప్రైవేటు ప్రెస్మీట్లో పెట్టడం అధికార దుర్వినియోగమని దీనిపైన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ వైస్ చైర్మన్ కి ఏమాత్రం కూడా గౌరవం ఇయ్యకుండా ప్రైవేటు వ్యక్తులతో ప్రెస్ మీట్ పెట్టడం అనేది చాలా దుర్మార్గ చర్యగా అభివర్ణించారు. బాస్ అనే ఫ్యూడలిస్టు పోకడతో తెలంగాణ సమాజానికి దూరం చేస్తున్న వారే అయోధ్య రామాలయం విషయంలో ఎలాంటి పరిపక్వత లేకుండా ప్రెస్ మీట్ పెట్టి హిందూ సమాజానికి కూడాబ్రాహ్మణులను దూరం చేసే ప్రయత్నం చేస్తున్నారు ఇది ఏమాత్రం తెలంగాణ భూమి పుత్రుడు ఊరుకోరని సనాతన ధర్మం పట్ల అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల పట్ల ఒక్క అడుగు కూడా వెనకకు వేయమని నేటి నుండి సబండ వర్గాలతో సమైక్యమై తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచంలో నెంబర్ వన్ ఉంచడమే తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుల వేదిక మరియు తెలంగాణ బ్రాహ్మణ ఐక్యవేదిక ఉమ్మడి లక్ష్యమని ప్రకటించారు.తెలంగాణ సంక్షేమ పరిషత్ బాధ్యులను ప్రకటించి మూడు నెలలు అవుతున్నా కూడా విదేశీ విద్య చదువుకోడానికి వెళ్లిన విద్యార్థులకు సరైన న్యాయం జరగడం లేదు అని వెంటనే వారిని ప్రభుత్వం పెద్ద మనసుతో ఆదుకోవాలని కోరుకున్నారు. అలాగే పేద బ్రాహ్మణులకు ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అలాగే హెల్త్ కార్డు విషయంలో మిగతా ప్రభుత్వ సంక్షేమ ఫలాల విషయంలో ప్రాతినిధ్యం ఇవ్వాలని ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా కోరారు.ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చితంగా తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారులకు సరైనప్రాతినిధ్యమిచ్చి తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్త్ నియామకాలు కేవలం తెలంగాణ భూమి మిత్రులతోనే తప్పకుండా జరగాలని దీనితోపాటు మిగతా నామినేటెడ్ పోస్టులలో వారికి సముచిత స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారో.ఈ కార్యక్రమంలో డాక్టర్ యజ్ఞం పవన్ కుమార్ శర్మ పోచంపల్లి రమణారావు అక్కినేపల్లి వేణుగోపాలరావు గంప రామారావు ఊర ప్రసాదరావు గూడ రాజేశ్వరరావు చకిలం నరసింహా రావు శ్రీధర్ రావు నరసాపురం రవి కిరణ్ వింజమూరు మనోహర్రావు గూడ జయరాం చెన్నూరి లక్ష్మీ నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ హక్కుల కోసం పోరాటం కోసం

# ఆగస్ట్ 9 న ఆదివాసీ దినోత్సవం జరుపుదాం

**-పోటు రంగారావు, రాష్ట్ర కార్యదర్శి, సిపిఐ ఎంఎల్, మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ.**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
సమాజంలో అత్యంత ముఖ్యమైన, వెనుకబడి ఉన్న జాతి ఆదివాసీలు. అడివిలో అడవి అయి, ప్రకృతిలో మమేకమై జీవిస్తున్న వారు. ఆంగ్లేయులు కాలం నుంచి వారి హక్కులపై, జీవనంపై దాడి జరుగుతుంది. వారి భూములు గుంజుకొని, వారి వనరులను దోచుకొని, వారి జీవితాన్ని విధ్వంసం చేస్తున్నారు. వలస పాలన అనంతరం సైతం. ఈ విధ్వంసం ఎక్కువ అయ్యింది. వారిని అడవుల నుంచి తరిమి వేస్తున్నారు. వారి సంస్కృతినీ విధ్వంసం చేస్తున్నారు.ఆగస్ట్ 9వ తేదీన అంతర్జాతీయంగా ఆదివాసీ దినోత్సవం జరపండి అని ఐక్య రాజ్య సమితి పిలుపు నిచ్చింది. ఆదివాసీ దినోత్సవం అంటే జాతర జరపడం కాదు. హక్కుల కోసం నినదించడం. పోరాటానికి ప్రతిన బూనడం. పాలకులు వారి హక్కులకు పూచీ పడటం.ఆగస్ట్ 9న ఈ క్రింది డిమాండ్స్, నినాదాలతో ఆదివాసీ దినోత్సవం జరపాలని సిపిఐ (ఎంల్ ) మాస్ లైన్ పిలుపు నిస్తుంది. 1) పోడు భూములకు సంబంధించి అన్నింటికీ పట్టాలు ఇవ్వాలి. వ్యవసాయానికి సంబంధించిన అన్నీ పథకాలు వారికి వర్తింప చేయాలి. 2) పీసా చట్టాన్ని అమలు చేయాలి. రాజ్యాంగంలోని షెడ్యూల్ 5ని అమలు చేయాలి. 3) ఆదివాసీ ఉద్యోగాలు వారికే అందేలా చూడాలి.ఆదివాసీ ప్రాంతాలను స్వయం పాలిత ప్రాంతంగా ప్రకటించాలి. 4)5) జల్, జమీన్, జంగిల్పై వారికి హక్కులు కల్పించాలి. 6) పోడు సాగుదారులపై కేసులు ఎత్తి వేయాలి. 7) అడవి ప్రాంతాలలో ఫారెస్ట్ అధికారుల దాడులు, దౌర్జన్యాలు ఆపాలి. 8) ఫారెస్టు బొందల గడ్డలుగా మారుస్తున్న ఓపెన్ కాస్టను రద్దు చేయాలి. 9) ఫారెస్టుని కార్పొరేట్ శక్తులకు, స్మగ్లర్లకు అప్పగిస్తున్న ప్రభుత్వ విధానాలు మానుకోవాలి. 10) ఆదివాసీల, ప్రజల ఐక్యత వర్ధిల్లాలిపై డిమాండ్స్ వివిధ ప్రాంతాలలో సదస్సులు, ప్రదర్శనలు జరపాలని కోరుతున్నాము.



# క్విట్ ఇండియా స్ఫూర్తితో ఆగస్టు 10న జైల్ బరో కోదాడ కు వేలాదిగా కదలిరండి

## ప్రచార జాత ప్రారంభ సభలో ములకలపల్లి రాములు




**కోదాడ , ఆగస్టు 08 (మీడియా టుడే)-:**
ఆగస్టు 10వ తేదీన దేశవ్యాప్త పిలుపు లో భాగంగా కోదాడ పట్టణంలో జరిగే జైలు భరో కార్యక్రమానికి వేలాదిగా కదలి రావాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు ఆయన శనివారం కోదాడ పట్టణంలోని భగత్ సింగ్ సెంటర్లో జైల్ బరో కార్యక్రమప్రచార జాతాను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ 1942 ఆగస్టు 8 వ తేదీన క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభమైందని ఆగస్టు 8 చారిత్రాత్మకమైన రోజు అని ఆయన గుర్తు చేశారు క్విట్ ఇండియా స్ఫూర్తితో ఆగస్టు 10న కోదాడ పట్టణంలో వేలాది మంది కదిలి రావాలని ఆయన పిలుపునిచ్చారు కేంద్రంలో అధికారులకు వచ్చిన మోడీ సర్కార్ కార్మిక కర్షక వ్యవసాయ కార్మికుల హక్కులను కాలరాస్తూ భారత వ్యవసాయ రంగాన్ని బహుళ జాతి కంపెనీలకు దారా దత్తశీ చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు విదేశీ బహుళ జాతి కంపెనీలతో స్వేచ్ఛ వాణిజ్యం పేరుతో ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకొని భారత వ్యవసాయ రంగాన్ని దివాల తీస్తున్నాడని ఆయన అన్నారు యూపీఏ వన్ ప్రభుత్వంలో పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి చట్టాన్ని రద్దుచేసి ప్రజా వ్యతిరేకమైన విబిజి రాంజీ పథకాన్ని తెచ్చి పేద వ్యవసాయ కార్మిక కంట్లో మట్టి కొట్టాడని ఆయన విమర్శించారు కేంద్ర ప్రభుత్వం వెంటనే విబిజి రాంజీ పథకాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం ఇటీవల తెచ్చిన విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని విత్తన చట్టాన్ని రద్దు చేసి భారత వ్యవసాయ రంగాన్ని కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు ఈ యొక్క కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మేదరమట్ల వెంకటేశ్వరరావు సిఐటియు జిల్లా అధ్యక్షులు కోటగిరి వెంకటనారాయణ రైతు సంఘం నాయకులు బుర్రి శ్రీరాములు రైతు సంఘం సంఘం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ సైదా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ రాధాకృష్ణ సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య నరసాని వెంకటేశ్వర్లు ఆరే రామకృష్ణారెడ్డి కలకోవ సర్పంచ్ మండవ వెంకటాద్రి రైతు సంఘం నాయకులు నాగటి రాములు రామారావు, వీరయ్య వెంకటేశ్వర్లు నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు

# శాతవాహన అన్ని పిజి రెండవ సెమిస్టర్ పరీక్షల తేదీల విడుదల

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
**మీడియా టుడే , ఆగస్టు 08 :**
కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలోని పిజి రెండవ సెమిస్టర్ (రెగ్యులర్, బ్యాక్ లాగ్)ఎం ఏ, ఎం కాం, ఎం ఎస్సి, ఎం బి ఏ, ఎం సి ఎ, థియరీ పరీక్షల టైమ్ టేబుల్ను పరీక్షల నియంత్రణ విభాగం విడుదల చేసింది. పరీక్షలు ఆగస్టు 12 , 2026 నుండి ప్రారంభమై ఆగస్టు 27 , 2026 తో ముగియనున్నాయి.పరీక్షలు మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు జరుగుతాయి. మరిన్ని వివరాలకు విద్యార్థులు ఆయా కళాశాలలో గాని లేదా విశ్వవిద్యాలయ వెబ్సైట్ ని సందర్శించాలని పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ డి సురేష్ కుమార్ తెలిపారు.



## నలంద పాఠశాలలో బోనాల పండుగ సంబరాలు

**-ముఖ్య అతిథిగా ఈరవత్రి రాజశేఖర్**



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 8 :**
ఆర్మూర్ పట్టణంలోని నలంద పాఠశాలలో శనివారం బోనాల పండుగ ఘనంగా జరిగాయి ముఖ్యఅతిథిగా ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు పాఠశాల యాజమాన్యం, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. బోనాల పండుగ సందర్భంగా పాఠశాలలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆషాఢ మాసంలో వచ్చే బోనాల పండుగకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. బోనాల పండుగ ప్రాముఖ్యతను చిన్నారులకు వివరించారు. పండుగలను అందరూ కలిసిమెలిసి శాంతియుతంగా నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నలంద ప్రసాద్, సాగర్, ఈ ఆర్ ఫౌండేషన్ సభ్యులు అర్గుల్ సురేష్, రామ్ చందర్, నూకల శేఖర్, కేవీ రమణ, వినోద్, దినేష్, ముఖేష్, కర్తన్ నవీన్, గటడి పవన్, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ వైఫల్యాలు - ప్రజాస్వామ్య వ్యవస్థకు సవాళ్లు

**-డి వై గిరి, సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
ప్రజాస్వామ్యంలో ప్రజా ప్రతినిధి అంటే ప్రజల ఆకాంక్షలకు, హక్కులకు పూచీకత్తుగా నిలవాల్సిన వ్యక్తి. కానీ, బాధ్యతారాహిత్యం, ప్రణాళికా రాహిత్యం, స్వార్థ ప్రయోజనాలు రాజ్యమేలినప్పుడు రాజకీయ వ్యవస్థ తీవ్రమైన సంక్షోభంలో పడుతుంది. ప్రజాసేవను పక్కనబెట్టి, కేవలం సెంటిమెంట్‌ను మాత్రమే నమ్ముకుని గెలవడం, ఆ తర్వాత ఆ గెలుపును తన వ్యక్తిగత ప్రాబల్యంగా చిత్రీకరించుకోవడం పార్టీకి, ప్రజాస్వామ్యానికి మచ్చ తెచ్చే అంశం.

**పార్టీ నిర్మాణం -- సీనియర్ల నిర్లక్ష్యం-?కార్యకర్తల త్యాగాల విస్మరణ**
ఏ పార్టీకైనా క్షేత్రస్థాయిలో పునాది సీనియర్ కార్యకర్తలే. అర్హత, నిబద్ధత ఉన్న నాయకులను పక్కనబెట్టి, స్వశక్తిపై నిలబడలేని వారిని ప్రోత్సహించడం వల్ల పార్టీ యంత్రాంగం దెబ్బతింటుంది.ఒకప్పుడు మండల కేంద్రాల్లో సైతం ప్రజలకు అందుబాటులో ఉన్న పార్టీ కార్యాలయాలు ఇప్పుడు మాయమవడం, క్షేత్రస్థాయిలో పార్టీ పట్టు, ప్రజల కోల్పోవడానికి ప్రత్యక్ష నిదర్శనం.

**ప్రభావితం లేని నాయకత్వం**
గ్రామాల్లో పదిమందిని కూడా ప్రభావితం చేయలేని వారితో రాజకీయం నడపడం వల్ల ప్రజా సమస్యలు పరిష్కారానికి దూరం అవుతాయి. ?ఈ అక్రమాలు, పైరవీల పరిపాలనఅధికారాన్ని ప్రజాసేవకు కాకుండా అసాంఘిక కార్యకలాపాలకు, పైరవీలకు కేంద్రంగా మార్చడం అత్యంత ప్రమాదకరం.

**అసాంఘిక శక్తులకు ప్రోత్సాహం**
ఇసుక, గుట్కా, బెల్లం ఇతర నిషిద్ధ వ్యాపారాలకు తాను రక్షణగా నిలవడం వల్ల నియోజకవర్గ శాంతిభద్రతలను క్షీణింపజేస్తుంది.అధికారుల బదిలీలను స్వప్రయోజనాల కోసం పైరవీలుగా మార్చడం వల్ల ప్రభుత్వ పరిపాలనా వ్యవస్థ దెబ్బతింటుంది.

**భూకబ్జాలు, సెటిల్మెంట్లు**
పదవిని అడ్డం పెట్టుకుని భూకబ్జాలకు, పంచాయితీలకు పాల్పడటం వల్ల సామాన్య ప్రజలు తీవ్ర అన్యాయానికి గురవుతారు. ?పదవుల ఆశతో ప్రచార రాజకీయాలు, సమయానుకూలంగా పార్టీ రంగులు మారుస్తూ, స్వార్థం కోసం ఎవరి కాళ్లైనా పట్టుకోవడానికి సిద్ధపడే వైఖరి నాయకుడి విశ్వసనీయతను శూన్యం చేస్తుంది.

**వ్యాప్తి చెందే అసత్యాలు**
సామాజిక మాధ్యమాలు, వాట్సాప్ గ్రూపుల వేదికగా మంత్రి పదవులని, డిప్యూటీ పదవులని ప్రచారం చేయించుకోవడం ద్వారా ప్రజలను, అనుచరులను భ్రమల్లో ఉంచే ప్రయత్నం జరుగుతోంది.

**నియోజకవర్గంపై ప్రభావం**
నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిని గాలికి వదిలేసి, పదవుల వేటలోనే కాలాన్ని గడపడం వల్ల అభివృద్ధి కుంటుపడి, నియోజకవర్గ పార్టీ, ప్రజల భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుంది.?ఒక నాయకుడు తన వైఫల్యాలను, అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి ఎంతటి ప్రచార ఆర్భాటాలు చేసినా, అంతిమంగా ప్రజాక్షేత్రంలో తీర్పు తప్పదు. బాధ్యతాయుతమైన నాయకత్వం లోపించినప్పుడు ప్రజలే చైతన్యవంతమై సరైన మార్గం, నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది.

## కొమ్మాయిగూడెంలో తల్లిపాల వారోత్సవం, అన్నప్రాసన కార్యక్రమం లో పాల్గొన్న సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే, ఆగస్టు 09:రామన్నపేట,ప్రతినిధి**
రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవం మరియు అన్నప్రాసన కార్యక్రమం లో చిన్నపిల్లల తల్లి తండ్రులతో కలిసి పాల్గొని అన్నప్రాసన చేసి, పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు నాంది పలకడం జరిగింది.ఈ కార్యక్రమం లో గ్రామ అంగన్వాడీ టీచర్లు బోయపల్లి సత్యవతి,మోటే ప్రతిభ భారతి,ఉపసర్పంచ్ తీర్పాల ఐలయ్య,వార్డు సభ్యులు అంబాల అశోక్, వీరమళ్ళ లింగస్వామి, బుర్ర శ్రీశైలం,ప్రాథమిక పాఠశాల అధ్యాపక బృందం,గ్రామ ఆశా వర్కర్లు,గోపగోని సహదేవ, బాలగోని శంకర్,చిన్నపిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# చోరీ ఫోన్లకు చెక్...

**కొనుగోలు.. విక్రయాలు.. రిపేర్లపైనా పోలీస్ లా నిఘా**

**CEIRý IMEI తనిఖీ తప్పనిసరి.. - మొబైల్ రిపేర్డ వ్యాపారులకు పోలీసుల హెచ్చరిక**

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీఎస్**




**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, ఆగస్టు 8.**
చోరీకి గురైన, పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల అక్రమ చలామణికి అడ్డుకట్ట వేసేందుకు సంగారెడ్డి జిల్లా పోలీసులు కఠిన చర్యలకు సిద్ధమవుతున్నారు. చోరీ లేదా పోగొట్టుకున్న ఫోన్లను సరైన ధ్రువీకరణ లేకుండా కొనుగోలు చేయడం, విక్రయించడం, మార్పిడి చేయడం, రిపేర్ చేయడం చట్టరీత్యా నేరమని అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీఎస్ హెచ్చరించారు. జిల్లాలోని మొబైల్ డీలర్లు, రిటైలర్లు, సెకండ్‌హ్యాండ్ మొబైల్ దుకాణాలు, రిపేర్ సెంటర్ల నిర్వాహకులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ప్రతి మొబైల్ ఫోన్ లావాదేవీకి ముందు జజు×= పోర్టల్‌లో ×వీజు× నంబర్‌ను తనిఖీ చేయాలని స్పష్టం చేశారు. చోరీకి గురైన లేదా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను గుర్తించడంతో పాటు వాటిని బ్లాక్ చేసేందుకు జజు×= వ్యవస్థ ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో మొబైల్ వ్యాపారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

**IMEI తనిఖీ లేకుండా లావాదేవీ చేయవద్దని**
సెకండ్‌హ్యాండ్ మొబైల్ ఫోన్‌ను కొనుగోలు చేసే ముందు, విక్రయించే ముందు, మార్పిడి లేదా రిపేర్‌కు స్వీకరించే ముందు జజు×= పోర్టల్‌లో సంబంధిత ఫోన్ ×వీజు× నంబర్‌ను తప్పనిసరిగా పరిశీలించాలి. తమ వద్దకు వచ్చే ప్రతి మొబైల్ ఫోన్‌కు సంబంధించిన IMEI వివరాలను నమోదు చేసి భద్రపరచాలని పోలీసులు సూచించారు. మొబైల్‌ను విక్రయించే వ్యక్తి పూర్తి వివరాలను కూడా నమోదు చేయాలి. పేరు, చిరునామా, మొబైల్ నంబర్‌తో పాటు ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడీ, పాస్‌పోర్ట్ వంటి ఫోటో గుర్తింపు పత్రాన్ని తీసుకోవాలి. అవసరమైన చోట విక్రేత లైవ్ ఫోటోను కూడా భద్రపరచాలని సూచించారు.మొబైల్ ఫోన్ల కొనుగోలు, విక్రయాలు, మార్పిడి, రిపేర్లకు సంబంధించిన అన్ని లావాదేవీలకు ఇన్వాయిస్‌లు, యాజమాన్య ధ్రువీకరణ పత్రాలు, రిజిస్టర్లను భౌతికంగా లేదా డిజిటల్ రూపంలో తప్పనిసరిగా నిర్వహించాలని పోలీసులు స్పష్టం చేశారు. భవిష్యత్తులో పోలీసుల తనిఖీలు, దర్యాప్తు సమయంలో ఈ రికార్డులను అందుబాటులో ఉంచాలని సూచించారు.బ్లాక్ చేసిన లేదా బ్లాక్‌లిస్ట్ అయిన IMEI ఉన్న ఫోన్లు, సరైన యాజమాన్య ధ్రువీకరణ పత్రాలు లేని మొబైల్ ఫోన్లు, చోరీకి గురైనట్లు అనుమానం ఉన్న ఫోన్లతో ఎట్టి పరిస్థితుల్లోనూ లావాదేవీలు చేయరాదని హెచ్చరించారు. అనుమానం వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తమ వద్దకు వచ్చిన మొబైల్ ఫోన్ చోరీకి గురైనదిగా అనుమానం కలిగినా, దాని యాజమాన్యంపై సరైన ఆధారాలు లేకపోయినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా సైబర్ సెల్‌కు సమాచారం అందించాలని అదనపు ఎస్పీ సూచించారు. అనుమానాస్పద ఫోన్లను స్వయంగా విక్రయించడం, మరొకరికి అప్పగించడం లేదా రిపేర్ చేసి తిరిగి చలామణిలోకి తీసుకురావడం చేయరాదన్నారు. చోరీకి గురైన వస్తువులను తెలిసి కొనుగోలు చేయడం లేదా తమ వద్ద ఉంచుకోవడం భారతీయ న్యాయ సంహిత (దీచీూ), 2023లోని సెక్షన్ 317 కింద నేరంగా పరిగణించబడుతుందని పోలీసులు తెలిపారు. సెక్షన్ 317(2) ప్రకారం చోరీ సొత్తును తెలిసీ స్వీకరించడం లేదా తమ వద్ద ఉంచుకోవడం వంటి సందర్భాల్లో మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉందని పేర్కొన్నారు.అదేవిధంగా చోరీకి గురైన కమ్యూనికేషన్ డివైస్‌ను అది చోరీ సొత్తు అని తెలిసి లేదా తెలిసే కారణం ఉన్నప్పటికీ నిజాయితీ లేకుండా స్వీకరించడం లేదా తమ వద్ద ఉంచుకోవడం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్, 2000లోని సెక్షన్ 66దీ కింద నేరమని తెలిపారు. ఈ నేరానికి మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష లేదా రూ.1 లక్ష వరకు జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉందని పోలీసులు హెచ్చరించారు.తనిఖీలు ముమ్మరం చేసి జిల్లాలోని మొబైల్ దుకాణాలు, సెకండ్‌హ్యాండ్ మొబైల్ వ్యాపారాలు, రిపేర్ సెంటర్లపై తనిఖీలు నిర్వహించే సమయంలో నిబంధనల ఉల్లంఘనలు గుర్తిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి హెచ్చరించారు.మొబైల్ వ్యాపారులు పోలీసు శాఖకు సహకరించాలని, చోరీకి గురైన మొబైల్ ఫోన్ల చలామణిని అరికట్టడంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ప్రజలు కూడా సెకండ్‌హ్యాండ్ మొబైల్ కొనుగోలు చేసే సమయంలో ఫోన్‌కు సంబంధించిన యాజమాన్య వివరాలు, బిల్లు,IMEI తదితరాలను పరిశీలించి మాత్రమే కొనుగోలు చేయాలని పోలీసులు సూచించారు.చోరీ ఫోన్ కొని ఇరుక్కోవద్దు.. IMEI చెక్ చేసి భద్రంగా వ్యవహరించండి అని జిల్లా పోలీసులు ప్రజలకు, మొబైల్ వ్యాపారులకు సూచించారు.

## కొలనుపాకలో 'వీరశైవ జంగమ ధూపదీప నైవేద్య అర్చకుల' ఆత్మీయ సమ్మేళనం విజయవంతం

**రాష్ట్ర అడ్హాక్ కమిటీ అధ్యక్షుడిగా రాజేంద్రప్రసాద్ (ములుగు జిల్లా, జేడీ మల్లంపల్లి) ఎంపిక**

**300 మంది అర్చకుల సమక్షంలో భవిష్యత్ కార్యాచరణకు శ్రీకారం - వేతనం, - నైవేద్యం కలిపి రూ. 25,000 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్**



**జేడి మల్లంపల్లి ఆగస్టు 08,(మీడియా టుడే )**
యాదాద్రి భువనగిరి జిల్లా కొలనుపాక గ్రామంలో తెలంగాణ వీరశైవ జంగమ ధూపదీప నైవేద్య అర్చకుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి సుమారు 300 మంది వీరశైవ జంగమ ధూపదీప నైవేద్య అర్చకులు ఈ సమ్మేళనానికి హాజరై, అర్చకుల సమస్యలు, సంక్షేమం మరియు భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.ఈ సంద ర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ద్వారా ధూపదీప నైవేద్య అర్చకులకు అందాల్సిన అన్ని సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని ం ఏకగ్రీవంగా తీర్మానించింది. అర్చకులకు ప్రభుత్వ గుర్తింపు, సామాజిక భద్రత, ఆరోగ్య బీమా, పింఛన్, గౌరవ వేతనం, దేవాలయాల్లో సౌకర్యాలు మరియు ఆర్థిక పరిరక్షణ కల్పించాలని కోరారు. మారుతున్న కాలంలో ప్రభుత్వం నుంచి వస్తున్న రూ. 4,000 ధూపదీప నైవేద్యం, రూ. 6,000 గౌరవ వేతనం ఏమాత్రం సరిపోవడం లేదని, కనీసం ధూపదీప నైవేద్యానికి మరియు అర్చకుని వేతనానికి కలిపి రూ. 25,000 అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం సందర్భంగా తెలంగాణ వీరశైవ జంగమ ధూపదీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్రస్థాయి అడ్హాక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ములుగు జిల్లా, జేడీ మల్లంపల్లి గ్రామానికి చెందిన శివశ్రీ గౌంగళ్ల మఠం రాజేంద్రప్రసాద్ ఎన్నుకోబడగా, ప్రధాన కార్యదర్శిగా సదా నిరంజన్ సిద్ధాంతి, కోశాధికారిగా విభూతి పబ్లింగం, ఉపాధ్యక్షుడిగా సురేష్ శాస్త్రి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఆకావరం శివప్రసాద్, గౌరవ అధ్యక్షులుగా గణపతి బుచ్చిలింగం, చెల్పూర్ శంకరయ్యలను ఎన్నుకోవడం జరిగింది.సమ్మేళనాన్ని విజయవంతం చేసిన వీరశైవ జంగమ అర్చకులకు నూతన రాష్ట్ర అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు. అర్చకుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని, మన హక్కుల సాధనకు ప్రభుత్వంతో పోరాడి సూచనలు అందేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా కొండోజు అశోక్ చారి



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి జులై 08**
హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం తుర్కలపల్లి గ్రామానికి చెందిన కొండోజు అశోక్ చారి బాధ్యతలు స్వీకరించారు. సంస్థ జాతీయ చైర్మన్ నందన్ నరసింహ రావు ఆదేశాల మేరకు అశోక్ చారిని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా నియమించారు.ఈ సందర్భంగా అశోక్ చారికి తుర్కలపల్లి గ్రామస్తులు, పలువురు సామాజిక, రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. మానవ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.రాష్ట్రంలో మానవ హక్కుల ఉల్లంఘనలకు గురవుతున్న బాధితులకు అండగా నిలిచి, వారికి న్యాయం జరిగేలా కృషి చేయడంతో పాటు, ప్రజలకు తమ హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలు, బాలలు, పేదలు, అణగారిన వర్గాలు, నిరుపేదలు ఎదుర్కొంటున్న సమస్యలపై సంస్థ తరపున చట్టపరమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.అశోక్ చారి నాయకత్వంలో హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మరింత బలోపేతం కావాలని, ప్రతి జిల్లాలో సంస్థ కార్యకలాపాలను విస్తరించి ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆకాంక్షించారు. బాధితులకు న్యాయం అందించడం, ప్రజాస్వామ్య విలువలు, మానవ హక్కులు, సామాజిక సమానత్వం కోసం నిరంతరం పనిచేయాలని కోరారు.ఈ సందర్భంగా అశోక్ చారి మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన జాతీయ చైర్మన్ నందన్ నరసింహ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తూ, మానవ హక్కుల పరిరక్షణ, బాధితులకు న్యాయం, ప్రజా సమస్యల పరిష్కారం, చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సంస్థను మరింత విస్తరించి ప్రజలకు సేవలందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## ఘనంగా ఎంపీ సురేష్‌కుమార్ షెట్కర్ జన్మదిన వేడుకలు

**ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ.. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు**



**నారాయణఖేడ్:** జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్‌కుమార్ షెట్కర్ జన్మదిన వేడుకలు నారాయణఖేడ్ పట్టణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు .ముందుగా నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్న నాయకులు అక్కడ చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఎంపీ సురేష్‌కుమార్ షెట్కర్ స్వగృహంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఎంపీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయురారోగ్యాలతో మరిన్ని సంవత్సరాలు ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్‌కుమార్ షెట్కర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, పీసీసీ సభ్యులు శంకరయ్యస్వామి, నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అలాగే పలువురు నాయకులు, కార్యకర్తలు చరవాణి ద్వారా ఎంపీ సురేష్‌కుమార్ షెట్కర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి, నియోజకవర్గ అభివృద్ధికి ఆయన మరింతగా కృషి చేయాలని ఆకాంక్షించారు.

# బాధిత వికలాంగుడికి పోలీసుల భరోసా

## దాతల సహకారంతో ట్రై సైకిల్ అందజేసిన ఎస్ఐ నరేష్




హుజూర్ నగర్, ఆగస్టు 08 మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్:
ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ మానవత్వాన్ని చాటుకున్నారు హుజూర్ నగర్ పోలీసులు. పట్టణంలోని తిలక్‌నగర్ కాలనీకి చెందిన ఇందిరాల పిచ్చయ్యకు దాతల సహకారంతో నూతన ట్రై సైకిల్‌ను అందజేసి భరోసా కల్పించారు. పిచ్చయ్య గత నెలలో తన నివాసం బయట ట్రై సైకిల్‌ను పార్కింగ్ చేయగా, గుర్తుతెలియని వ్యక్తి వాహనంతో ఢీకొట్టడంతో అది తీవ్రంగా దెబ్బతిని వినియోగానికి పనికిరాకుండా పోయింది. దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పిచ్చయ్య పోలీసులను ఆశ్రయించారు.బాధితుడి పరిస్థితిని తెలుసుకున్న పోలీసులు స్పందించి, అతని దైనందిన అవసరాలకు ట్రై సైకిల్ ఎంతగానో అవసరమని గుర్తించారు. దాతల సహకారంతో నూతన ట్రై సైకిల్‌ను సమకూర్చి శనివారం హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ నరేష్ చేతుల మీదుగా పిచ్చయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. దాతల సహకారంతో వికలాంగుడికి ట్రై సైకిల్ అందించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో హుజూర్‌నగర్ టూ టౌన్ ఎస్ఐ హనుమాన్ నాయక్, ఏఎస్ఐ బలరాం రెడ్డి, పోలీస్ సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి, జానీ మియా తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15న పేదలకు 14 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలి

## స్మార్ట్ రేషన్ కార్డులతో సరుకులు అందించాలి: బద్దం కృష్ణారెడ్డి డిమాండ్

అనంతగిరి ఆగస్టు8మీడియాటుడే –:



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు 14 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. ప్రస్తుతం రేషన్ కార్డుపై ఒక్కొక్కరికి ఆరు కిలోల బియ్యం మాత్రమే అందిస్తున్నారని,....పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పేదల ఆదాయాలు గణనీయంగా పెరగడంతో దీంతో నిత్యావసర సరుకుల కొనుగోలుకు పేద కుటుంబాలపై ఆర్థిక భారం పెరుగుతోందని బద్దం కృష్ణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి రేషన్ కార్డుదారుడికి ఆరు కిలోల బియ్యంతో పాటు కందిపప్పు, వంటనూనె, కారం, పసుపుతో సహా మొత్తం 14 రకాల నిత్యావసర సరుకులు ఉచితంగా అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేద కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# షార్ట్ ఫిలిమ్ బృందాన్ని అభినందించిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి



సూర్యాపేట మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: ఆగస్ట్08.
హైదరాబాదులోని ప్రసాద్ ల్యాబ్ లో డైరెక్టర్ లిఖిత్ తిరునగరి రూపొందించిన చీశీ రాశీఅస్త్రవతీ హ్యూమన్ షార్ట్ ఫిలిం ని చూసి ,చిత్ర బృందాన్ని మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నో లాంగర్ హ్యూమన్ అందరి ఆదరణ పొందాలని. దర్శకుడు లిఖిత్ తిరునగరి మంచి సందేశాత్మక చిత్రాలను తీసి సినీ రంగంలో రాణించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా షార్ట్ ఫిలిం బృందం జగదీష్ రెడ్డి కి మెమోంటో అందజేసి, శాలువాతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అనంతగిరి కబడ్డీ అసోసియేషన్‌కు నూతన కార్యవర్గం




అనంతగిరి ఆగస్టు8మీడియాటుడే –:
జిల్లా మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ విస్తరణలో భాగంగా అనంతగిరి మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మట్టపల్లి సతీష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా సిలివేరు శ్రీనివాస్,కోశాధికారిగా మట్టపల్లి సైదులుగౌడ్ ఎన్నికయ్యారు. ఆర్గనైజింగ్ సెక్రటరీగా అయితనబోయిన ధనమూర్తి, ఉపాధ్యక్షులుగా డెక్కెం చంద్రరావు, ఆరె రవి, సహాయ కార్యదర్శిగా ఆరేళ్ల నరసింహ ఎన్నికయ్యారు. క్రీడాకారులను ప్రోత్సహించడం, మండలంలో కబడ్డీ క్రీడ అభివృద్ధికి కృషి చేయడం నూతన కమిటీ లక్ష్యంగా పేర్కొన్నారు. జిల్లా, రాష్ట్ర అసోసియేషన్ ప్రతినిధుల సమక్షంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు.

# ఆగస్టు 10న జైల్ బరో కార్యక్రమంలో వేలాదిగా పాల్గొనండి




సూర్యాపేట మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: ఆగస్ట్ 08.
సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేఎం) జాతీయ కమిటీ పిలుపుమేరకు ఈ నెల 10 వ తారీఖున సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే జైల్ బరో కార్యక్రమంలో వేలాదిగా పాల్గొనాలని ఈరోజు స్థానిక ధర్మ బిక్షం భవన్ లో జరిగిన సమావేశంలో పిలుపు ఇవ్వడం జరిగిందిఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ 1942లో మన దేశ వలస పాలకులకు వ్యతిరేకంగా జరిగిన క్విట్ ఇండియా ఉద్యమం జరిగిన ఆగస్టు 10న క్విట్ కార్పోరేట్ పేరుతో ఎస్ కే యం ఆధ్వర్యంలో రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జాతీయ రహదారిపైనిరసన కార్యక్రమం కొనసాగుచున్నదని ఇందులో కార్మికులు రైతులు పాల్గొని కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను అరించి వేస్తూ వారి జీవితాలను అభద్రతాభావానికి గురిచేసిందన్నారు. అలాగే రైతులు పోరాడి సాధించుకున్న మూడు నల్ల చట్టాలను దొడ్డి దారిన తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నదని, దీన్ని తిప్పి కొట్టాలన్నారు. విద్యుత్ ప్రైవేటీకరణ, విత్తన చట్టం, ఉపాధి హామీ చట్టం రద్దు తదితర రైతు వ్యతిరేక విధానాలను మానుకోవాలని హెచ్చరించారు. ప్రజా వ్యతిరేక, దేశ వ్యతిరేక కార్పొరేట్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సమన్వయంతో, ఐక్యంగా ఉద్యమాలను తీవ్రతరం చేయాలని, ఈ పోరాటాలలో ప్రజలు అన్ని వర్గాలను ఏకం చేసి కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న రైతు కార్మిక వ్యతిరేక విధానాలనపై ఉద్యమించా లన్నారు. ఆగస్టు 10న జరిగే జైల్ బరో కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.అఖిల భారత రైతుకూలి సంఘం రాష్ట్ర కార్యదర్శి మందారి డేవిడ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంబాల శ్రీనివాస్ కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సూర్యనారాయణ ఏఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి పేర్ల నాగయ్య తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి ఏఐకెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వరికుప్పల వెంకన్న ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ తెలంగాణ రైతాంగ సమితి జిల్లా కార్యదర్శి నల్లెడ మాధవ్ సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి గంట నాగయ్య ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబుఏఐకెఎం జిల్లా అధ్యక్షుడు కునుకుంట్ల సైదులు ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి నజీర్ ఏఐకెఎఫ్ పట్టణ కార్యదర్శి భూర వెంకటేశ్వర్లు ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి ఏఐకెఎం రాష్ట్ర నాయకుడు శ్రీకాంత్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# బెంగుళూరులో జరిగిన ఓబీసీ 11వ జాతీయ మహాసభలో మాట్లాడుతున్న డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

## బీసీ లకు జనాభా దామాషా రిజర్వేషన్లు పార్లమెంటులో ప్రవేశ పెట్టాలి

మీడియా టుడే ఆగస్టు 8,నర్సంపేట ప్రతినిధి
కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆగస్టు 7న జరిగిన అఖిల భారత జాతీయ ఓబీసీ 11వ మహా సభకు కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరైన సభలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ కు 2 నిమిషాల సమయం కల్పించారని తెలిపారు. బీసీ మహాసభలో డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ 2023 ఎన్నికల సమయంలో కామారెడ్డి సభలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీనీ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా కులగణన చేపట్టాలని సూచించారు. బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేసేంత వరకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని నిలదీసి బీసీ రిజర్వేషన్లు అమలు చేసేంత వరకు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పై పార్లమెంటులో ఒత్తిడి తేవాలని కాంగ్రెస్ పార్టీనీ డ్యాగల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్న ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.కర్ణాటక రాష్ట్రం లోని బెంగళూరు లో జరిగిన 11వ ఓబీసీ సమావేశంలో నాకూ అవకాశం కల్పించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ కు వరంగల్ జిల్లా తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం విద్యావంతుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సంగని మల్లేశ్వర్, విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాడి మల్లయ్య యాదవ్, అరెగంటి నాగరాజు, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా అధికార ప్రతినిధి మరుపల వీరస్వామి కురుమ, జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, చెన్నారావుపేట మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య, బహుజన నాయకుడు శనిగరపు సుమన్, కంచ కుమారస్వామి కురుమ, చెన్నూరి స్వామి ముదిరాజ్ లతో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10న జైల్ భరో

హుజూర్ నగర్ మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: ఆగస్ట్ 08
స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలి, సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10న జరగదున్న జైలు భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంయుక్తంగా పిలుపునిచ్చింది. శనివారం నాడు హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని సిపిఐ కార్యాలయం అనుమాల లింగయ్య భవన్లో జరిగిన ఎస్కేయం సమావేశంలో ప్రతినిధులు మాట్లాడుతూ...నాడు స్వాతంత్ర సమరంలో 1942లో క్విట్ ఇండియా ఉద్యమ నినాదం బ్రిటీష్ పాలకులను దేశాన్ని వదిలి పోవాలని పోరాడి దేశ స్వాతంత్రాన్ని సాధించినట్లుగా కార్పొరేట్ సంస్థలని భారత వ్యవసాయ రంగం నుండి వైదొలగాలని ఎస్ కే యం ఆధ్వర్యంలో క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10 న జైలు భరో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కంబాల శ్రీనివాస్ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ్ల ధనుంజయ నాయుడు తెలంగాణ రాష్ట్ర కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ ఏఐటియుసి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. వ్యవసాయ రంగంపై కార్పొరేట్ సంస్థల స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం స్వదేశీ విదేశీ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా రైతు కార్మిక ప్రజలకు వ్యతిరేకంగా సూక్ష్మ చిన్న మధ్యతరహా వ్యాపార సంస్థలకు వ్యతిరేకంగా కొనసాగిస్తున్న విధానాల వల్ల దేశంలో పేదరికం అసమానతలు దారుణంగా పెరిగిపోయాయని వ్యవసాయాన్ని ధ్వంసం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు నల్ల చట్టాలను వ్యతిరేకిస్తూ జరిగిన సుదీర్ఘ పోరాటంతో దిగివచ్చిన కేంద్ర ప్రభుత్వం 2021 డిసెంబర్ 9న దేశ రైతాశీగానికి 11 హామీలను రాతపూర్వకంగా ప్రధానమంత్రి మోడీ హామీ ఇచ్చారని, కానీ అందులో ఏ ఒక్కటి అమలు జరగటం లేదని ముఖ్యంగా పండించిన పంటకు స్వామీ నాదన్ కమిటీ సిఫారసు మేరకు సి 2ప్లస్ 50% రైతులకు చెల్లించాల్సి ఉండగా ఆ హామీని తుంగలో తొక్కారని ఈ దేశ సంపదలు పెంచడానికి రెండు ప్రధాన ఉత్పత్తి రంగాల్లో ఆరు గాలం శ్రమిస్తున్న రైతుల, కార్మికుల, వ్యవసాయ కార్మికుల జీవించే హక్కును కాపాడుకోవ దానికి రైతు రక్షణకు వ్యవసాయ అభివృద్ధికి పంటల మద్దతు ధరల గ్యారెంటీకి చట్టం చేయాలని రుణమాఫీ చట్టం చేయాలని పంటల భీమ అమలు చేయాలని లేబర్ కోడ్ లను రద్దు చేయాలని స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 10 న సూర్యాపేటలో జరిగే జైలు భరో కార్యక్రమంలో క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో విజయవంతం చేయడానికి వేల సంఖ్యలో పాల్గొనవలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు. హుజూర్ నగర్ పట్టణ సిపిఐ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు యల్లావుల రమేష్ పదో వార్డు కౌన్సిలర్ చెనగాని సైదులు తెలంగాణ రాష్ట్ర రైతులు సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు జక్కుల రమేష్ ఏఐవైఎఫ్ జిల్లా కమిటీ సభ్యుడు పరికె భరత్ జక్కుల రమణ పాల్గొన్నారు.

# ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్లో ఎస్ కే ట్రేడ్ ఫెయిర్ బట్టర్ ఫ్లై ఎగ్జిబిషన్

## --తక్కువ ధరలో .. అధిక వినోదం.

## -విలేకరుల సమావేశంలో ఎగ్జిబిషన్ నిర్వాహకులు జానకి రామయ్య.

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :
ఖమ్మంలో చిన్నారులను పెద్దలను అన్ని వయస్సు గల వారిని ఆహ్లాద పరిచే విధంగా వినోదాల హరివిల్లు ఓలలాడే విధంగా. ఖమ్మం నగరంలోని పెవిలియన్ గ్రౌండ్లో ఈనెల 7వ తేదీ నుంచి ఈనెల 30 వ తేదీ వరకు ఎగ్జిబిషన్ వినోదాల హరివిల్లు సేవలు అందు బాటులో ఉండబోతు న్నాయని ఎస్ కే ట్రేడ్ ఫెయిర్ బట్టర్ ఫ్లై ఎగ్జిబిషన్ నిర్వాహకులు జానకి రామయ్య అన్నారు.శుక్రవారం సాయంత్రం ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ ప్రాంత ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.వచ్చే వారం నుంచి 14 ఏళ్ల లోపు విద్యార్థులకు ఉచిత ఎంట్రీ పాసును సౌకర్యాన్ని కల్పిస్తున్నామని, ఈ ఉచిత వినోద ప్రవేశ అవకాశాన్ని ఆయా పాఠశాలలకు వెళ్లి ఉచిత ఎగ్జిబిషన్ ఎంట్రీ పాసులను అందజేయ నున్నట్లు ఆయన వివరించారు.. ఇప్పటివరకు ఏ ఎగ్జిబిషన్ నిర్వాహకులు ఇంత తక్కువ ధరలో ఎవరు కూడా వారి సేవలను అందించలేదని, తాము మాత్రం ప్రవేశ రుసుమును కేవలం 50 రూపాయలకే అందించిన ఘనత తమకే దక్కుతుందని ఆయన అన్నారు. తమ ఎగ్జిబిషన్లో అద్భుతమైన నూతనంగా ఏర్పాటుచేసిన రోబోటిక్ బటర్ ఫ్లై పరికరం ఎంతగానో ఆకట్టు కుంటుందని వివరించారు.. అదేవిధంగాజాయింట్ వీల్, బ్రేక్ డాన్స్, డ్రాగన్ ట్రైన్, సలాంబో.. కొలంబస్, తోరా... తోరా... బౌన్సర్, వాటర్ బోట్.. కార్లు.. జంపింగ్, మహారాజా ట్రైన్, గుర్రాల విభాగాలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకుంటాయని, తమ ఎగ్జిబిషన్లో 12 రకాల విభాగాలు ప్రేక్షకులకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయని ఆయన అన్నారు.. ఈ మీడియా సమావేశంలో మరో నిర్వాహకులు నాగేందర్ , శిరీష తదితరులు



# ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి

మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం ఆగస్టు 8
కామారెడ్డి: జిల్లా ౹ా౼ఖ ౹ూ సర్వసభ్య సమావేశంలో పిట్లం మండల అధ్యక్షుడు సి. నారాయణ ఉపాధ్యాయుల సమస్యలను రాష్ట్ర శాఖ, ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. జూలను రద్దు చేసి ౹ూ౹ూ అమలు చేయాలని, 2003 ఙూజ ఉపాధ్యాయులకు ౹ూ౹ూ వర్తింపజేయాలని కోరారు. 50 శాతం ఫిట్‌మెంట్‌తో ౹ా=జ ప్రకటించి, పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.అలాగే +ూ 317 ఉపాధ్యాయులకు సూపర్‌న్యూమరీ పోస్టులు ఏర్పాటు చేసి పాత జిల్లాలకు పంపించాలని, +ూ 11, 12లను సవరించి దీ.జు౦ ఉపాధ్యాయులకు ౹ూ ఎవీలుగా పదోన్నతులు కల్పించాలని కోరారు. ౹ూ౹ూ, ఖ+దీ౦ సిబ్బందికి మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలని, 27 రోజుల సమ్మె కాలానికి వేతనాలు చెల్లించాలని కోరారు.ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకోవాలని, ౼ూ౹ూ విధానాన్ని 5/10/15/20/25 సంవత్సరాలకు సవరించాలని, కామారెడ్డిలో వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరినట్లు నారాయణ తెలిపారు.ఈ సమావేశంలో ౹ా౼ఖ ౹ూ రాష్ట్ర అధ్యక్షుడు పి. దామోదర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బిక్షం గౌడ్, పి. బన్సీలాల్, సంతోష్ రెడ్డి, రవీందర్ జెట్టి, బుజ్జయ్య, తదితరులు పాల్గొన్నారు.






# తలకొండపల్లి ఎస్సై శేఖర్‌కు ఘనంగా జన్మదిన వేడుకలు



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి జులై 08**
సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శేఖర్ జన్మదిన వేడుకలను మండల యువ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తలకొండపల్లి పోలీస్ స్టేషన్‌లో కేక్ కట్ చేసి, ఎస్సై శేఖర్‌ను శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యువ నాయకులు పేరుమండ్ల సురేష్ మాట్లాడుతూ.. ఎస్సై శేఖర్ యువతకు ఆదర్శప్రాయుడని, నిగర్వి, సౌమ్య స్వభావంతో అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తారని కొనియాడారు. ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా ఒదిగి ఉండటం ఆయన నైజమని అన్నారు. ప్రస్తుతం పోలీస్ అధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు పేరుమండ్ల సురేష్, కిరణ్, రమేష్, పంత్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు కుటుంబానికి పరామర్శించిన నవనాథపురం సభ్యులు

**-మోహన్ బాబు చిత్రపటానికి పూలమాల వేసిన జిల్లా అధ్యక్షులు**



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 8 :**
ఆర్మూర్ పట్టణం మామిడిపల్లిలో ఇటీవల జర్నలిస్టు కనుగుంట మోహన్ బాబు మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎడ్ల సంజీవ్, బాలాజీ, నవనాథపురం అధ్యక్షులు సుంకరి గంగామోహన్, గౌరవ అధ్యక్షులు సాత్ పుతే శ్రీనివాస్, శనివారం పరామర్శించారు. అనారోగ్యంతో మృతి చెందిన జర్నలిస్టు మోహన్ బాబు కుటుంబ సభ్యులను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. టీయూడబ్ల్యూజే ద్వారా ప్రభుత్వానికి నివేదిక పంపించి ఆర్థిక సహాయం అందే విధంగా చూస్తామన్నారు. జర్నలిస్టులు వార్త సేకరణతో పాటు తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో నవనాథపురం కార్యదర్శి మ్యాకల దినేష్, జర్నలిస్టులు గోజురు మహిపాల్, వినోద్, వెంకటేశ్వర్ గుప్తా, గటడి అరుణ్, చిరంజీవి, నితీష్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక సాధికారతే లక్ష్యం బ్యాంక్ మేనేజర్ భాష



**మీడియా టుడే అచ్చంపేట (ఆగస్టు 8):**
స్వయం సహాయక సంఘాల సభ్యుల పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ఎస్బిఐ మేనేజర్ భాష అన్నారు. అచ్చంపేట మండలం నడింపల్లి గ్రామంలో పీఎం ఎఫ్ ఎం ఈ పథకం కింద లబ్ధిదారులు సరితకు 2.95 లక్షల రుణంతో ఏర్పాటుచేసిన మసాలా పిండి గిర్ని యూనిట్ను బ్యాంక్ మేనేజర్ భాష ప్రారంభించారు. మహిళలు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సుజాత ఏపిఎం బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కే ఎల్ ఐ కాల్వకు నీటి విడుదల



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 8):**
శ్రీశైలం ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వస్తుండడంతో ప్రాజెక్టు పరిధిలోని ఏల్లూరు, జొన్నాల బొగడ, గుడిపల్లి, రిజర్వాయర్లకు నీటిని ఎత్తిపోస్తున్నారు. అనంతరం రిజర్వాయర్ల ద్వారా కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి సంబంధించిన కాల్వలకు నీటిని విడుదల చేశారు. వారం రోజుల్లో కృష్ణాజిల్లాలో కాలువల ద్వారా పొలాలను తాకే అవకాశం ఉంది. నేటి విడుదల తో కల్వకుర్తి ప్రాంతానికి చెందిన రైతులు తమ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఆగస్టు10న జరిగే జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**-పైళ్ల యాదిరెడ్డి -రైతు సంఘం జిల్లా నాయకులు**



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి ఆగస్టు 8:**
ఆగస్టు 10 న నిర్వహించ తలపెట్టిన "జైల్ భరో" కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని రైతు సంఘం జిల్లా నాయకులు పైళ్ల యాదిరెడ్డి పిలుపునిచ్చారు. ఆయన మోత్కూర్ లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,రైతు, వ్యవసాయ కూలీల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ పాలనలో దేశ రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, కార్మిక,రైతు వ్యవసాయ కార్మికుల హక్కులపై తీవ్రదాడిచేస్తుందని విమర్శించారు. కార్పొరేట్ లాభల కోసమే ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరచి కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ, లేబర్ కోడ్లు తీసుకోచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టివేస్తూ గ్రామీణ పేదల జీవనోపాదిని దెబ్బతీస్తున్న బీజేపీ విధానాలను దేశ ప్రజలు ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కార్మికుల కనీస వేతనాలు అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. రైతుల పంటలకు ప్రభుత్వం కొనుగోలు గ్యారెంటి కల్పించాలని, వ్యవసాయ బోర్లకు మీటర్లు పెట్టడం అంటే వ్యవసాయ రంగాన్ని నీరుకార్చడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేటికీ రుణాలు,ఎరువులు విత్తనాలు వంటి సమస్యలపై రైతులు ఆందోళనలో ఉన్నారని,భారత వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా జరిగే జైల్ భరో కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా కార్మికులు,రైతులు ప్రజలు అధిక సంఖ్యలో కదలి రావాలని పిలుపునిచ్చారు.

# సమాచార భవన్ ఎఫ్డిసి (FDC) కార్యాలయంలో ఘనంగా బోనాల



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 08:**
సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో మాసబ్ ట్యాంక్‌లోని సమాచార భవన్ (ఖీణజ కాంప్లెక్స్) కార్యాలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సమాచార శాఖ ఉద్యోగుల కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో ఉత్సవ ఊరేగింపు, బోనాల సమర్పణ, ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ శ్రీ ముకుంద్ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన ఉత్సవ ఊరేగింపులో డప్పు వాయిద్యాలు, పోతరాజుల విన్యాసాలు, సాంప్రదాయ కళారూపాల ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ సంచాలకులు ఎల్. ఎల్.ఆర్. కిషోర్ బాబు, అదనపు సంచాల కులు డి.ఎస్. జగన్, మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వరరావు, జాయింట్ డైరెక్టర్లు డి. శ్రీనివాస్, కె. వెంకటరమణ, సి.ఐ.ఈ. రాధాకిషన్, డిప్యూటీ డైరెక్టర్లు సి. రాజారెడ్డి, ఆర్.ఐ.ఈ. జయ రామ్మూర్తి, సహాయ సంచాలకులు సత్యనారాయణ రెడ్డి, బిమల్ దేవ్, డిప్యూటీ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ నర్సింహా గౌడ్, అకౌంట్స్ ఆఫీసర్లు పద్మ, టీఎన్‌జీవోస్ అధ్యక్షుడు మారం జగదీశ్వర్, టీజీఓ అధ్యక్షుడు యేలూరి శ్రీనివాసరావు, టీఎన్‌జీవోస్ నాయకులు అనిల్, జితేందర్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఐటీఐ రెండో దశ ప్రవేశాలను సద్వినియోగం చేసుకోవాలి: హరికృష్ణ

**శామీర్‌పేట్ ప్రభుత్వ ఐటీఐలో ఆగస్టు 15 వరకు దరఖాస్తులు**




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మీడియా టుడే(ఆగస్టు 8):**
సాంకేతిక విద్య ద్వారా నైపుణ్యాలు పెంపొందించుకుని మెరుగైన ఉపాధి అవకాశాలు పొందాలనుకునే యువతకు ప్రభుత్వం మరో అవకాశం కల్పిస్తోంది. 2026--27 విద్యా సంవత్సరానికి శామీర్‌పేట్ ప్రభుత్వ ఐటీఐ అండ్ ఏటీసీలోని వివిధ ట్రేడ్లలో రెండో దశ ప్రవేశాలకు ఆగస్టు 15 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు, వెబ్ ఆప్షన్ల నమోదుకు అవకాశం కల్పించినట్లు ప్రిన్సిపాల్ బి. హరికృష్ణ తెలిపారు. ట్రేడ్‌ను బట్టి 10వ లేదా 8వ తరగతి ఉత్తీర్ణులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చని, 2026 ఆగస్టు 1 నాటికి 14 ఏళ్లు నిండిన వారు అర్హులని, గరిష్ట వయోపరిమితి లేదని పేర్కొన్నారు. అభ్యర్థులు iti.telangana.gov.inలో దరఖాస్తు చేసుకుని, తమకు నచ్చిన ఐటీఐలు, ట్రేడ్లకు వెబ్ ఆప్షన్లు నమోదు చేయాలని సూచించారు. మొదటి దశలో దరఖాస్తు చేసిన వారు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని తెలిపారు.

**ఎనిమిది ట్రేడ్లలో ప్రవేశాలు:**
శామీర్‌పేట్ ప్రభుత్వ ఐటీఐ అండ్ ఏటీసీలో ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, సీఎన్‌సీ మెషీన్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్, ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్, వర్చువల్ అనాలిసిస్ అండ్ డిజైనర్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మాన్యుఫ్యాక్చరింగ్, ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ టెక్నీషియన్ ట్రేడ్లలో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థులు ఆధార్, ఎస్ఎస్‌సీ మెమో, స్టడీ, కులం, స్థానికత తదితర అసలు ధ్రువపత్రాలను స్పష్టంగా స్కాన్ చేసి అప్‌లోడ్ చేయాలని సూచించారు. సీట్ల కేటాయింపు మెరిట్, రిజర్వేషన్ నిబంధనలు, వెబ్ ఆప్షన్ల ఆధారంగా జరుగుతుందని, ఎక్కువ వెబ్ ఆప్షన్లు నమోదు చేస్తే సీటు పొందే అవకాశాలు మెరుగుపడతాయని హరికృష్ణ తెలిపారు. మరిన్ని వివరాలకు 9866843920, 9866513784, 9553515596 నంబర్లలో సంప్రదించాలని శామీర్‌పేట్ ప్రభుత్వ ఐటీఐ అండ్ ఏటీసీ ప్రిన్సిపాల్ బి. హరికృష్ణ కోరారు.

# దేశంలో మోడీని ఎవరు ప్రశ్నిస్తే వాళ్ళని దేశ ద్రోహులుగా ముద్రిస్తున్నారు

**మోడీ దేశ సంపదను కార్పొరేట్లకు దారాదత్తం చేస్తున్నారు**

**సిపిఐ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు -ధరలు తగ్గించాలని సీపీఐ పాదయాత్ర**



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు ( ఆగస్టు 08)**
కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు దారాదత్తం చేస్తూ సామాన్య ప్రజలపై భారాలు మోపుతోందని సీపీఐ జోగులాంబ గద్వాల జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు ఆరోపించారు జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలంలో సీపీఐ ఆధ్వర్యంలో ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ పాదయాత్ర నిర్వహించారు. ఇటిక్యాల సర్కిల్ హైవే రోడ్డు నుంచి పొగాకు కంపెనీ మీదుగా జింకలపల్లి వరకు పాదయాత్ర నిర్వహించారు ఈ సందర్భంగా బి. ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ తో పాటు నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి సామాన్య ప్రజల జీవనం భారంగా మారిందన్నారు. వెంటనే ధరలను నియంత్రించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు. దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్లకు అప్పగిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం మానుకోవాలని అన్నారు. రైతులకు పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని, యువతకు ఉద్యోగాలు కల్పించాలని, కార్మికుల హక్కులను పరిరక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధరల పెరుగుదలపై ప్రజలను చైతన్యపరుస్తూ సీపీఐ ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి జి రంగన్న హెచ్చరించారు. ఎవరు ప్రశ్నించినా, పోరాడిన, ఉద్యమించిన అందరినీ ద్రోహులుగా ముద్రించడం సిగ్గుచేటు అని, అలా చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# గుండెపోటుతో కుటుంబ పెద్ద మృతి

**ముగ్గురు ఆడపిల్లల కుటుంబానికి మన ఆపద్బాంధవులు చేయూత**

**50 కేజీల బియ్యం 14 రకాల నిత్యవసర సరుకుల పంపిణీ.**

**"మన దగ్గర ఉన్నదాన్ని పంచుకోవడం దానం మనసుతో పంచుకునే చేయూతే మానవత్వం."**

**నీలం శేఖర్ మన ఆపద్బాంధవులు ఫౌండేషన్ ముఖ్య సభ్యులు**




**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే, ఆగస్టు 09: రామన్నపేట,ప్రతినిధి**
రామన్నపేట మండలంలోని జనంపల్లి గ్రామానికి చెందిన గంగిరెద్దుల కుటుంబానికి చెందిన అవుల రమేష్ గత నెల 20వ తేదీన గుండెపోటుతో మృతి చెందారు. దీంతో కుటుంబం పెద్దదిక్కును కోల్పోయి తీవ్ర ఆర్థిక ఎదుర్కొంటున్న వారి పరిస్థితి గమనించితన భార్య వెంకటమ్మ, ముగ్గురు ఆడపిల్లలతో కలిసి జనంపల్లి గ్రామంలోనే నివాసం ఉంటూ గంగిరెద్దులతో ఊరూరా తిరుగుతూ జీవనం సాగించేవారు. కుటుంబానికి ఇతర ఏలాంటి ఆస్తిపాస్తులు లేకపోవడంతో ప్రస్తుతం రేకుల ఇంట్లోనే నివాసం ఉంటున్నారు. ఈ కుటుంబ పరిస్థితిని గమనించిన జనంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పోషబోయిన మల్లేశం మన ఆపద్బాంధవులు ఫౌండేషన్ ముఖ్య సభ్యులు నీలం శేఖర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందిస్తూ శనివారం రోజు ఆ కుటుంబానికి 50 కేజీల బియ్యం 14 రకాల నిత్యవసర సరుకులు వారి నివాసంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ ముఖ్య సభ్యులు నీలం శేఖర్ పాల్గొని వారు మాట్లాడుతూ,"మన సహాయం ఎంత చిన్నదైనా కావచ్చు కానీ ఆ సహాయం కోసం ఎదురుచూస్తున్న మనిషికి అది ఒక కొత్త జీవితమే. మన చేతి నుంచి వెళ్లే చేయూత ఒక కుటుంబం కళ్లలో కన్నీటిని తుడిచి,వారి జీవితంలో ఆశను నింపగలదు." "కుటుంబ పెద్దను కోల్పోయి ముగ్గురు ఆడపిల్లల బాధ్యతను ఒంటరిగా మోస్తున్న వెంకటమ్మ కుటుంబ పరిస్థితి ఎంతో బాధాకరం. ఇలాంటి ఆపద సమయంలో మానవత వాదులందరూ తమవంతు సహాయం అందించి ఆ కుటుంబానికి అండగా నిలవాలి. ఈ ముగ్గురు ఆడపిల్లల చదువులు మధ్యలో ఆగిపోకుండా వారి విద్యకు అవసరమైన సహకారం అందించేందుకు మన ఆపద్బాంధవులు ఫౌండేషన్ కృషి చేస్తుంది" అని తెలిపారు. మన ఆపద్బాంధవులు ఫౌండేషన్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల పరిధిలో ఇప్పటివరకు దాదాపు 2,000/- (రెండూ వేల)కుటుంబాలకు రూ. 40,00000/- నలభై లక్షల మేర సహాయం అందిస్తూ ముందుకు సాగుతోందని. అలాగే ఫౌండేషన్‌లోని సుమారు 1,000/- వెయ్యి మంది సభ్యుల సహకారంతో వివిధ కారణాలతో కుటుంబ పెద్ద దిక్కు కోల్పోయిన కుటుంబాలకు అండగా నిలుస్తున్నామని, ఇప్పటివరకు 17 కుటుంబాలకు జీవనోపాధి కల్పించేలా సహకారం అందించామని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న కుటుంబాల్లోని విద్యార్థుల చదువులకు భరోసా కల్పించడం ,నిరుపేద కుటుంబాలకు జీవనోపాధి కల్పించడం ,కుటుంబ పెద్దను కోల్పోయిన కుటుంబాలకు మానవతా దృక్పథంతో అండగా నిలవడం తమ ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. "ఈ ముగ్గురు ఆడపిల్లల భవిష్యత్తు కోసం ఫౌండేషన్ సభ్యులు, దాతలు,మానవతావాదుల సహకారంతో నిరంతరం కృషి చేస్తాం. ఆపదలో ఉన్న కుటుంబానికి మనమంతా కలిసి అండగా నిలిస్తే వారి జీవితాల్లో కొత్త ఆశలు నింపగలం" అని నీలం శేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు వేముల సైదులు, బాదే చంద్రశేఖర్, ఈదులకంటి శివకుమార్, సురేష్,రాజు,మృతుని భార్య వెంకటమ్మ, నరేష్ , మధు తదితరులు పాల్గొన్నారు.

## బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ని కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు



**మీడియా టుడే, ఆగస్టు08/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలానికి బీసీ గురుకుల పాఠశాల మంజూరు చేయాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని జూబ్లీహిల్స్ లోని మినిస్టర్ క్వార్టర్లో వారి నివాసంలో కలిసి వినతి పత్రం అందించడం జరిగింది.ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సూచన మేరకు సానుకూలంగా స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ త్వరలోనే బిసి సంక్షేమ శాఖ ద్వారా గురుకుల పాఠశాలను ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి , మండల కాంగ్రెస్ అధ్యక్షులు కందటి అనంతరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు ,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి, బీర్ల ఫౌండేషన్ ఇంచార్జ్ బత్తిని ఉప్పలయ్య గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్ గౌడ్,వివిధ గ్రామాల సర్పంచులు సోలిపురం ఎల్లారెడ్డి,కోసన లక్ష్మీ కిష్టయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ పోతగాని మల్లేశం,సోషల్ మీడియా మండల కన్వీనర్ యెలగందుల మహేష్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిత్తర్ల అనిల్ గౌడ్,మండల కాంగ్రెస్ నాయకులు దొంతర బోయిన భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

## ఉపసర్పంచ్‌పై దాడి.. కఠిన చర్యలు తీసుకోవాలి

### రాష్ట్ర ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు బొట్ల కార్తీక్




**యాచారం, ఆగస్టు8 (మీడియా టుడే):**
మండల పరిధిలోని ధర్మన్నగూడ ఉపసర్పంచ్ గౌర నాగరాజుపై జరిగిన దాడిని తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు బొట్ల కార్తీక్ తీవ్రంగా ఖండించారు. శుక్రవారం యాచారం పోలీస్‌స్టేషన్ ఎదుట ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న నాగరాజును అభివృద్ధి పనులను అడ్డుకోవడంతో పాటు చేన్నయ్య, శ్రీనివాస్, అనిల్ అనే ముగ్గురు వ్యక్తులు భౌతికంగా దాడి చేశారని తెలిపారు.ప్రజాప్రతినిధులపై వరుసగా దాడులు జరగడం ఆందోళన కలిగిస్తోందన్నారు. నెల రోజుల క్రితం తక్కళ్లపల్లి తండా ఉపసర్పంచ్‌పై కూడా దాడి జరిగిందని గుర్తుచేశారు.ప్రజాప్రతినిధులపై దాడులకు పాల్పడే వారిపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలని కోరారు.నాగరాజుపై దాడికి పాల్పడిన వారిపై కఠిన సెక్షన్ల కింద కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. బాధితుడికి న్యాయం జరగకపోతే డీసీపీ, డీజీపీని కలిసి ఫిర్యాదు చేస్తామని కార్తీక్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మట్ట శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు భాస్కర్ నాయక్, గౌరవ అధ్యక్షులు శివ గౌడ్, ఉపాధ్యక్షులు రోహిత్ , మచ్చ అనిల్ కుమార్ ,రాజు, మధుకర్ రెడ్డి వివిధ మండలాల ఫోరం అధ్యక్షులు ,ఉప సర్పంచ్లు పాల్గొన్నారు.తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలంకి భారీగా వరద నేటి ప్రవాహం

**మీడియా టుడే అచ్చంపేట (ఆగస్టు 8):**



శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా వరద ప్రవాహం కొనసాగుతుంది. ఆగస్టు 8 ఉదయం 6 గంటలకు ప్రాజెక్టులోకి రెండు పాయింట్ 2.32 308 క్యూసెక్కుల ఇన్ఫ్లో వస్తుండగా వాస్తవ ఇన్ఫ్లో రెండు పాయింట్ 2,15,782 క్యూసెక్కులుగా నమోదయింది. విద్యుత్ ఉత్పత్తి ద్వారా దిగువకు 66,460 కేసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మొత్తం 215.8 నీరు చేరింది. ఈ రెండు రోజుల్లో స్పిల్ వే ద్వారా నీటిని విడుదల చేయాలని అధికారులు భావిస్తున్నారు.

## స్ప్రింగ్ హాస్పిటల్లో అరుదైన సస్త్ర చికిత్స

### - గైనకాలజిస్ట్ డాక్టర్ సంఘమిత్ర



మణుగూరు ,ఆగస్టు8(మీడియా టుడే): పట్టణంలోని స్ప్రింగ్ హాస్పిటల్ లో ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ సంఘమిత్ర ఆధ్వర్యంలో శనివారం అరుదైన ఆపరేషన్ నిర్వహించి రెండు కేజీల కనితిని తొలగించారు మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని ఆదర్శనగర్ కు చెందిన దేవరపు పద్మ తీవ్రమైన కడుపు నొప్పితో హాస్పిటల్ లో అడ్మిట్ అయినారు పద్మను అన్ని వైద్య పరీక్షలు పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ చేశామని డాక్టర్ సంఘమిత్ర తెలిపారు ప్రముఖ. గైనకాలజిస్ట్ సంఘమిత్ర తో పాటు సీనియర్ భద్రాచలం కు చెందిన ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ సోమయ్య కలిసి అరుదైన ఆపరేషన్ నిర్వహించి రెండు కేజీల కనితి ని తొలగించారు అనంతరం బాధితురాలు పద్మ , భర్త నాగేశ్వరరావులు ఆపరేషన్ నిర్వహించిన డాక్టర్లకు ధన్యవాదాలు తెలిపారు.

# దూడ మూత్రాశయం పగిలి కడుపులోకి 20 లీటర్ల మూత్రం

### అరుదైన శస్త్రచికిత్సతో నరకయాతనకు ఉపశమనం



**కోదాడ, ఆగస్టు 08 (మీడియా టుడే)–:**
లక్ష్మన్నర గేదె, నాలుగు మాసాల దూడ, ఐదు రోజులుగా నిలిచిపోయిన మల మూత్ర విసర్జనలు . రోజురోజుకూ పొట్ట ఉబ్బి నొప్పితో నరకయాతన , మునుపెన్నడు చూడని శస్త్రచికిత్స,పొట్ట తెరిచి చూస్తే మూత్రాశయంపగిలి పొట్టలో పేరుకుపోయిన మూత్రం పంపు సెట్ లా బైటకు ఉబికి వచ్చిన 20లీటర్ల పైన మూత్రం , కృత్రిమ మూత్ర ద్వారం తో కడుపు సాఫీ అయ్యి ఊపిరిపోసుకున్న దూడ, చూపరుల కళ్లల్లో విస్మయంతో కూడిన సంభ్రమాశ్చర్యం, ఊపిరి పీల్చుకున్న యజమాని . వివరాల్లోకి వెళ్తే కోదాడ పట్టణం, లక్ష్మీపురం కాలనీకి చెందిన గేదెల యజమాని ఒక లక్షా ముప్పది వేలు పెట్టి ఒక పాడి గేదెను కొన్నారు. దాని నాలుగు మాసాల దున్న కుర్ర గత ఐదు రోజులుగా మూత్రం , పేడ వేయడం ఆగిపోయి రోజు రోజుకీ పొట్ట ఉబ్బుతూ పాలు తాగలేక నొప్పితో విలవిలలాడుతుంది. స్థానికంగా వైద్యం చేయించినా ఫలితం లేక ప్రాంతీయ పశువైద్యశాలకు తరలించారు . దూడను పరిశీలించిన అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య , లక్షణాల ఆధారంగా దూడ మూత్రాశయం పగిలి మూత్రం పొట్టనిండా పేరుకు పోయిందని పొట్ట తెరిచి చేసే శస్త్ర చికిత్స ఒక్కటే పరిష్కారం అని చెప్పారు.దూడకు ఏమైనా జరిగితే లక్షల విలువైన పాడి గేదె పాడికి దూరమవుతుందని రైతు శస్త్ర చికిత్సకు మొగ్గు చూపడంతో అసిస్టెంట్ డైరెక్టర్ లాపరాటమీ శస్త్ర చికిత్సతో కడుపు తెరవగానే పొట్టలో ఐదు రోజులుగా కడుపులో ఖాళీ లేకుండా పేరుకుపోయిన 20 లీటర్ల పైన మూత్రం మోటారు పంపు మాదిరి బైటకు వచ్చింది.అనంతరం పగిలిపోయిన మూత్రాశయం కుట్లతో సరిచేసి మూత్రనాళం బ్లాక్ కావడంతో కృత్రిమ మూత్రనాళిక ఏర్పాటు చేసి ఇంకా ఏమైనా మూత్రం లీకేజీ అయితే అది కడుపులో నిలవకుండా చిన్న పిల్లలకు పాలు పట్టే పాల పీప ను పొట్ట లోపలినుండి బైటకు ఏర్పాటు చేసి మూత్రం నిల్వ సమస్య లేకుండా ఏర్పాటు చేయడం జరిగింది. లోపల మూత్రం పేరుకుపోవడంతో పొట్ట పేగుల కదలికలు నిలిచిపోయి పేడ వేయలేకపోయిన దూడ పొట్టలోని మూత్రం ఖాళీ కావడంతో పేడ సమస్యను కూడా తొలగించి విజయవంతంగా అరుదైన శస్త్ర చికిత్స ముగించారు. శస్త్ర చికిత్సలో వెటరినరీ అసిస్టెంట్ సర్జన్ డా సిరిపురపు సురేంద్ర సిబ్బంది బడేటి శివ, కంపాటి చంద్రకళ పాల్గొన్నారు

# కీసర సర్కిల్ చంద్రపురి డివిజన్‌లో కాంగ్రెస్‌కు జోష్

### భారీగా పార్టీలో చేరికలు - వజ్రేష్ యాదవ్ సమక్షంలో వివిధ పార్టీల నాయకులు, యువతకు కండువాలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మీడియా టుడే (ఆగస్టు 8):**
మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ చంద్రపురి కాలనీ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీకి జోష్ నెలకొంది. వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, యువకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.చంద్రపురి కాలనీ కమ్యూనిటీ హాల్‌లో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. జవహర్‌నగర్ మాజీ ఎంపీటీసీ పరశు రాం, బీఆర్ఎస్‌వి అధ్యక్షుడు నర్ర మహేష్, యువజన నాయకులు బబ్లూ ముదిరాజ్, రాహుల్ కదంల ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్‌లో చేరారు. ముఖ్య అతిథిగా హాజరైన మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

**ప్రజానుకూల పాలనతో కాంగ్రెస్‌కు ఆదరణ: వజ్రేష్ యాదవ్**

ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ,... రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత విద్యుత్, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తదితర సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందన్నారు. ప్రజానుకూల పాలనను చూసి వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ వైపు వస్తున్నారని పేర్కొన్నారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి సదానంద్, రాష్ట్ర మహిళా కార్యదర్శి అనంతలక్ష్మి, మాజీ కార్పొరేటర్ గొడుగు వేణు ముదిరాజ్, కుతాడి శ్రీకాంత్, కుతాడి సాయికుమార్, జమాల్పూర్ నవీన్



కుమార్, ఏఎంసీ డైరెక్టర్ ఈగ శ్వేత, బల్లి శ్రీనివాస్, కారింగుల రాజు గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్లా వినయ్ కుమార్, గోనె చిట్టిబాబు, రజిత గోపాల్, విజయ్ రాయ్, గండి సునీత, బొబ్బిలి మంజుల, బూడిద వెంకటేష్, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# ఏరికోరి తెచ్చుకుంటే ఎగిరెగిరి తన్నినట్టు ఉంది ఈ ప్రభుత్వ పనితీరు

### చాతకాని అసమర్థ ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం"

### రైతులు నడ్డివిరుస్తున్న కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి"




**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతి మీడియా టుడే ఆగస్టు 8**
జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఆశించిన స్థాయిలో వర్షాలు పడక పంటలుఎండిపోతున్నాయని,ప్రభుత్వం తక్షణమే స్పందించి దేవాదుల ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఉమ్మడి వరంగల్ జిల్లా తాగు,సాగునీటి అవసరాల కోసమే దేవాదుల ప్రాజెక్టును నిర్మించారని గుర్తుచేశారు. నిబంధనల ప్రకారం నెలకు6 టి.ఎం.సి ల నీటిని ఎత్తిపోయాల్సి ఉండగా,9 పంపులు నడవాల్సిన చోట 6 లేదా 7 మాత్రమే నడుపుతున్నారని విమర్శించారు. పదవులు పొందిన పాలకుల నిర్లక్ష్యం వల్లే రైతులకు నీళ్లు అందడం లేదన్నారు.?రామప్ప నుంచి గ్రావిటీ ద్వారా గణపురం రిజర్వాయర్ కు నీటిని తీసుకురావడానికి మా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.18 కోట్లు వెచ్చించి నిర్ణయం తీసుకున్నాం. కానీ ప్రస్తుత ప్రభుత్వం ఆ పనులను పక్కనపడేసింది.నీటిని తెచ్చే మార్గం ఉన్నా కూడాపంటలను ఎండబెట్టడం బాధాకరం గా ఉందన్నారు . వెంటనే గ్రావిటీ కెనాల్ ద్వారా నీటిని విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు.?రైతులకు నీరు అందించడంలో విఫలమైన ప్రభుత్వం, ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని సూచించడం సరికాదని ఎద్దేవా చేశారు.ఏరికోరి తెచ్చుకున్న ప్రభుత్వమే రైతుల పొట్ట కొడుతోందని,రైతుల పక్షాన బిఆర్ఎస్ ఎల్లప్పుడూ పోరాడుతుందని స్పష్టం చేశారు.అదే విధంగా ?అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ వెంటనే పింఛన్లు మంజూరు చేయాలని ప్రభుత్వం ఏర్పడి దాదాపు మూడు సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటికీ పింఛన్ పథకం మాటే ఎత్తడం లేదన్నారు. ఇప్పటికైనా అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఆగస్టు 15 నాటికి పెంచిన పింఛన్లను లబ్ధిదారులందరికీ పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి పట్టణ, గణపురం మండల బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ సాధనకు ఉచిత పోలీస్ కోచింగ్

### ఇబ్రహీంపట్నంలో ఈ నెల 9 నుంచి దరఖాస్తుల స్వీకరణ

### ఎంఆర్ఆర్ ఫౌండేషన్--మల్ రెడ్డి యువశక్తి ఆధ్వర్యంలో శిక్షణ - రాష్ట్ర నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, ఆగస్ట్ 6(మీడియా టుడే):**
రాబోయే పోలీస్ నియామకాలను దృష్టిలో ఉంచుకుని ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఎంఆర్ఆర్ ఫౌండేషన్, మల్ రెడ్డి యువశక్తి ఆధ్వర్యంలో ఉచిత పోలీస్ కోచింగ్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు రాత పరీక్షతో పాటు శారీరక దారుఢ్య పరీక్షలకు అవసరమైన శిక్షణను పూర్తిగా ఉచితంగా అందించనున్నట్లు మల్ రెడ్డి యువశక్తి సారథి రాష్ట్ర నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి తెలిపారు.పోలీస్ ఉన్నతాధికారుల పర్యవేక్షణలో అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీతో ప్రత్యేక తరగతులు నిర్వహించడంతో పాటు, శిక్షణ పొందే అభ్యర్థులకు ఉచిత భోజన సౌకర్యం కూడా కల్పించ నున్నట్లు తెలిపారు.ఈ శిక్షణకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణను ఈ నెల 9వ తేదీన ఇబ్రహీంపట్నం--మంచాల రోడ్డులోని బైపాస్ వద్ద ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై దరఖాస్తుల స్వీకరణను ప్రారంభించనున్నట్లు తెలిపారు.10వ తేదీ నుంచి ఇబ్రహీంపట్నం ప్రజాభవన్‌లో ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు.




అనంతరం నిర్వహించే ఎంపిక పరీక్ష ద్వారా అర్హులను ఎంపిక చేసి ఉచిత శిక్షణ అందించనున్నట్లు పేర్కొన్నారు.ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి కోరారు.దరఖాస్తుతో సమర్పించాల్సిన పత్రాలుపాస్‌పోర్ట్ సైజు ఫొటో ఆధార్ కార్డు ప్రతులుఎస్ఎస్‌సీ, ఇంటర్, డిగ్రీ విద్యార్హతల ధ్రువపత్రాల ప్రతులు

### నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో

# ఫ్లైఓవర్ నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలి

### -అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

.మహబూబ్‌నగర్. (ఆగస్టు08) మీడియా టుడే ప్రతినిధి:- నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బాలానగర్ ఫ్లైఓవర్ నిర్మాణం, సర్వీస్ రోడ్ల నిర్మాణం పనులను, అంబేద్కర్ విగ్రహానికి సంబంధించిన పనులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పనుల పురోగతిని సమీక్షించి,



నిర్మాణ కార్యకలాపాల ప్రస్తుత స్థితిని అంచనా వేశారు. నిర్ణీత నాణ్యతా ప్రమాణాలకు ఎక్కడా రాజీ పడకుండా, కొత్త ఫ్లైఓవర్, సర్వీస్ రోడ్ల నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేసేలా పనులను వేగవంతం చేయాలని ఆయన సంబంధిత అధికారులు, నిర్మాణ సంస్థలను ఆదేశించారు. అలాగే, పనుల నిర్వహణ సమయంలో సంబంధిత శాఖల మధ్య సరైన సమన్వయం ఉండేలా చూడాలని, ఆమోదించబడిన నిర్దేశిత ప్రమాణాలను పాటించాలని మరియు భద్రతా చర్యలను కచ్చితంగా అమలు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. నాణ్యత, భద్రత మరియు సరైన ట్రాఫిక్ నిర్వహణ ఏర్పాట్లతో నిర్ణీత గడువులోగా పనులు పూర్తి కావాలని ఆయన చెప్పారు.

మీడియా టుడే

ఆదివారం, ఆగస్టు 9, 2026

# వరి పంట వేసి రైతులు నష్టపోవద్దు

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**జిల్లాలో వచ్చే ఆరు నెలల పాటు లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశం.**

**రైతులతో మాట - పంట మార్పిడికి బాట తో 10 రోజుల పాటు పంట మార్పిడి పథకం స్పెషల్ డ్రైవ్.**




**సూర్యాపేట మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: ఆగస్ట్08.**

జిల్లాలో వాతావరణం అనుకూలించేలా లేనందున, ఈ ఏడాది వానలు ఆశించిన స్థాయిలో పడకపోవడంతో రైతులు వరి వేసి నష్టపోవద్దని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ రైతులకు విజ్ఞప్తి చేశారు. జూన్, జూలై నెలల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదైందని, రాబోయే సెప్టెంబర్‌లోనూ ఎల్ నినో ప్రభావంతో వానలు తక్కువగానే ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తోందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో రైతులు వరి సాగుకు వెళ్లకుండా ఆరుతడి పంటలు వేసుకోవాలని ఆయన సూచించారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ తో కలిసి ఎల్ నినో ప్రభావంపై అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం, నాగార్జున సాగర్, ఎస్సారెస్పీ, ప్రాజెక్టులలో సమృద్ధిగా నీరు లేనందున నీటి విడుదల పై స్పష్టత లేదన్నారు. జిల్లాలోని 190 పెద్ద చెరువుల్లో చాలా వరకు 25 నుంచి 50 శాతం నీటితోనే ఉన్నాయని, భూగర్భ జలాలు కూడా రీఛార్జ్ కావడం లేదని తెలిపారు. ప్రస్తుతం ఆగస్టు 8వ తేదీకి వచ్చేశామని, ఇప్పుడు వరి నాట్లు వేస్తే అవి కోతకు వచ్చేసరికి నవంబర్, డిసెంబర్ అవుతుందని కలెక్టర్ వివరించారు. అప్పటికి వర్షాలు ఉండవని, ప్రాజెక్టుల్లో నీళ్లు అయిపోతే పంట ఎండిపోయి రైతులు భారీగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. జిల్లాలో ఇంకా 2.35 లక్షల ఎకరాల్లో సాగు ప్రారంభం కావాల్సి ఉందని, ఆ రైతులంతా ఆలోచించుకోవాలని కోరారు. 10 రోజుల పాటు పంట మార్పిడి పథకం స్పెషల్ డ్రైవ్ పంట మార్పిడిపై రైతుల్లో అవగాహన కల్పించేందుకు రైతులతో మాట పంట మార్పిడికి బాట అనే పంట మార్పిడి పథకాన్ని స్పెషల్ డ్రైవ్ గా తీసుకొని ఈ నెల 10 వ తేదీ నుంచి ప్రారంభించ నున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. 10 రోజుల పాటు ప్రతి అధికారి కనీసం 10 మంది రైతులను వ్యక్తిగతంగా కలిసి అవగాహన కల్పిస్తారన్నారు. తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఏఈఓలు, మహిళా సంఘాల ప్రతినిధులు ఇందులో పాల్గొంటారని, గ్రామ స్థాయిలో రైతు వేదికల ద్వారా ప్రత్యామ్నాయ పంటల లాభాలను వివరిస్తారని తెలిపారు. వరికి బదులు కందులు, పెసర్లు, మినుములు, మొక్కజొన్న వేరుశనగ, ఆయిల్ ఫామ్ వంటి ఆరుతడి పంటలు, కూరగాయలు పండించాలని రైతులకు సూచించారు. కరువు వచ్చిన అండగా ఉంటాం తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ రాష్ట్రంలో కరువు పరిస్థితులు కనిపిస్తున్నా ప్రజలెవరూ అధైర్యపడొద్దని, ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్ భరోసా ఇచ్చారు. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రైతులు వరికి బదులు ఆరుతడి పంటలు వేసుకోవాలని, సాగునీటి కష్టాల నుంచి గట్టెక్కేందుకు సాగర్‌లో వరుణ యాగం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ ఈనెల 10వ తేదీన నాగార్జున సాగర్‌లో "వరుణ యాగం" నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. యాదగిరిగుట్ట అర్చకుల ఆధ్వర్యంలో జరిగే ఈ క్రతువులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొంటారని చెప్పారు. రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన 6 కేజీల సన్న బియ్యం ప్రభుత్వం అందిస్తుందని, నిత్యావసర వస్తువుల సరఫరాపై కూడా ప్రభుత్వం ఆలోచన చేస్తోందని వెల్లడించారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల కోసం మెస్ ఛార్జీలను 40 శాతం పెంచామని తెలిపారు. బాలికలకు కాస్మెటిక్ ఛార్జీలను 200 శాతం పెంచి ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలోని తొండ గ్రామంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులు 8 నెలల్లో పూర్తి చేస్తామన్నారు.

# జాతీయ యువజన కాంగ్రెస్ జెండావిష్కరణను జయప్రదం చేయండి

**-యువజన కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులకు అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ విజ్ఞప్తి.**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

జాతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆగస్టు 9వ తేదీ ఉదయం 9:00 గంటలకు సంజీవరెడ్డి భవన్--డీసీసీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు వేజండ్ల సాయి కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ ) అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించనున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల అధ్యక్షులు, నియోజకవర్గ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వేజండ్ల సాయి కుమార్ పిలుపునిచ్చారు. యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యువతలో ప్రజాస్వామ్య విలువలు, సామాజిక బాధ్యత, దేశ సేవా భావాలను మరింతగా పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాలని ఆయన కోరారు.

# ఆనంద్ బుద్ధ విహార్‌లో ఘనంగా వర్షావాస్ కార్యక్రమం

**- ఆషాఢ పౌర్ణమితో ప్రారంభమైన వర్షావాస్. 11వ రోజుకు చేరుకున్న కార్యక్రమం**

**భైంసా ఆగస్టు 08 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**

భైంసా పట్టణంలోని ఆనంద్ బుద్ధ విహార్‌లో ఆషాఢ పౌర్ణిమ సందర్భంగా ప్రారంభమైన వర్షావాస్ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది. మూడు నెలల పాటు నిర్వహించే ఈ కార్యక్రమం అశ్విని పౌర్ణిమ రోజున ముగియనుంది. ఈ సందర్భంగా ఛత్రపతి శంభాజీనగర్ (ఔరంగాబాద్) జిల్లా, కన్నడ తాలూకాకు చెందిన బంతే సాగర్ బోధి భైంసాలోని ఆనంద్ బుద్ధ విహార్‌లో బౌద్ధ ప్రజలకు బుద్ధుని జీవితం, ఆయన బోధనలు, ధర్మ మార్గం గురించి వివరిస్తున్నారు. బుద్ధుని బోధనలు సమాజంలో శాంతి, సమానత్వం, సోదరభావాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని ఆయన వివరించారు. ఆషాఢ పౌర్ణిమ నుంచి ప్రారంభమైన వర్షావాస్ కార్యక్రమం 11వ రోజుకు చేరుకుందని బంతే సాగర్ బోధి తెలిపారు. వర్షావాస్ కాలంలో బౌద్ధ భిక్షువులు ధర్మ బోధనలు, ధ్యానం, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా ప్రజలకు బౌద్ధ ధర్మంపై అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. వర్షావాస్ కార్యక్రమంలో బౌద్ధ ప్రజలు, ధర్మానుయాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని బుద్ధుని బోధనలను తెలుసుకోవాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బంతే సాగర్ బోధి కోరారు.

# హత్యగావించబడిన అడ్వకేట్ ఆర్ ఎంపీ డాక్టర్ బోగిని మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించిన డిజిగ్నెటెడ్ సీనియర్ కౌన్సిల్ మెంబర్ బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ వి.రఘునాథ్



**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 8):**

నాగర్ కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ నియోజకవర్గం పెంట్లవెల్లి గ్రామానికి చెందిన బోగిని మల్లయ్య న్యాయవాది కొల్లాపూర్ బార్ అసోసియేషన్ మెంబర్. తేదీ: 31-07-2026న దారుణంగా హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ విషయమై కొల్లాపూర్ బార్ అసోసియేషన్ సభ్యులు కురుమయ్య, నిరంజన్ నాగర్ కర్నూల్ బార్ అసోసియేషన్ సభ్యులు బోనాసి రాంచందర్, ఇతర న్యాయవాదులు మరియు తెలంగాణ హైకోర్టు డిజిగ్నెటెడ్ సీనియర్ కౌన్సిల్ ఓ మెంబర్ బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ శ్రీ.వి. రఘునాథ్ సంయుక్తంగా బాధితులను కలసి పరామర్శించారు. సంఘటన పూర్వాపరాలను నిజనిర్ధారణ కమిటీ ముందు మల్లయ్య భార్య బోగిని మణెమ్మ సంఘటన పూర్వాపరాలను వివరించారు. నిజనిర్ధారణలో వెలుగులోకి వచ్చిన వాస్తవాల ప్రకారం, మృతుడు మల్లయ్య భార్య మణెమ్మ తన భర్త హత్యకు ముందే అనేక సందర్భాల్లో పోలీస్ స్టేషన్‌కు వెళ్లి సంబంధిత పోలీసు అధికారులను కలిసి, తన భర్తపై దాడి జరిగే ప్రమాదం ఉందని తెలియజేసి సంబంధిత పోలీస్ స్టేషన్ లలో ఫిర్యాదులు చేసినట్లు వెల్లడించారు. అయితే పోలీసులు ఎలాంటి చట్ట పరమైన ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వల్లే తన భర్త హత్య జరిగిందని ఆమె ఆరోపించారు. ఇప్పటికే ఇదే దుండగులు గతంలో తన భర్తపై దాడి చేసి హత్యయత్నానికి పాల్పడగా, ఆ ఘటనకు సంబంధించి ఎఫ్ఐఆర్ కూడా నమోదైందని ఆమె పేర్కొన్నారు. తన భర్త హత్యకు కొద్ది రోజుల ముందే తన భర్త, సహచర న్యాయవాదులతో కలిసి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి, తన భర్త ప్రాణాలకు ముప్పు ఉందని లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ, పోలీసులు తన భర్తకి ఎలాంటి రక్షణ కల్పించలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. 2007లో రిజిస్టర్డ్ సేల్ డీడ్ ద్వారా కొనుగోలు చేసిన భూమిపై కన్నేసిన దుండగులు, భూమి విలువ పెరగడంతో దానిని అక్రమంగా కాజేయాలనే ఉద్దేశంతో ఈ హత్యకు పాల్పడ్డారని ఆమె ఆరోపించారు. స్థానిక రాజకీయ నాయకుల అండదండలతోనే ఈ దారుణం జరిగిందని ఆమె పేర్కొన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న సమయంలో తన భర్తపై దాడి జరిగినప్పుడు అప్పటి అధికార పార్టీ నాయకులు దుండగులకు సహకరించారని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ స్థానిక నాయకులు నిందితుల వైపే నిలిచారని ఆమె ఆరోపించారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి, తన భర్త రాజకీయంగా ఎన్నో సేవలు చేసినప్పటికీ, కాంగ్రెస్ పార్టీకి తన భర్త మద్దతుగా ఉన్నప్పటికీ, చివరికి కాంగ్రెస్ పార్టీ నుండి కూడా కుటుంబానికి ఎలాంటి సహాయం అందలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ నాయకుల అండదండల వల్లే నిందితులు ధైర్యంగా ఈ హత్యకు పాల్పడ్డారని ఆమె అన్నారు. ఇప్పటివరకు ప్రధాన నిందితులను పోలీసులు అరెస్ట్ చేయకపోవడంపై కూడా ఆమె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తెలంగాణ పోలీసుల వద్ద అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, అన్ని వనరులు ఉన్నప్పటికీ నిందితులను పట్టుకోలేకపోవడం వెనుక రాజకీయ ఒత్తిళ్లు, రాజకీయ అండదండలే కారణమని ఆమె ఆరోపిస్తూ, తమ కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని మరియు జిల్లా పోలీసు అధికారులను కోరారు.

# కార్మిక చట్టాల సవరణను వ్యతిరేకించాలి

**రైతాంగ వ్యవసాయ - కూలీ పోరాటాలకు అండగా జైల్ భరో లో పాల్గొనాలి.CITU**

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి నాగరాజు (ఆగస్టు 08)**

కార్మిక చట్టాల సవరణను వ్యతిరేకిస్తూ, రైతాంగ వ్యవసాయ కూలీల అండగా ఆగస్టు 10న జరిగే జైల్ భరో కార్యక్రమంలో ప్రతి కార్మికుడు, రైతులు వ్యవసాయ కూలీలు పాల్గొనాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ పిలుపు నిచ్చారు. వడ్డేపల్లి మండల కేంద్రంలో వివిధ రంగాల కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశాలలో పాల్గొని, కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనియన్ గవర్నమెంట్ 44 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో వేతనాల కోడ్ 2019, పారిశ్రామిక సంబంధాల కోడ్, వృత్తి పరమైన భద్రతా ఆరోగ్యం మరియు పని పరిస్థితుల కోడ్, సామాజిక భద్రతా కోడ్ లను తీసుకువచ్చి సంపదను సృష్టిస్తున్న కార్మిక వర్గాన్ని నిర్వీర్యం చేసే విధానాలకు పాల్పడుతున్నదని విమర్శించారు. సంపదను సృష్టించే వర్గాలకు వాటా ఇవ్వకుండా బడా పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను, సహజ వనరులను దారాదత్తం చేస్తున్నారని విమర్శించారు. విదేశీ వ్యాపారం పేరుతో విదేశీ వస్తువులపై సుంకాలు ఎత్తివేసి, స్వదేశీ రైతాంగాన్ని కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతున్నారని విమర్శించారు. వలసలను నివారించడం కోసం స్థానికంగా ప్రజలకు ఉపాధి కల్పించడం కోసం వామపక్షాలు సుదీర్ఘ పోరాటాల ద్వారా సాధించుకున్న పనికి ఆహార పథకాన్ని ఎత్తివేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా, స్వదేశీ వ్యవసాయాన్ని నిర్వీర్యం చేస్తూ, ఉపాధి కూలీల పొట్ట కొడుతున్న ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఆగస్టు 10న జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జరిగే దేశవ్యాప్త జైల్ భరో కార్యక్రమానికి వడ్డేపల్లి మండల కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ సంజీవ రాజు, హమాలీ సంఘం అధ్యక్షుడు భీముడు, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు సలోమీ మున్సిపల్ కార్మికులు అంజి, రవీందర్, ఓబుక, అంగన్వాడీలు ఫరీదా బేగం సోమేశ్వరీ మణెమ్మ, ఆశా కార్యకర్త హసీనా వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.



# అఖండ సప్తాహ భజన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే




**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి నాగరాజు ( ఆగస్టు 08)**

గద్వాల నియోజకవర్గంలోని మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన శ్రీ ఆదిశిలా క్షేత్రంలోని శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో నిర్వహిస్తున్న అఖండ జ్యోతి సప్తాహ భజన ఏడు రోజుల కార్యక్రమాన్ని గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిట్టెమ్మ, ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు ఎమ్మెల్యేను శాలువా, పూలదండతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆలయ ఆవరణలో ఎమ్మెల్యే మొక్క నాటి, అన్నప్రసాదాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు .సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండాలనీ అన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో అఖండ జ్యోతి సప్తాహ భజన కార్యక్రమాన్ని ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ భజన కార్యక్రమం ద్వారా సకాలంలో వర్షాలు కురిసి, అతివృష్టి, అనావృష్టి లేకుండా పాడిపంటలు సమృద్ధిగా పండి ప్రాంతం సస్యశ్యామలంగా ఉండాలని ఆకాంక్షించారు .ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సంపదలు కలగాలని కోరుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులందరూ అపారమైన భక్తిశ్రద్ధలతో సప్తాహ భజన కార్యక్రమంలో పాల్గొని శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు పొందాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ప్రాజెక్టుల్లోని నీటిని భవిష్యత్తు అవసరాలకు ప్రణాళిక బద్ధంగా వినియోగించేందుకు చర్యలు

**ఆరుతడి పంటలను సాగు చేస్తే రైతులకు లాభం కలుగుతుంది: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**

**నిర్మల్ కలెక్టరేట్: (మీడియా టుడే) ఆగస్టు 08, 2026**

ప్రాజెక్టుల్లోని నీటిని భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళికాబద్ధంగా వినియోగించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రాజెక్టుల నీటిమట్టం, పంటల సాగు, పంట మార్పిడి విధానాలు తదితర అంశాలపై ఆయన విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటివరకు జిల్లాలో అవసరాల మేరకే వర్షం కురిసినప్పటికీ, కొన్ని మండలాల్లో దాదాపు 20 శాతం లోటు వర్షపాతం నమోదయిందని తెలిపారు. అలాగే రానున్న రోజుల్లో 'ఎల్ నినో' ప్రభావం చేత వర్షాభావ పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం ప్రాజెక్టుల్లో ఉన్న నీటిని వర్షాభావ పరిస్థితులు మరియు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళిక ప్రకారం వినియోగించడం జరుగుతుందన్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (ఎస్సారెస్పీ) కింద జిల్లాలో దాదాపు 35 వేల ఎకరాలు, కడెం ప్రాజెక్టు ద్వారా 6 వేల ఎకరాలు సాగు అవుతుందని చెప్పారు. గ్రామసభలు నిర్వహించి ప్రస్తుత పరిస్థితులను ప్రజలకు వివరిస్తున్నామన్నారు. ఇంకా కూడా స్వల్పకాలిక పంటలు సాగు చేసుకోవడానికి సమయం ఉందని, రైతులు కంది వంటి స్వల్పకాలిక పంటలను సాగు చేసేలా అధికారులు ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. కంది సాగు వల్ల రైతులకు మంచి లాభాలు వస్తాయని, ఈ సంవత్సరం కంది సాగును 6 వేల ఎకరాల నుంచి 10 వేల ఎకరాలకు పెంచడం జరిగిందని చెప్పారు. ప్రత్యామ్నాయ పంటలు, పంట మార్పిడి విధానాలపై రైతులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే భూగర్భ జలాలు తగ్గిపోయి బోరు బావుల ద్వారా నీరు వచ్చే అవకాశాలు తగ్గుతాయి కాబట్టి, రైతులు ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగులో మంచి వృద్ధి సాధించామని, ఇప్పటివరకు 2,500 ఎకరాల్లో సాగుకు రైతులు డిడిలు సమర్పించారని వివరించారు. 'తెలంగాణ జలసిరి' పథకం కింద భూగర్భ జలాల పెంపుదలే లక్ష్యంగా ఫామ్ పాండ్ల నిర్మాణాలు చేపట్టామని అన్నారు. ఈ సంవత్సరం 2,026 ఫామ్ పాండ్ ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటికే 3,000 వరకు ఫామ్ పాండ్ల నిర్మాణానికి రైతులు ముందుకు వచ్చారని హర్షం వ్యక్తం చేశారు. అంతకుముందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి కలెక్టర్ జిల్లాలోని ప్రాజెక్టుల స్థితిగతులు, నీటి వినియోగం అంశాలపై ఇరిగేషన్ అడ్వైజర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా, ప్రాజెక్టుల్లో నీరు, భవిష్యత్తు అవసరాలు, ఆరుతడి పంటల ప్రోత్సాహం, అంశాలపై చర్చించారు. ఈ పాత్రికేయుల సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, నీటిపారుదల శాఖ ఎస్ఈ రాజేంద్ర ప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, హార్టికల్చర్ అధికారి రమణ, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



**పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్**

# ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**మీడియా టుడే, ఆగస్టు08/ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం శనివారం రోజు మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి పలు కుటుంబాలను పరామర్శించినారు. ముల్కలపల్లి గ్రామ మాజీ సర్పంచ్, సంగ్య తండాకు చెందిన మీట్యా నాయక్ ఇటీవల మరణించన విషయం తెలుసుకొని వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. మాదాపూర్ గ్రామానికి చెందిన తునికి రాజు మాతృమూర్తి తునికి జేనమ్మ మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను



పరామర్శించారు. పొట్టిమర్రి తండాకు చెందిన శ్రీకాంత్ నాయక్ మాతృమూర్తికి ఇటీవల కిడ్నీ సంబంధిత శస్త్ర చికిత్స చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించారు.

# మళ్లీ తెరపైకి “అక్రమ వెంచర్ల” వ్యవహారం!

## చంద్రుగొండలో హైవే పక్కన ప్లాట్ల దందా?

### గతంలో నిలిచిన పనులు.. ఇప్పుడు మళ్లీ మొదలు అనుమతులు ఉన్నాయా?




**చంద్రుగొండ ఆగస్టు 8 వినోద్ మీడియా టుడే**

చంద్రుగొండ--కొత్తగూడెం ప్రధాన రహదారి పక్కన, పెట్రోల్ బంక్ సమీపంలోని భూముల్లో భారీగా మట్టి తరలించడం, రహదారులు ఏర్పాటు చేయడం, ప్లాట్లను గుర్తించడం వంటి పనులు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఒకప్పుడు అధికారుల జోక్యంతో నిలిచిపోయిన పనులు ఇప్పుడు మళ్లీ ఎలా ప్రారంభమయ్యాయన్నదే స్థానికంగా ప్రధాన చర్చగా మారింది. సంబంధిత భూములకు లేఅవుట్ అనుమతులు ఉన్నాయా? భూమి వినియోగంలో మార్పులకు అనుమతులు తీసుకున్నారా? ప్లాట్ల విక్రయాలకు చట్టపరమైన అర్హత ఉందా? అన్న ప్రశ్నలకు సమాధానశీ ప్రజలు కోరుతున్నారు.

**ఏప్రిల్‌లో ఆగిన పనులు.. ఇప్పుడు మళ్లీ ఎలా?**

ఈ ప్రాంతంలో వెంచర్ ఏర్పాటుపై గత ఏప్రిల్‌లో తీవ్ర చర్చ జరిగింది. అప్పట్లో వచ్చిన వార్తా కథనాల నేపథ్యంలో అధికారులు స్పందించి వెంచర్ హద్దులను తొలగించి పనులను నిలిపివేసినట్లు స్థానికులు చెబుతున్నారు. అధికారుల చర్యలతో సమస్యకు పరిష్కారం లభించిందని భావించిన తరుణంలో.. ఇప్పుడు మళ్లీ అదే ప్రాంతంలో పనులు కనిపించడం చర్చనీయాంశంగా మారింది. అప్పుడు నిలిపివేసిన పనులకు ఇప్పుడు అనుమతులు వచ్చాయా? అనుమతులు ఉంటే వాటి వివరాలను అధికారులు ఎందుకు వెల్లడించడం లేదు? లేక ఎలాంటి అనుమతులు లేకుండానే పనులు తిరిగి ప్రారంభమయ్యాయా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

**ప్లాట్లుగా మారుతున్న వ్యవసాయ భూములా?**

వెంచర్ ప్రాంతంలో మట్టి తరలించి స్థలాన్ని చదును చేయడం, అంతర్గత రహదారులు ఏర్పాటు చేయడం, ప్లాట్లను గుర్తించడం వంటి పనులు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. కొన్నిచోట్ల ప్లాట్ నంబర్లను ఏర్పాటు చేసినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా భవిష్యత్తులో విద్యుత్ సౌకర్యం కల్పించేలా స్తంభాల కోసం స్థలాలను కేటాయిస్తున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ఈ పరిణామాలన్నీ చూస్తుంటే వెంచర్‌లో ప్లాట్ల విక్రయాలకు రంగం సిద్ధమవుతున్నట్లుగా కనిపిస్తోందని వారు అంటున్నారు.

**1/70 చట్టంపై స్పష్టత ఎక్కడ?**

ఈ వ్యవహారంలో అత్యంత కీలకమైన అంశం 1/70 చట్టం. సంబంధిత భూముల స్వభావం, యాజమాన్య హక్కులు, గతంలో జరిగిన బదలాయింపులు, ప్రస్తుత వినియోగం తదితర అంశాలపై అధికారులు సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. భూమి 1/70 చట్టం పరిధిలోకి వస్తే దాని బదలాయింపులు, లావాదేవీలపై ప్రత్యేక నిబంధనలు వర్తించే అవకాశం ఉంటుంది. అందువల్ల కేవలం వెంచర్ అనుమతులే కాకుండా భూమి మూల హక్కులు, రికార్డులు, బదలాయింపు చరిత్ర కూడా పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు.

**ప్లాట్ కొనుగోలుదారులకు ప్రమాద ఘంటిక?**

హైవేకు సమీపంలో ఉండటంతో ఈ ప్రాంతంలోని ప్లాట్లకు మంచి డిమాండ్ ఏర్పడే అవకాశం ఉంది. ఇదే పరిస్థితిని ఆసరాగా చేసుకుని అనుమతులు పూర్తిగా లేని ప్లాట్లు విక్రయిస్తే.. చివరకు నష్టపోయేది సామాన్య కొనుగోలుదారులేనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సొంతింటి కలతో జీవితకాలం కూడబెట్టిన డబ్బును వెచ్చించి స్థలం కొనుగోలు చేసిన తర్వాత.. ఆ భూమికి నిర్మాణ అనుమతులు రాకపోతే, రిజిస్ట్రేషన్ లేదా రుణాల విషయంలో సమస్యలు ఎదురైతే పరిస్థితి ఏమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. “ప్లాట్ కొనుగోలు చేసే ముందు ప్రజలకు అన్ని వివరాలు అందుబాటులో ఉన్నాయా?” అన్నది కూడా అధికార యంత్రాంగం పరిశీలించాల్సిన అంశంగా మారింది. కోట్ల లావాదేవీలు జరుగుతున్నాయా? హైవే పక్కన భూముల ధరలు ఎక్కువగా ఉండటంతో ఇక్కడ వెంచర్ రూపంలో భారీ స్థాయిలో లావాదేవీలు జరిగే అవకాశం ఉందని స్థానికంగా చర్చ జరుగుతోంది. భూమిని చదును చేయడం నుంచి ప్లాట్లుగా విభజించడం వరకు యంత్రాలతో పనులు జరుగుతున్నప్పటికీ.. ఈ వ్యవహారం అధికారుల కంట పడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. బహిరంగంగా పనులు జరుగుతున్నప్పుడు అధికారుల నిఘా ఎక్కడ? గతంలో నిలిపివేసిన పనులు తిరిగి ప్రారంభమైతే సంబంధిత శాఖలకు సమాచారం లేదా? అనుమతులు ఉంటే వాటిని ప్రజలకు ఎందుకు వెల్లడించడం లేదు? అనే ప్రశ్నలు ఇప్పుడు చంద్రుగొండలో చర్చనీయాంశంగా మారాయి. శాఖల మధ్య సమన్వయం అవసరంవెంచర్ వ్యవహారంపై రెవెన్యూ, పంచాయతీరాజ్/టౌన్ ప్లానింగ్, రిజిస్ట్రేషన్ తదితర సంబంధిత శాఖలు సమన్వయంతో పరిశీలన చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. భూముల రికార్డులు, లేఅవుట్ అనుమతులు, భూమి వినియోగ మార్పులు, ప్లాట్ల విక్రయాలకు సంబంధించిన అంశాలను పూర్తిగా పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే వెంటనే పనులను నిలిపివేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అదే సమయంలో అన్ని అనుమతులు ఉన్నట్లయితే అధికారులు ప్రజల ముందుకు వచ్చి స్పష్టమైన వివరాలు వెల్లడించాలని అంటున్నారు.

**ఇకనైనా అధికారులు కదులుతారా?**

గతంలో ఒకసారి చర్యలు తీసుకున్న ప్రాంతంలోనే మళ్లీ పనులు మొదలయ్యాయన్న ఆరోపణలు రావడంతో.. ఈసారి అధికారులు ఏం చేస్తారన్నదే ఆసక్తిగా మారింది. అనుమతులు ఉన్న వెంచరా..? నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న లేఅవుటా..?

**1/70 చట్టం వర్తించే భూమా..?**

గతంలో నిలిపివేసిన పనులు మళ్లీ ఎలా మొదలయ్యాయి..? ఈ ప్రశ్నలన్నింటికీ సంబంధిత శాఖల అధికారుల విచారణతోనే సమాధానం లభించాల్సి ఉంది. సామాన్యుల జీవితకాల పొదుపు సురక్షితంగా ఉండేలా అధికారులు ముందుగానే చర్యలు తీసుకుంటారా? లేక సమస్య ముదిరిన తర్వాతే స్పందిస్తారా? అన్నది వేచి చూడాల్సిందే.

**అనుమతులు ఉంటే వాటిని ప్రజలకు ఎందుకు వెల్లడించడం లేదు**

అనే ప్రశ్నలు ఇప్పుడు చంద్రుగొండలో చర్చనీయాంశంగా మారాయి శాఖల మధ్య సమన్వయం అవసరం వెంచర్ వ్యవహారంపై రెవెన్యూ పంచాయతీరాజ్ టౌన్ ప్లానింగ్ రిజిస్ట్రేషన్ తదితర సంబంధిత శాఖలు సమన్వయంతో పరిశీలన చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. భూముల రికార్డులు లేఔట్ అనుమతులు భూమి వినియోగ మార్పులు ప్లాట్ల విక్రయాలకు సంబంధించిన అంశాలను పూర్తిగా పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే వెంటనే పనులు నిలిపివేసి బాధితులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు అదే సమయంలో అన్ని అనుమతులు ఉన్నట్లయితే అధికారులు ప్రజల ముందుకు వచ్చి స్పష్టమైన వివరాలు వెల్లడించాలని అంటున్నారు

**ఇకనైనా అధికారులు కదులుతారా**

గతంలో ఒకసారి చర్యలు తీసుకున్న ప్రాంతంలోనే మళ్లీ పనులు మొదలయ్యాక ఆరోపణలు రావడంతో ఈసారి అధికారులు ఏం చేస్తారన్నది ఆసక్తిగా మారింది అనుమతులు ఉన్నా వెంచరా నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న లేఅవుట అన్ని ప్రశ్నలన్నిటికీ సంబంధించిన శాఖల అధికారుల విచారణ తోనే సమాధానం లభించాల్సి ఉంది సామాన్యుల జీవితకాల పొదుపు సురక్షితంగా ఉండేలా అధికారులు ముందుగానే చర్యలు తీసుకుంటారా లేక సమస్య ముదిరిన తర్వాత స్పందిస్తారా అన్నది వేచి చూడాల్సిందే

# రైతాంగ ప్రయోజనాలను కాపాడేందుకు సమిష్టిగా కృషి చేద్దాం

## జిల్లా నీటి పారుదల సలహా మండలి సమావేశంలో ప్రభుత్వ సలహాదారు పోచారం, ఎమ్మెల్యేలు

### నిజామాబాద్ కలెక్టర్ భవేష్ మిశ్రా అధ్యక్షతన కొనసాగిన సమావేశం - వర్చువల్ ద్వారా పాల్గొన్న కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**నిజామాబాదు ఆగష్టు 8 (మీడియా టుడే ప్రతినిధి):**

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా రైతాంగం ప్రయోజనాలను కాపాడడమే పరమావధిగా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి సమిష్టిగా కృషి చేద్దామని శాసన సభ్యులు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో శనివారం నిజామాబాద్ కలెక్టర్ భవేష్ మిశ్రా అధ్యక్షతన జిల్లా నీటి పారుదల సలహా మండలి సమావేశం జరిగింది. ప్రభుత్వ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డిలు విచ్చేయగా, కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ వర్చువల్ విధానం ద్వారా పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లాలోని నిజాంసాగర్, శ్రీరాంసాగర్, సింగూరు, కౌలాస్ నాలా, పోచారం, రామడుగు తదితర జలాశయాలలో నీటి నిల్వల స్థితిగతులు, ఆయకట్టు పంటలకు సాగు నీటిని అందించే వెసులుబాటు, ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక, పంటల వైవిధ్యీకరణకై రైతులకు అవగాహన కల్పించడం తదితర అంశాలపై చర్చించారు. ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, వివిధ జలాశయాల ద్వారా యాసంగి పంటలకు సాగు నీటిని అందించేందుకు వీలుగా ప్రతీ సంవత్సరం రబీ సీజన్ సమయంలో జిల్లా నీటి పారుదల సలహా మండలి సమావేశాలు జరిగేవని గుర్తు చేశారు. అయితే ఈసారి ఎల్ నినో ప్రభావం వల్ల రైతులు నష్టపోకుండా తగిన చర్యలు తీసుకునేందుకు వీలుగా ప్రభుత్వ సూచనల మేరకు ఖరీఫ్ సీజన్ సమయంలోనే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఎల్ నినో ప్రభావం వల్ల మునుముందు వర్షాలు తక్కువగా కురిసే అవకాశాలు ఉన్నందున, వరి పంట విత్తుకున్న రైతులు నష్టపోకుండా అధికారులు చొరవ చూపాలన్నారు. ఇంకా పంట వేసుకోని రైతులు ఆరుతడి పంటలు, కూరగాయలు, ఆయిల్ పామ్ సాగు చేసేలా రైతు వేదికల ద్వారా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రస్తుతం నారు ముదిరిపోయినందున వరి నాట్లు వేసే సమయం మించిపోయిందని, ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయడమే మేలు చేకూరుస్తుందని అన్నారు. వ్యవసాయ, ఉద్యానవన, నీటి పారుదల, రెవెన్యూ తదితర శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేస్తూ, క్షేత్రస్థాయిలో రైతులకు అవసరమైన తోడ్పాటును అందించాలని హితవు పలికారు. నిజామాబాద్ కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ, ఇటీవల తుపాను ప్రభావంతో కొంతవరకు వర్షాలు కురిసినప్పటికీ, ఎల్ నినో కారణంగా ఆగస్టు, సెప్టెంబర్ మాసాలలో వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉన్నందున అందుబాటులో ఉన్న నీటి వనరులను ఎంతో జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇప్పటికే జిల్లాలో 3.96 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి పంట వేసుకున్నారని, కమాండ్, నాన్ కమాండ్ ఏరియాలలో ఇంకనూ 45 వేల ఎకరాల విస్తీర్ణంలో పంటలు విత్తుకోవాల్సి ఉన్నందున వరికి బదులుగా జొన్న, మొక్కజొన్న, కూరగాయలు, పప్పుదినుసులు వంటి ఆరుతడి పంటలతో పాటు ఆయిల్ పామ్ సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆయిల్ పామ్ సాగు ఎంతో శ్రేయస్కరం అయినందున వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. 80 టీ.ఎం.సీల పూర్తిస్థాయి సామర్థ్యం కలిగిన శ్రీరాంసాగర్ రిజర్వాయర్ లో గత ఏడాది తరహాలోనే ఈసారి కూడా ప్రస్తుత సమయానికి 40 టీ.ఎం.సీల నీరు నిలువ ఉందన్నారు. అయితే ఈ రిజర్వాయర్ ద్వారా ఆయకట్టు పంటలకు ఏ మేరకు సాగునీటిని విడుదల చేయాలన్నది ఈ నెలాఖరు (ఆగస్టు చివరి వారం)లో రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్న శివం కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారని తెలిపారు. నిజాంసాగర్ ప్రాజెక్టు కింద నిజామాబాద్ జిల్లాలో లక్షా 15 వేల ఆయకట్టు విస్తీర్ణం ఉందని, ఈ జలాశయంలో ప్రస్తుతం 10.78 టీ.ఎం.సీల నీరు నిలువ ఉన్నందున ఆయకట్టుకు మూడు నుండి నాలుగు తడులు సాగు నీటిని అందించేందుకు అవకాశం ఉందన్నారు. రైతులు వేసుకున్న వరి పంటను పరిరక్షించేలా, ఇంకనూ పంటలు విత్తుకోని భూములలో ఆరుతడి పంటలు, కూరగాయలు, ఆయిల్ పామ్ సాగు చేపట్టేలా రైతులను ప్రోత్సహించేందుకు వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు. కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్ జిల్లాల తాగునీటి అవసరాలకు ఉపయోగపడుతున్న సింగూర్ రిజర్వాయర్ కు మరమ్మతులు చేపడుతున్న కారణంగా సామర్థ్యం మేరకు నీటిని నిలువ ఉంచే పరిస్థితి లేదని, ప్రస్తుతం నిలువ ఉన్న 4.140 టీ.ఎం.సీల నీటిని తాగునీటి సరఫరాకే వినియోగించాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఇది 60 నుండి 90 రోజులకే సరిపోతుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని వర్షాలు కురిసినట్లయితే మరో 4 టీ.ఎం.సీల వరకు వరద జలాలను సింగూర్ లో నిలువ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. తద్వారా పై మూడు జిల్లాలకు వచ్చే ఐదారు నెలల వరకు తాగునీటి సరఫరాకు ఇబ్బంది ఉండదని సూచించారు. భూగర్భ జలాలు గణనీయంగా వృద్ధి చెందేలా జిల్లాలో జలసిరి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపడుతున్నామని తెలిపారు. కాగా, కామారెడ్డి జిల్లాలోని కౌలాస్ నాల, పోచారం ప్రాజెక్టులు పూర్తిస్థాయి నీటి మట్టాన్ని సంతరించుకున్నాయని, నిర్దేశిత ఆయకట్టుకు సాగు నీటిని అందించవచ్చని అన్నారు.

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న నీటి వనరులను ఎంతో జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడ కూడా చెరువులకు గండ్లు పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. బోరుబావులపై ఆధారపడి అత్యధిక మంది రైతులు పంటలు సాగు చేస్తున్నందున భూగర్భ జలాలు వృద్ధి చెందేలా వాటర్ షెడ్ కార్యక్రమాలను విరివిగా చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి మాట్లాడుతూ, నిజాంసాగర్ చివరి ఆయకట్టు ప్రాంతంగా ఉన్న ఆర్మూర్ నియోజకవర్గానికి కాలువలు సక్రమంగా లేక సాగర్ జలాలు అందడం లేదని అన్నారు. కేవలం గుత్ప ఎత్తిపోతల పథకం ద్వారా 40వేల ఎకరాలకు సాగు నీరు అందుతోందని తెలిపారు. దీనివల్ల అనేకమంది బతుకుదెరువు కోసం గల్ఫ్ కు వలస వెళ్ళారని, ప్రస్తుతం సాగునీటిని అందించకపోతే మరింత మంది గల్ఫ్ బాట పట్టే ప్రమాదం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఆర్మూర్, ఆలూర్, నందిపేట తదితర మండలాల లోని ఆయకట్టుకు ఎత్తిపోతల ద్వారానైనా సాగు నీటిని అందించాలని కోరారు. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ, ఎల్ నినో పరిస్థితులను సవాల్ గా స్వీకరిస్తూ, అన్ని వర్గాల వారిని దీని ప్రభావం బారి నుండి కాపాడేలా అధికారులు సమగ్ర కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని సూచించారు. తుపాను ప్రభావం వల్ల ఇటీవల కురిసిన వర్షాలు కొంత ఉపశమనం కలిగించాయని, అందుబాటులోకి వచ్చిన నీటి వనరులను వృధా కాకుండా పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీ.ఆర్.ఓ గీత, ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్, వ్యవసాయ, ఉద్యానవన తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ నుంచే జనసేన పోరుబాట

## జనసేన రాష్ట్ర నాయకుడు మీసాల శ్రీనివాస్రారావు..




**నిజామాబాద్ ( మీడియా టుడే ) ఆగస్ట్ 08...**

నిజామాబాద్ గడ్డపై నుంచి ప్రజా సమస్యలపై ప్రభుత్వంపై రాజీలేని పోరాటం చేస్తామని జనసేన రాష్ట్ర నాయకుడు మీసాల శ్రీనివాస్ రావు ప్రకటించారు. బోధన్లోని నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ, జకన్పల్లి ఎయిర్పోర్టు సాధన, నిజామాబాద్ స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులు, శిథిలావస్థకు చేరిన జిల్లా ప్రభుత్వ కళాశాల సమస్యలపై ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. నిజామాబాద్ లో శనివారం నిర్వహించిన జనసేన నిజామాబాద్, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత హైదరాబాద్ నడిబొడ్డున ఆవిర్భవించిన తొలి పార్టీ జనసేన అని పేర్కొన్నారు. జనసేనను ‘ఆంధ్ర పార్టీ’అంటూ విమర్శించేవారిని ఉపేక్షించబోమని హెచ్చరించారు. పార్టీ అధినేత పవన్ కల్యాణ్ వ్యక్తిత్వం, ఆశయాలకు ఆకర్షితులై పెద్ద సంఖ్యలో యువత జనసేనలో చేరుతున్నారని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో జనసేనకు ఎమ్మెల్యేలు, ఎంపీలు లేకపోయినా ప్రజా సమస్యలపై పోరాటం ఆగదని అన్నారు. స్థానిక సంస్థల వేదికగా ప్రజల తరఫున గళం వినిపిస్తామని తెలిపారు. జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని సమస్యల పరిష్కారానికి జనసేన శ్రేణులు సమష్టిగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విద్యాసంస్థల సమస్యలపై కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ప్రజలకు సంబంధించిన ప్రతి అంశంలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు. పార్టీ కార్యక్రమాలకు మద్దతుగా నిలుస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# అస్వస్థతకు గురైన భువనగిరి పార్లమెంట్ ఇంచార్జి క్యామ మల్లేష్ ని పరామర్శించిన బిఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు



**మీడియా టుడే, ఆగస్టు08/ఆలేరు ఆర్సీ:**

ఇటీవల స్వల్ప అస్వస్థకు గురై తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న బీఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్ ని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డితో కలిసి పరామర్శించిన బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు. ఈ సందర్భంగా క్యామ మల్లేశ్ ని వారు యోగ క్షేమాలు అడిగి వీలైనంత త్వరగా పూర్తి స్థాయి ఆరోగ్యంతో ప్రజా జీవితంలో రాణించాలని ఆకాంక్షించారు.

# నిజం నవాబులకు ఎదురింటి పోరాడిన మహావీరుడు. -పండుగల సాయన్న.



**మహబూబ్‌నగర్. ఆగస్టు 8 మీడియా టుడే:-**

మహబూబ్నగర్ జిల్లా గండేడ్ మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో పండుగల సాయన్న జయంతి సందర్భంగా శనివారం వారి చిత్రపటంకు పూల మాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పండుగలు సాయన్న మండల కమిటీ అధ్యక్షుడు గోపాల్. కార్యదర్శి రాక్యం కేశవులు మాట్లాడుతూ నిజాం దేశము రజాకర్ల అరాచకాలను ఎదురింటి పోరాడి ఉన్నవారితో దోచుకుని లేనివారికి పంచిపెట్టి. ఎంతోమంది అభాగ్యుల వివాహ వేడుకల జరిపించి ఎంతోమంది పేద ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. అలాంటి మహనీయుడు ముదిరాజుల్లో పుట్టి పేద ప్రజలకు సేవలు అందించిన గొప్ప వ్యక్తి అని వారు కొనియాడారు. వారి జీవిత చరిత్రను సామాన్య ప్రజలకు అర్థమయ్యే రీతుల చైతన్య కల్పించే బాధ్యత మన పైన ఉందని వారు పేర్కొన్నారు. నేటి యువత వారి ని ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. అనంతరం స్వీట్లు, అరటి పండ్లు పంచుకొని జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భగవంతు రెడ్డి. మాజీ సర్పంచ్ సుదర్శన్ రావు, వెంకటయ్య. శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ చెన్నయ్య, అనిల్, రిటైర్డ్ టీచర్ భీమయ్య, కృష్ణయ్య, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నమూనా ఎన్నికల నిర్వహణ

**సారంగాపూర్-మీడియా టుడే-ఆగస్టు 8:**



సారంగాపూర్ మండలం అర్పపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ప్రజాస్వామ్యంలో ముఖ్య ప్రక్రియ అయిన ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పించడానికి విద్యార్థులకు నమూనా ఎన్నికలను నిర్వహించారు. గత వారం రోజుల నుండి కొనసాగుతున్న ఎన్నికలలోని వివిధ దశలలో విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. ఎన్నికల షెడ్యూల్, నామినేషన్ల స్వీకరణ, నామినేషన్ల ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు, ప్రచారం నిర్వహించడం, ఓటింగ్ నిర్వహించడం, ఓట్ల లెక్కింపు, ప్రమాణ స్వీకారం మొదలగు దశల గురించి విద్యార్థులు సంపూర్ణ అవగాహన పొందారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు జక్కుల రవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నమూనా ఎన్నికలలో ప్రధానోపాధ్యాయులు అచ్యుత రెడ్డి, సర్పంచ్ సొల్లు సురేందర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు మౌనిక, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, జహీరుద్దీన్, రాజ నర్సయ్య, మమత, మహేందర్, వేణుగోపాల్, శివ సాయి, శ్యాంసుందర్, షాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు పూర్వ విద్యార్థుల చేయూత




**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 8:**

రాయికల్ మండలం భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-99....2012-13 విద్యా సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు తాము చదివిన పాఠశాలకు ముప్పై వేల రూపాయలతో పాఠశాల ప్రధాన గేట్ ను ఏర్పాటు చేశారు. పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకొని తమ చిన్ననాటి స్మృతులను గుర్తుచేసుకుని తమ ఉన్నతికి తోడ్పడిన పాఠశాలను మరువకుండా పాఠశాల అభివృద్ధిలో తాము భాగమవడం చాలా ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈ పూర్వ విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు రమణి, ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య, సంజీవ్, వేణు, సురేష్, రాజగోపాల్, వంశీ మరియు పాఠశాల యాజమాన్య కమిటీ, తల్లి దండ్రులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.

# అంబరాన్నంటిన బోనాల సందడి



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 7:**

రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో శనివారం బోనాల జాతర ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సంప్రదాయ వేషధారణలు, జోగిని--పోతురాజుల విన్యాసాలు, నృత్యాలు, కోలాటాలు, నవదుర్గల వేషధారణలతో సాగిన శోభాయాత్ర పట్టణ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. భక్తిభావాన్ని ప్రతిబింబించేలా రూపొందించిన బోనాల శకటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శోభాయాత్ర పోచమ్మ దేవాలయానికి చేరుకున్న అనంతరం పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు, ఉపాధ్యాయులు అమ్మవారికి బోనాలు, ఒడి బియ్యం సమర్పించి... అమ్మవారి ఆశీస్సులు పొందారు. ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు కేవలం పుస్తక విజ్ఞానం అందించడం మాత్రమే కాకుండా, మన సంస్కృతి, సంప్రదాయాలు, పండుగలు, జానపద కళారూపాల గొప్పతనాన్ని తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. మన పండుగలు మన సంస్కృతికి ప్రతిరూపాలని, వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్ , కరస్పాండెంట్ జయశ్రీ, ఉపాధ్యాయ బృందము, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# బాధిత కుటుంబాలకు పరామర్శ

**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 8:**

రాయికల్ మండలం వస్తాపూర్ గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు బత్తుల మల్లయ్య ఇటీవల మృతి చెందగా శనివారం బాధిత కుటుంబ సభ్యులను మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ ప్రదానకార్యదర్శి జీవన్ రెడ్డి పరామర్శించారు. అనంతరం ఇటిక్యాల, కట్కాపూర్ గ్రామాలలో అనారోగ్యంతో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి పరామర్శించారు. వీరి వెంట మున్సిపల్ చైర్మెన్ రవి, నాయకులు గోపి రాజిరెడ్డి, బర్కం మల్లేష్, మైపాల్, శ్రీధర్ రెడ్డి, హరీష్ రావు, సుధీర్, అది రెడ్డి, ప్రతాప్, శ్రీను, రాజేందర్ గౌడ్, విష్ణు, మురళి, నల్ల గంగారెడ్డి, స్వామిరెడ్డి, లక్ష్మణ్, బుసనవేని శ్రీను, నాయిని శ్రీను, రవి, బొమ్మేన తిరుపతి, రొండి గంగారాం, దుంపేట బుచ్చన్న, ముజహీద్, కొత్తూరి రాకేష్, అంజాద్, మహేష్, నందు నాయక్, బుజ్జి, బొడ్డు గంగాధర్, సుధాకర్ రెడ్డి ముద్దసాని రాజు, తిరుపతి, మహేష్, పెంగల రాజేందర్, ఆంజనేయులు తదితరులున్నారు.



# బోనాల పండుగ



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 8:**

రాయికల్ మండలం రామాజీపేట ఉన్నత పాఠశాలలో శనివారం బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతీకగా నిలిచే బోనాల పండుగ విశిష్టతను విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి బోనాలను అలంకరించి అమ్మవారికి సమర్పించారు. విద్యార్థులు తెలంగాణ జానపద పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు . పాఠశాల ప్రాంగణంలో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రమేష్, ఏఎంసీ చైర్మన్ ఇద్ధం లక్ష్మి, సర్పంచి బెజ్జంకి మోహన్, ఉపసర్పంచ్ ఇద్ధం సుధీర్ రెడ్డి, ఉపాధ్యాయులు విజయ్, కిరణ్, రమ, జ్యోతి, యశోద, వర్మ ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**పట్టణంలో.**

పట్టణంలోని శ్రీ గ్రీన్ వుడ్ హైస్కూల్ లో ఆషాడ మాస బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన కూడలిల వద్ద విద్యార్థులు చేసిన బోనాల సంబరాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలు పోతరాజుల విన్యాసాలు, పెద్దపులి విన్యాసాలు అలరించాయి. కరస్పాండెంట్ మహేష్ రెడ్డి మాట్లాడుతూ ఆషాడ మాసంలో వచ్చే బోనాలు తెలంగాణకు తరతరాలుగా వస్తున్న సాంప్రదాయమని టెక్నాలజీ ఎంత పెరిగిన సంస్కృతి సాంప్రదాయాలు తెలంగాణకు పట్టుకొమ్మలుగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కాకర శ్రీనివాస్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రాజేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలి

## - ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్



**మహబూబ్‌నగర్. మీడియా టుడే ప్రతినిధి (ఆగస్టు08):-** ఉపాధ్యాయ శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలల్లో సమర్థవంతంగా అమలు చేసి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ నిరంతరం కృషి చేయాలని ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్ పిలుపునిచ్చారు.స్థానిక మోడల్ బేసిక్ హైస్కూల్‌లో నిర్వహించిన ఎల్‌ఎఫ్‌ఎల్ ప్రధానోపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం ముగింపు సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యా వ్యవస్థలో వేగంగా చోటుచేసుకుంటున్న మార్పులను వివరించడంతో పాటు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చేపట్టాల్సిన పలు అంశాలపై విలువైన సూచనలు చేశారు. ఏఎంఓ శ్రీనివాస్ మాట్లాడుతూ, పాఠశాలల్లో విద్యార్థుల నమోదును గణనీయంగా పెంచడంతో పాటు, మెరుగైన విద్యా ఫలితాలను సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ప్రాథమిక దశలోనే విద్యార్థుల అభ్యసన పునాదులు బలంగా ఉండేలా చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధిలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులతో పాటు ప్రధానోపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.శిక్షణలో పొందిన జ్ఞానం, నైపుణ్యాలను తరగతి గదుల్లో సమర్థవంతంగా వినియోగిస్తూ, ప్రతి విద్యార్థి అభ్యసన స్థాయిని గుర్తించి తగిన బోధనా విధానాలను అవలంబించాలని సూచించారు. విద్యార్థుల్లో ప్రాథమిక భాషా, గణిత నైపుణ్యాలను బలోపేతం చేయడం ద్వారా వారి భవిష్యత్ విద్యాభ్యాసానికి పటిష్ఠమైన పునాది వేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అస్రా ఖాద్రి,కోర్స్ డైరెక్టర్ ఎంఏ బాసిత్ జిల్లా వనరుల వ్యక్తులు రవి చంచల, రవీందర్, మాధవి, రాఘవేందర్ల తో పాటు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా ను సన్మానించిన యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు సరాబు సంతోష్ గుప్తా

**మీడియా టుడే, ఆగస్టు08/ఆలేరు ఆర్సీ:**

ఆల్ ఇండియా ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొడవటూరు సిద్దేశ్వర స్వామి దర్శనానికి వెళుతున్న సందర్భంగా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ఐవిఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు సరాబు సంతోష్ గుప్తా, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రొద్దుటూరి రమేష్ గుప్తా, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తుంగ కుమార్, బైరి విశ్వనాథం గౌడ్, రాష్ట్ర యూత్ అధ్యక్షులు కట్ట రవి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతల రజినీకాంత్, యువజన నాయకులు కొల్పూర్ నరేష్, దూడల దశరథ, బిర్రు మధు, పాల్గొన్నారు.



# శిల్పారామంలో ఘనంగా మొదలైన 'గురు వందనం కార్యక్రమం



**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ ఆగస్టు 8:** కందుల కూచిపూడి నాట్యాలయం, శిల్పారామం సంయుక్త ఆధ్వర్యంలో గురు పూర్ణిమ మరియు నాట్యాలయం 13వ వార్షికోత్సవం సందర్భంగా 'గురు వందనం--2026' కార్యక్రమం శిల్పారామం ఆంఫీథియేటర్‌లో ఘనంగా నిర్వహించబడింది. భారతీయ గురు--శిష్య సంప్రదాయానికి అంకితమైన ఈ కార్యక్రమంలో గురు రవి కూచిపూడి శిష్యులు అందించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సంప్రదాయం, భక్తి, నృత్య నైపుణ్యం సమన్వయంతో సాగిన ఈ ప్రదర్శనలు భారతీయ శాస్త్రీయ నృత్య వైభవాన్ని ప్రతిబింబించాయి.ఈ సందర్భంగా ప్రముఖ కూచిపూడి నాట్యాచార్యులు డా. వేదాంతం సత్య నరసింహ శాస్త్రి కి గురు వందనం సమర్పించి, శాస్త్రీయ నృత్య రంగానికి వారు అందించిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ విద్యావేత్తలు, నాట్య గురువులు, కళాకారులు, సినీ ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని అభినందించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ భారతీయ శాస్త్రీయ కళలను పరిరక్షించడం, గురు--శిష్య సంప్రదాయాన్ని భావితరాలకు అందించడం ప్రతి కళాకారుడి బాధ్యత అని పేర్కొన్నారు. యువతలో భారతీయ సంస్కృతి, సంప్రదాయ కళల పట్ల ఆసక్తి పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు .కళాభిమానులు, తల్లిదండ్రులు, ఆహ్వానితులతో కళకళలాడిన ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ వేడుకకు సహకరించిన అతిథులు, కళాకారులు, తల్లిదండ్రులు, పోషకులు మరియు ప్రేక్షకులందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# బోనమెత్తిన చిన్నారు

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎక్లాస్ పూర్ లో ఘనంగా బోనాల జాతర



**మంథని ఆగస్టు 08 (మీడియా టుడే):** మంథని మండలం ఏక్లాస్ పూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో బోనాలను నెత్తిన పెట్టుకొని గ్రామంలోని అమ్మవారి ఆలయానికి ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. విద్యార్థులు వివిధ వేషాదరణలతో పాల్గొని తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి మాట్లాడుతూ ఆషాడ మాసం తెలంగాణ ప్రజల సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పవిత్రమైన మాసం అని అన్నారు. ఈ మాసంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు భక్తిశ్రద్ధలతో బోనాల పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని ఆమె పేర్కొన్నారు. పిడి రవి మాట్లాడుతూ ఈ పండుగ భక్తి, సాంప్రదాయం, సంస్కృతి, ఐక్యతకు ప్రత్యేకగా నిలుస్తుందని భావితరాలకు తెలంగాణ సంస్కృతిని సాంప్రదాయాలను పరిచయం చేయాలనే ఉద్దేశంతో పాఠశాలలో బోనాల వేడుకలను నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రజిత,ఏఎంసీ అధ్యక్షులు స్వరూప , సభ్యులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని ,విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొని అమ్మవారికి మొక్కులు సమర్పించారు.

# దుర్గమ్మ తల్లి బోనాల జాతరలో జగ్గారెడ్డి సందడి

**పోతరాజులతో కలిసి చిందులు.. భక్తులతో మమేకం,**

**అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు**

ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి: జగ్గారెడ్డి

**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, ఆగస్టు 8.** ఆషాఢమాసం సందర్భంగా సంగారెడ్డి, సదాశివపేట పట్టణాల్లో నిర్వహించిన దుర్గమ్మ తల్లి జాతర మహోత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పాల్గొన్నారు. సదాశివపేటలో దుర్గమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, హారతి నిర్వహించారు. అనంతరం పోతరాజులు, భక్తులతో కలిసి ఉత్సాహంగా చిందులు వేశారు.జాతరకు భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులతో జగ్గారెడ్డి మమేకమయ్యారు. ఆయనతో కరచాలనం చేసేందుకు, సెల్ఫీలు తీసుకునేందుకు అభిమానులు, ప్రజలు పోటీపడ్డారు. దీంతో జాతర ప్రాంగణంలో సందడి నెలకొంది.కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారి దర్శనం చేసుకున్నారు జగ్గారెడ్డి.సంగారెడ్డి పాత బస్టాండ్ సమీపంలో నిర్వహించిన దుర్గమ్మ తల్లి జాతర ఉత్సవంలో



జగ్గారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శివసత్తుల రంగాన్ని ఆలకించారు. జాతర క్రతువును దగ్గరుండి నిర్వహించారు. పోతరాజులతో కలిసి ఉత్సాహంగా చిందులు వేసి భక్తులను అలరించారు.ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. ఆషాఢమాసంలో ఏటా దుర్గమ్మ తల్లి జాతరను నిర్వహించి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారని తెలిపారు. దుర్గమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ నెల 9న బోనాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని జగ్గారెడ్డి తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.